# లోకల్ గైడ్

LGTV

జాతీయ దినపత్రిక

LOCAL NEWS GOBAL FOCUS

తెలంగాణ www.localguidenews.com ఆంధ్రప్రదేశ్

RNI No:APBIL/2013/50718



లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

**విలేకరులు కావలెను**

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094



ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 287, | పేజీలు -12 | శనివారం - 23 - ఆగష్టు - 2025 | వెల రూ.2/-

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,


## చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!

మోదీ సహా హాజరుకానున్న 20 మంది ప్రపంచ నేతలు



చైనాలోని టియాంజిన్‌లో జరగనున్న ఎస్సీఓ శిఖరాగ్ర సదస్సు

చరిత్రలోనే అతిపెద్ద సమావేశంగా చైనా ప్రకటన

ఈ నెల 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు రెండు రోజుల భేటీ

## గాజాపై ఇజ్రాయెల్ గురి.. హమాస్ ముందు కీలక ప్రతిపాదనలు



తమ షరతులు ఒప్పుకోకపోతే గాజాను నాశనం చేస్తామన్న ఇజ్రాయెల్

బందీలందరినీ విడిచిపెట్టి, ఆయుధాలు వీడాలని హమాస్‌కు అల్టిమేటం

## శునక ప్రేమికుల విజయం.. తీర్పును సవరించిన సుప్రీంకోర్టు



వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు ఉత్తర్వుల సవరణ

8న ఇచ్చిన ఆదేశాల్లో కీలక మార్పులు

టీకాలు వేసి, పట్టుకున్న చోటే వదిలేయాలని ఆదేశం

## కేసీఆర్, హరీష్‌కు హైకోర్టులో చుక్కెదురు

★ కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నిరాకరణ

★ విచారణను నాలుగు వారాలకు వాయిదా

★ పూర్తి కౌంటర్ దాఖలు చేయాలని ఏజీని హైకోర్టు ఆదేశం

★ హైకోర్టులో ప్రభుత్వం నిర్ణయాన్ని తెలిపిన ఏజీ..



హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావుకు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురైంది. కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై మధ్యంతర ఉత్తర్వులకు హైకోర్టు నిరాకరించింది. ఈ సమయంలో స్టే అవసరం లేదని పేర్కొంది. అనంతరం విచారణను మిగతా..2లో

## 'ఇకపై జైలు నుంచి పరిపాలన అసాధ్యం'..

### అవినీతిపై సరికొత్త అస్త్రం..

- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయి: ప్రధాని మోదీ
- అవినీతిపై కొత్తగా తెచ్చిన మూడు బిల్లులను సమర్థించిన ప్రధాని మోదీ
- తీవ్ర ఆరోపణలతో అరెస్టయితే 30 రోజుల్లో బెయిల్ తప్పనిసరి అని వెల్లడి
- బెయిల్ రాకపోతే 31వ రోజు పీఎం, సీఎం పదవికి రాజీనామా చేయాలి
- జైలు నుంచి ఫైళ్లపై సంతకాలు చేసే రోజులు పోయాయంటూ పరోక్ష విమర్శలు
- కొత్త చట్టాలంటే ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని ఎద్దేవా
- కాంగ్రెస్, ఆర్జేడీల అవినీతిపై బీహార్ సభలో తీవ్ర స్థాయిలో ధ్వజం



ఢిల్లీ: అవినీతిపై తమ ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించ బోతోందని ప్రధాని నరేంద్ర మోదీ స్పష్టం చేశారు. తీవ్రమైన అవినీతి ఆరోపణలతో అరెస్టయిన ప్రధానమంత్రి, ముఖ్యమంత్రులు, మంత్రులు 30 రోజుల్లోగా బెయిల్ పొందలేకపోతే, 31వ రోజున తమ పదవులకు రాజీనామా చేయాల్సిందేనని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన మూడు కొత్త బిల్లులను ఆయన గట్టిగా సమర్థించారు. శుక్రవారం బీహార్‌లోని గయలో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ మిగతా..2లో

రాజ్యాంగంలో 130వ అధికరణకు సవరణ బిల్లుపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నేరారోపణలు ఎదుర్కొన్న నేతలు ఎంజాయ్ చేస్తూ జైలు నుంచి ఆర్డర్లు పాస్ చేసే రోజులు పోయాయి. ఇకపై ఎంతటి నేతైనా 30 రోజులు జైలు శిక్షను అనుభవిస్తే సదరు నేత పదవి కోల్పోనున్నారని స్పష్టం చేశారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కేంద్రం పావులు కుదపుతోంది. ఇందులో భాగంగా బీహార్‌లోని గయలో శుక్రవారం ప్రధాని మోదీ రూ.13వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు.



## కేసీఆర్ పాలనను, ఇప్పటి పాలనను పోల్చుతూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

- యూరియా కొరతపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించిన కేటీఆర్
- కేసీఆర్ హయాంలో రైతులు ఏనాడూ రోడ్డెక్కలేదన్న కేటీఆర్
- యూరియా కోసం కేసీఆర్ ప్రత్యేక ప్రణాళికలు వేసేవారని వెల్లడి



## తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్.. ఆ శాఖలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

- వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ
- దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ ప్రభుత్వం గడువు

## 10 రోజుల్లో బకాయిలు చెల్లించాలి.. ప్యాకేజీలు పునఃసమీక్షించాలి



31 అర్ధరాత్రి నుంచి 'ఆరోగ్యశ్రీ' బంద్

ప్రభుత్వానికి నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ అల్టిమేటం

ఆరోగ్యశ్రీ ట్రస్ట్ సీఈఓకు తన్హా నోటీసు

## ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి

### నిర్మలా సీతారామన్‌తో చంద్రబాబు భేటీ..

- ఢిల్లీలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- ఏపీకి అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి
- పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం ఈ నిధులు కోరిన సీఎం
- రాష్ట్రాల ప్రత్యేక సహాయ పథకం కింద సాయం అందించాలని అభ్యర్థన
- గతంలో ఇదే పథకం ద్వారా రాష్ట్రానికి రూ.2,010 కోట్లు వచ్చాయని వెల్లడి



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో ఏపీ సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. రాష్ట్రంలో చేపట్టనున్న పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికసాయం అందించాలని సీఎం విజ్ఞప్తి చేశారు. సాస్కి, పూర్వోదయ పథకం తరహాలో రాష్ట్రానికి నిధులు కేటాయించాలని చంద్రబాబు కోరినట్లు సమాచారం. ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగడియాతోనూ సీఎం సమావేశమయ్యారు. సీఎం చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. ఎకనమిక్ టైమ్స్ నిర్వహించే వరల్డ్ లీడర్స్ ఫోరం సదస్సులో సీఎం పాల్గొననున్నారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు తన ఢిల్లీ పర్యటనలో భాగంగా నేడు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అదనంగా రూ.5,000 కోట్ల ఆర్థిక సహాయం అందించాలని ఆయన కేంద్ర మంత్రిని కోరారు. ఈ మేరకు ఆయన ఒక వినతి పత్రాన్ని సమర్పించారు. రాష్ట్రాల మూలధన పెట్టుబడుల కోసం కేంద్రం అందిస్తున్న ప్రత్యేక సహాయ పథకం కింద ఈ నిధులను కేటాయించాలని చంద్రబాబు తన వినతిపత్రంలో పేర్కొన్నారు. గతంలో ఇదే పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు రూ.2,010 కోట్లు మంజూరైన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో నిలిచిపోయిన ప్రాజెక్టులను తిరిగి ప్రారంభించి, అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి మిగతా..2లో

## తొక్కిసలాట ఘటనలపై ఎవరూ రాజీనామా చేయలేదు: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

ఐపీఎల్ విజయోత్సవాల్లో తొక్కిసలాట ఘటనపై అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన



దేశంలో ఇలాంటి ఘటనలకు ఏ నాయకుడూ రాజీనామా చేయలేదన్న సిద్ధరామయ్య

## జైల్లో ఉన్న పీఎం, సీఎంలను తొలగించే బిల్లు..

### కేజ్రీవాల్ అంశాన్ని ప్రస్తావించిన అమిత్ షా

★ జైల్లో ఉన్న మంత్రులను తొలగించేందుకు కేంద్రం కొత్త బిల్లులు

★ ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ వల్లే ఈ చట్టాలు తేవాల్సి వచ్చిందన్న అమిత్ షా

★ కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే ఈ బిల్లులు అవసరం అయ్యేవి కాదని స్పష్టం

★ జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడాన్ని దేశ ప్రజలు కోరుకుంటారా అని ప్రశ్న

★ రాజ్యాంగ నిర్మాతలు ఇలాంటి పరిస్థితిని ఊహించలేదని వ్యాఖ్య

★ ప్రజాస్వామ్యంలో నైతికతను కాపాడటం అందరి బాధ్యత అని సూచన

ఢిల్లీ: తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలతో జైలు పాలైన ప్రధాని, కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు లేదా రాష్ట్ర మంత్రులను పదవుల నుంచి తొలగించేందుకు ఉద్దేశించిన నూతన బిల్లుల వెనుక ఉన్న అసలు కారణాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ జైలు నుంచే ప్రభుత్వాన్ని నడిపిన ఉదంతం కారణంగానే ఈ బిల్లులను తీసుకురావాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. ఒకవేళ కేజ్రీవాల్ అరెస్ట్ అయిన వెంటనే తన పదవికి రాజీనామా చేసి ఉంటే, ఈ రోజు ఈ మార్పులు అవసరం అయ్యేవి కావని ఆయన అభిప్రాయపడ్డారు. కేరళలో జరిగిన మనోరమ న్యూస్ కాన్‌క్లేవ్‌లో అమిత్ షా మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం మిగతా..2లో





## తిరుమలలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై తితిదే ఈవో సమీక్ష

- యాత్రికుల వసతి సముదాయాల్లో కూడా సెంట్రలైజ్డ్ బుకింగ్ సిస్టమ్ అప్లికేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర ఆహార భద్రత అధికారులతో తిరుమలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలి



## ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ... మొదట ఈ జిల్లాలకే పరిమితం

- ఏపీలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రంగం సిద్ధం
- ఈ నెల 25వ తేదీన కార్యక్రమం ప్రారంభం
- తొలి దశలో 9 జిల్లాలకే పరిమితం
- విజయనగరం, విశాఖ, ఎన్టీఆర్, తిరుపతి జిల్లాల్లో పంపిణీ

## ఏపీలో ఈ నెల 25 నుంచి కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ... మొదట ఈ జిల్లాలకే పరిమితం

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ నెల 25వ తేదీన తొలి విడతగా తొమ్మిది జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈ వివరాలను తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఈ కార్యక్రమాన్ని మొదటి దశలో కొన్ని ఎంపిక చేసిన జిల్లాల్లో ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ జాబితాలో ఉత్తరాంధ్రకు చెందిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలు ఉన్నాయని పేర్కొన్నారు. అలాగే ఉభయ గోదావరి జిల్లాలతో పాటు ఎన్టీఆర్, కృష్ణా, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో కూడా స్మార్ట్ కార్డుల పంపిణీని చేపట్టనున్నట్లు మంత్రి వివరించారు. రాబోయే రోజుల్లో మిగిలిన జిల్లాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని విస్తరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కొత్త స్మార్ట్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత మెరుగైన, పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

## తొక్కిసలాట ఘటనలపై ఎవరూ రాజీనామా చేయలేదు: ముఖ్యమంత్రి సిద్ధరామయ్య

కర్ణాటక : ఐపీఎల్ విజయోత్సవాల సందర్భంగా జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన ఘటనపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీలో కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ఇలాంటి విషాదకర ఘటనలు జరిగినప్పుడు ఏ నాయకుడూ బాధ్యత వహించి రాజీనామా చేయలేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి వైఖరిని తీవ్రంగా నిరసిస్తూ ప్రతిపక్ష నేత ఆర్. అశోక నేతృత్వంలో బీజేపీ, జేడీ(ఎస్) సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. శుక్రవారం నాడు అసెంబ్లీలో ఈ ఘటనపై ప్రకటన చేసిన సిద్ధరామయ్య, ప్రతిపక్షాల విమర్శలను గట్టిగా తిప్పికొట్టారు. “గత పదేళ్లలో దేశవ్యాప్తంగా 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయి. హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో 162 మంది, రాజస్థాన్‌లోని చాముండాదేవి ఆలయంలో 250 మంది, ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్‌లో 121 మంది ప్రాణాలు కోల్పోయారు. ఆయా సమయాల్లో బీజేపీ ప్రభుత్వాలే అధికారంలో ఉన్నాయి. అప్పుడు ఎవరైనా బాధ్యత తీసుకున్నారా? రాజీనామా చేశారా?” అని ఆయన ప్రశ్నించారు. విదేశాల్లో జరిగిన ఘటనలను కూడా ఆయన ఉదహరించారు. ఘటన జరిగిన రోజు తాను ఏం చేశారో వివరిస్తూ, “నా 42 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంతటి విషాదం చూడలేదు. ఈ ఘటన నన్ను ఇప్పటికీ కలచివేస్తోంది. ఆ రోజు సాయంత్రం 5:30 గంటల వరకు మరణాల గురించి నాకు తెలియదు. లండన్ నుంచి వచ్చిన మనవడిని తీసుకుని విధానసౌధ వద్ద ఆర్సీబీ ఆటగాళ్ల సన్మాన కార్యక్రమానికి వెళ్లాను. విషయం తెలిసిన వెంటనే ఆసుపత్రులకు వెళ్లి మృతదేహాలను చూసి తీవ్రంగా చలించిపోయాను” అని సిద్ధరామయ్య తెలిపారు. ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి మాట్లాడుతూ, “ఈ ఘటనపై వెంటనే మేజిస్టీరియల్ విచారణకు, ఆ తర్వాత జ్యుడీషియల్ కమిషన్ విచారణకు ఆదేశించాం. ఐదుగురు సీనియర్ పోలీసు అధికారులను సస్పెండ్ చేశాం. అనుమతి లేకుండా కార్యక్రమం నిర్వహించిన ఆర్సీబీ, కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ (కేఎస్‌సీఏ)లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, కేసును సీఐడీకి అప్పగించాం. కేవలం క్షమాపణ చెబితే న్యాయం జరగదు, చర్యలు తీసుకుంటేనే జరుగుతుంది. మా బాధ్యతలను మేము నిర్వర్తించాం” అని స్పష్టం చేశారు. అయితే ముఖ్యమంత్రి సమాధానంతో ప్రతిపక్షాలు సంతృప్తి చెందలేదు. “అసలు అనుమతి లేని కార్యక్రమానికి ప్రభుత్వం ఎలా ఒప్పుకుంది? ఉపముఖ్యమంత్రి శివకుమార్ అక్కడకు ఎందుకు వెళ్లారు?” అని ప్రతిపక్ష నేత అశోక ప్రభుత్వాన్ని నిలదీశారు. దీనికి ముఖ్యమంత్రి తనకు ఆ విషయం తెలియదని బదులిచ్చారు. కార్యక్రమాన్ని 10 నిమిషాల్లో ముగించాలన్న పోలీసుల అభ్యర్థన మేరకే తాను అక్కడికి వెళ్లానని డీకే శివకుమార్ వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పడానికి నిరాకరించి, కేవలం విచారం మాత్రమే వ్యక్తం చేయడాన్ని ఖండిస్తున్నామని, ప్రభుత్వ వైఖరికి నిరసనగా వాకౌట్ చేస్తున్నామని అశోక ప్రకటించారు. దీంతో బీజేపీ, జేడీ(ఎస్) ఎమ్మెల్యేలు సభ నుంచి బయటకు వెళ్లిపోయారు.

## ‘ఇకపై జైలు నుంచి పరిపాలన అసాధ్యం’..

ఈ కొత్త చట్టాలను చూసి ప్రతిపక్షాలు ఎందుకు భయపడుతున్నాయో ప్రజలందరికీ తెలుసని మోదీ చురకలంటించారు. ఎన్డీయే ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ అవినీతి నిరోధక బిల్లుల పరిధిలోకి దేశ ప్రధాని కూడా వస్తారని ఆయన గుర్తుచేశారు. “ఈ చట్టం అమల్లోకి వస్తే, ఏ ముఖ్యమంత్రి, మంత్రి లేదా ప్రధానమంత్రి అయినా అరెస్ట్ అయిన 30 రోజుల్లోగా బెయిల్ తెచ్చుకోవాలి. లేదంటే వారు తమ పదవిని వదులుకోవాల్సి ఉంటుంది” అని ప్రధాని వివరించారు. ప్రస్తుత చట్టాల ప్రకారం, ఒక చిన్న ప్రభుత్వ ఉద్యోగి 50 గంటల పాటు అదుపులో ఉంటే సస్పెండ్ అవుతాడని, కానీ ముఖ్యమంత్రులు, మంత్రులు మాత్రం జైల్లో ఉంటూ కూడా అధికార ప్రయోజనాలను అనుభవిస్తున్నారని మోదీ అన్నారు. ఇటీవల కాలంలో జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేయడం, ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయడం చూశామని, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. నాయకుల తీరు ఇలా ఉంటే అవినీతిపై పోరాటం ఎలా సాధ్యమవుతుందని ఆయన ప్రశ్నించారు. స్వాతంత్ర్యం తర్వాత 60-65 ఏళ్లు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో అవినీతి కేసులు లెక్కలేనన్ని ఉన్నాయని, కానీ తమ ప్రభుత్వానికి ఒక్క అవినీతి మరక కూడా అంటలేదని మోదీ అన్నారు. బీహార్‌లోని ఆర్జేడీ అవినీతి గురించి ప్రతి చిన్న పిల్లాడికి కూడా తెలుసని ఎద్దేవా చేశారు. అవినీతిపై పోరాటాన్ని చివరి వరకు తీసుకెళ్లాలంటే ఎవరినీ వదిలిపెట్టకూడదనేది తన గట్టి నమ్మకమని చెప్పారు. కాంగ్రెస్, ఆర్జేడీ ప్రభుత్వాలు ప్రజాధనం విలువను ఎన్నడూ గుర్తించలేదని, తమ ఖజానాలు నింపుకోవడానికే దాన్ని ఉపయోగించాయని ఆరోపించారు. అందుకే వారి హయాంలో ప్రాజెక్టులు ఏళ్ల తరబడి అసంపూర్తిగా ఉండేవని, ప్రాజెక్టు ఆలస్యమయ్యే కొద్దీ దాని నుంచి డబ్బులు దండుకునేవారని ప్రధాని మోదీ తీవ్రంగా విమర్శించారు.

## జైల్లో ఉన్న పీఎం, సీఎంలను తొలగించే బిల్లు..

మొదటి పేజి తరువాయి

అమిత్ షా మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 75 ఏళ్లలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదని గుర్తుచేశారు. “ఒక ముఖ్యమంత్రి జైల్లో ఉండి ప్రభుత్వాన్ని నడపాలని దేశ ప్రజలు కోరుకుంటున్నారా? ఇది ఎలాంటి చర్చో నాకు అర్థం కావడం లేదు. ఇది పూర్తిగా నైతికతకు సంబంధించిన ప్రశ్న” అని ఆయన వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, జైలుకు వెళ్లిన వారు కూడా పదవుల్లో కొనసాగుతారని ఎవరూ ఊహించి ఉండరని ఆయన అభిప్రాయపడ్డారు. తీవ్రమైన క్రిమినల్ ఆరోపణలపై వరుసగా 30 రోజుల పాటు అరెస్ట్ లేదా నిర్బంధంలో ఉన్న ప్రజాప్రతినిధులను పదవుల నుంచి తొలగించేందుకు కేంద్ర ప్రభుత్వం బుధవారం పార్లమెంటులో మూడు బిల్లులను ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్ అయ్యాక, రాజీనామా చేసేందుకు నిరాకరించిన విషయాన్ని అమిత్ షా ఈ సందర్భంగా ప్రస్తావించారు. “ఒక ముఖ్యమంత్రి జైలు నుంచి పాలన సాగించిన ఘటన జరిగింది. మరి రాజ్యాంగాన్ని సవరించాలా, వద్దా? గతంలో బీజేపీ ప్రభుత్వాలు కూడా అధికారంలో ఉన్నాయి, కానీ మాకు ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి ఎదురుకాలేదు” అని అమిత్ షా పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ నైతికతను కాపాడాల్సిన బాధ్యత అధికార, ప్రతిపక్ష పార్టీలు రెండింటిపైనా ఉంటుందని ఆయన అన్నారు.

## ఏపీకి రూ.5,000 కోట్లు కావాలని విజ్ఞప్తి

మొదటి పేజి తరువాయి

అభివృద్ధి పనులను వేగవంతం చేయడానికి ఈ అదనపు నిధులు అత్యవసరమని ఆయన వివరించినట్లు తెలిసింది. ఈ ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రంలో చేపట్టబోయే పలు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కేంద్ర ప్రభుత్వం ఆర్థికంగా అండగా నిలవాలని ముఖ్యమంత్రి అభ్యర్థించారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి కేంద్ర సహకారం ఎంతో కీలకమని ఆయన ఈ సందర్భంగా నొక్కిచెప్పారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. ఈ సమావేశంలో చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు మాగుంట శ్రీనివాసులురెడ్డి, లావు శ్రీకృష్ణదేవరాయలు కూడా పాల్గొన్నారు.

## జగన్ 2.0 అంటే ఏంటో కూటమికి చూపిస్తాం: రోజా

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఈవీఎంల అవకతవకల వల్లే అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి, వైసీపీ నాయకురాలు రోజా అన్నారు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలను దొంగ దెబ్బ తీసిందని మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని, అప్పుడు ‘జగన్ 2.0’ అంటే ఏంటో కూటమి నేతలకు రుచి చూపిస్తామని ఆమె హెచ్చరించారు. అనకాపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో రోజా మాట్లాడుతూ, వైసీపీ అధినేత జగన్ ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. జగన్ అందించిన సంక్షేమం, అభివృద్ధిని కూటమి ప్రభుత్వం అందించలేకపోతోందని విమర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడం పక్కన పెట్టి, వైసీపీ నాయకులు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆమె మండిపడ్డారు. “ఈసారి ఎన్నికల్లో ఈవీఎంల ట్యాంపరింగ్ జరగడం వల్లే కూటమి గెలిచింది. కానీ, వచ్చే ఎన్నికల్లో ప్రజలు మాకు కచ్చితంగా అవకాశం ఇస్తారు. మళ్లీ వైసీపీ ప్రభుత్వమే ఏర్పడుతుంది. ఇప్పుడు మాపై అక్రమ కేసులు బనాయిస్తున్న వారందరూ భవిష్యత్తులో తప్పకుండా తగిన మూల్యం చెల్లించుకుంటారు” అని రోజా హెచ్చరించారు.

## కేసీఆర్, హరీష్‌కు హైకోర్టులో చుక్కెదురు

మొదటి పేజి తరువాయి

ఈ సమయంలో స్టే అవసరం లేదని పేర్కొంది. అనంతరం విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఈ సందర్భంగా పూర్తి కౌంటర్ దాఖలు చేయాలని ఏజీని హైకోర్టు ఆదేశించింది. మరోవైపు.. ఘోష్ కమిషన్ రిపోర్టు అసెంబ్లీలో చర్చించిన తర్వాతే తదుపరి చర్యలు ఉంటాయని కోర్టుకు ప్రభుత్వం తెలిపింది. కేసీఆర్, హరీష్ ఇద్దరూ ఎమ్మెల్యేలు కాబట్టి అసెంబ్లీలో చర్చించాకే చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం తరఫున ఏజీ చెప్పుకొచ్చారు.

హైకోర్టులో ప్రభుత్వం నిర్ణయాన్ని తెలిపిన ఏజీ..

కాళేశ్వరం కమిషన్ రిపోర్టుపై హైకోర్టులో వాదనలు ముగిశాయి. శుక్రవారం వాదనల్లో భాగంగా.. ప్రభుత్వ నిర్ణయాన్ని హైకోర్టుకు ఏజీ వివరించారు. ప్రభుత్వం నిర్ణయాన్ని కాపీ రూపకంగా అందజేశారు. అసెంబ్లీలో చర్చించిన తర్వాతే నివేదికపై ముందుకు వెళ్తామన్నారు. అసెంబ్లీలో ప్రవేశపెట్టడానికి ఆరు నెలలు సమయం ఉంటుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇదే సమయంలో కమిషన్ నివేదికను వెబ్‌సైట్లలో పెట్టడాన్ని హైకోర్టు తప్పుపట్టింది. ఈ క్రమంలో వెబ్‌సైట్‌లలో నివేదిక ఉంటే వెంటనే తొలగించాలని ఆదేశించింది.

గురువారం జరిగింది ఇదే..

ఇదిలా ఉండగా.. కాళేశ్వరం కమిషన్ నివేదికను సవాల్ చేస్తూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు వేసిన పిటిషన్లపై నేడు మరోసారి తెలంగాణ హైకోర్టులో విచారణ చేపట్టింది. కాళేశ్వరం కమిషన్ నివేదికపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా, అమలు చేయకుండా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ విచారణ చేపట్టారు. ఇక, వీరిద్దరి పిటిషన్లపై గురువారం విచారణ చేపట్టిన ధర్మాసనం కీలక ప్రశ్నలు సంధించింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ జరిపిన జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెట్టి చర్చించాలని నిర్ణయించినప్పుడు మీడియా భేటీలో ఎందుకు బహిర్గతం చేశారని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. అధికారికంగా నివేదికను మీడియాకు అందజేశారా?. మీరు విడుదల చేయకుంటే మీడియాకు కాపీ ఎలా వచ్చింది? అసెంబ్లీలో చర్చించారా?.. నివేదిక ఆధారంగా చర్యలు తీసుకునే ఉద్దేశం ఉందా?.. అని అడిగింది. కమిషన్ నివేదికను అధికారికంగా విడుదల చేయలేదని, అసెంబ్లీలో ఇంకా చర్చించలేదని అడ్వొకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి బదులిచ్చారు. ప్రధాన న్యాయమూర్తి అడిగిన వివరాలతో పూర్తి స్థాయి కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని కోరారు. దీంతో ధర్మాసనం తదుపరి విచారణ శుక్రవారానికి వాయిదా వేసింది.

## 10 రోజుల్లో బకాయిలు చెల్లించాలి.. ప్యాకేజీలు పునఃసమీక్షించాలి

హైదరాబాద్: పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించని పక్షంలో ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) తెలిపింది. గత జనవరిలో ఇచ్చిన హామీల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. తమ నిర్ణయాన్ని తెలియజేస్తూ ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్‌కు గురువారం నోటీసు పంపించినట్లు తన్హా అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేష్ తెలిపారు. ఆరోగ్యశ్రీతో పాటు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), జర్నలిస్టుల ఆరోగ్య పథకం (జేహెచ్ఎస్) కింద అందిస్తున్న సేవలకు గాను ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరగడం లేదని, ఈ పరిస్థితుల్లో ఆసుపత్రుల నిర్వహణ కష్టంగా మారిందని పేర్కొన్నారు.

### రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు

ఆరోగ్యశ్రీ పథకం కింద రాష్ట్రంలో 471 ప్రైవేటు ఆసుపత్రులు ఉన్నాయి. వీటన్నిటికీ కలిపి ప్రభుత్వం సుమారు రూ.1,000 కోట్లకు పైగా బకాయిలు ఉన్నట్లు సమాచారం. 2023 డిసెంబర్ 8వ తేదీ వరకు రూ.723.97 కోట్ల మేర బకాయిలు ఉండగా, కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతినెల సగటున రూ.100 కోట్లకు తగ్గకుండా చెల్లింపులు చేస్తూ వస్తున్నట్లు ఆరోగ్యశాఖ చెపుతోంది. ఈ నేపథ్యంలో గత జూన్ 9 నాటికి బకాయిలు రూ.981 కోట్లకు చేరాయి. తాజాగా ఈ బకాయిలు రూ.1,000 కోట్లకు పైగానే పేరుకుపోయినట్లు తెలుస్తోంది. ఇంత భారీ మొత్తంలో బకాయిలు ఉన్నా ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఈ నెల 31వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిరవధికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు రాకేష్ వివరించారు.

### గత జనవరిలో సేవలు నిలిపివేత

ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో గత జనవరిలో వైద్య సేవలను నిలిపివేస్తూ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రభుత్వం స్పందించి రూ.117 కోట్లు విడుదల చేసింది. అయితే అప్పట్లో ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ముఖ్యమైన ప్యాకేజీల సవరణ, క్రమం తప్పకుండా బకాయిల చెల్లింపు, ఒప్పందాల పునరుద్ధరణ వంటి అంశాలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆక్షేపిస్తూ తాజాగా మరోసారి ఆరోగ్యశ్రీ సేవలు నిలిపివేయాలని అసోసియేషన్ నిర్ణయించింది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి అరెస్టు... తీవ్రంగా స్పందించిన బండి సంజయ్

హైదరాబాద్: బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అరెస్టును కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. చేవెళ్లలో పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళుతుండగా అరెస్టు చేయడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా బీఆర్ఎస్ బాటలోనే పయనిస్తోందని విమర్శించారు. అరెస్టులతో తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకోవాలని ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు. రాంచందర్ రావును, పార్టీ కార్యకర్తలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేశారని మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ విమర్శించారు. ఈ ప్రభుత్వం చేయాల్సింది అరెస్టులు కాదని, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. నిరంకుశ విధానాలు మానకపోతే ప్రజాక్షేత్రంలో మట్టి కరవడం ఖాయమని జోస్యం చెప్పారు. కాగా, జీహెచ్ఎంసీలో సమస్యల పరిష్కారం కోరుతూ బీజేపీ నేడు సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో పలువురు నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. మొయినాబాద్ వద్ద పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?

హైదరాబాద్: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీరుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించిన కేటీఆర్‌కు క్యారెక్టర్ లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీపై ఇలా మాట్లాడటం ఆయన రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని మండిపడ్డారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన జగ్గారెడ్డి, కేటీఆర్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. “వందేళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీ మీకు థర్డ్ క్లాస్ పార్టీగా, చిల్లర పార్టీగా కనిపిస్తోందా? ఆ పార్టీ నుంచే రాజకీయాలు నేర్చుకున్న మీ నాన్న కేసీఆర్ కూడా థర్డ్ క్లాసే కదా?” అని నిలదీశారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ సాధ్యమైందని స్వయంగా కేసీఆర్ అసెంబ్లీలో చెప్పిన మాటలను కేటీఆర్ మరిచిపోయారా అని ధ్వజమెత్తారు. తెలంగాణ రాకపోయి ఉంటే కేటీఆర్ కుటుంబం పరిస్థితి ఏంటో ఆలోచించుకోవాలని జగ్గారెడ్డి హితవు పలికారు. “సోనియా గాంధీ తెలంగాణ ఇవ్వకపోతే మీరు అమెరికాలో జీతం మీద బతికేవారు. మీ కుటుంబం వేల కోట్లు సంపాదించే అవకాశం ఉండేది కాదు” అని ఘాటుగా విమర్శించారు. తెలంగాణ ఇచ్చిన తర్వాత సోనియా గాంధీ ఇంటికి వెళ్ళి కలిసినప్పుడు లేనిది, ఇప్పుడు కాంగ్రెస్ చిల్లర పార్టీగా ఎందుకు కనిపిస్తోందని ఆయన ప్రశ్నించారు. పదేళ్లు మంత్రిగా పనిచేసినా కేటీఆర్‌కు రాజకీయ పరిణతి రాలేదని, బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని జగ్గారెడ్డి అన్నారు. ఆయన తాత, నానమ్మ బతికి ఉంటే ఇలాంటి మాటలకు చెంప మీద కొట్టేవారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ చేసిన దీక్ష కూడా నాటకంలో భాగమేనని ఆయన ఆరోపించారు. తాను సచివాలయంలో సమీక్షలు నిర్వహిస్తే బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేస్తున్నారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసమే తాను సమీక్షలు చేస్తానని, వాటిని ఆపేది లేదని స్పష్టం చేశారు.

## వైసీపీ ముసుగు మళ్లీ తొలగింది.. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది: షర్మిల

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో అధికార వైసీపీ మరోసారి తన బీజేపీ అనుకూల వైఖరిని బయటపెట్టుకుందని, ఆ పార్టీ బీజేపీకి బీ-టీమ్‌గా పనిచేస్తోందన్నది మళ్ళీ రుజువైందని ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ప్రకటించడం ద్వారా వైసీపీ అసలు రంగు బయటపడిందని ఆమె ఆరోపించారు. ఈ విషయంపై ఆమె ట్విట్టర్ వేదికగా స్పందిస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. “వైసీపీ ముసుగు మళ్ళీ తొలగింది. లోనున్న కాషాయ కండువా మరోసారి బయటపడింది. మోదీకి దత్తపుత్రుడే అని రాష్ట్ర ప్రజలకు కుండబద్దలు కొట్టినట్లు అర్థమైంది” అంటూ ఆమె పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రతిపక్షం ముసుగులో ఉన్నది కూడా మోదీ పక్షమేనని స్పష్టమైందని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రధాన పార్టీలన్నీ బీజేపీకి అనుకూలంగానే వ్యవహరిస్తున్నాయని షర్మిల ఆరోపించారు. “బీజేపీ అంటే... బాబు, జగన్, పవన్.. ముగ్గురు మోదీ గారి తొత్తులే. బీజేపీకి ఊడిగం చేసే బానిసలే” అని ఆమె తీవ్రస్థాయిలో విమర్శించారు. టీడీపీ, జనసేన పార్టీలు తెర మీద పొత్తు పెట్టుకుంటే, వైసీపీ మాత్రం బీజేపీతో తెర వెనుక అక్రమ పొత్తు కొనసాగిస్తోందని అన్నారు. వైసీపీ తీరు రాష్ట్రంలో కూటమి పక్షాలతో కుస్తీ, ఢిల్లీలో మతపిచ్చి బీజేపీతో దోస్తీ అన్నట్లుగా ఉందని ఆమె ఎద్దేవా చేశారు. ఎన్డీయే అభ్యర్థికి మద్దతు ఇవ్వడానికి వైసీపీకి సిగ్గుండాలని ఆమె వ్యాఖ్యానించారు.

## చైనాలో చరిత్రలోనే అతిపెద్ద సదస్సు!

చైనా: చైనాలోని టియాంజిన్ నగరం ఒక భారీ అంతర్జాతీయ సదస్సుకు వేదిక కానుంది. షాంఘై సహకార సంస్థ (ఎస్సీఓ) శిఖరాగ్ర సమావేశం ఈ నెల 31, సెప్టెంబర్ 1 తేదీల్లో జరగనుందని, ఇది సంస్థ చరిత్రలోనే అతిపెద్దదిగా నిలవనుందని చైనా శుక్రవారం ప్రకటించింది. ఈ కీలక సమావేశానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ సహా సుమారు 20 మంది ప్రపంచ దేశాల అధినేతలు హాజరుకానున్నారు. ఈ వివరాలను చైనా విదేశాంగ శాఖ సహాయ మంత్రి లియు బిన్ మీడియా సమావేశంలో వెల్లడించారు. ఎస్సీఓ కూటమికి ఈ ఏడాది చైనా అధ్యక్షత వహిస్తోందని, ఆతిథ్య దేశంగా నిర్వహిస్తున్న ఐదో సదస్సు ఇదేనని ఆయన తెలిపారు. ఈ సదస్సులో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, భారత ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొంటారని ధృవీకరించారు. వీరితో పాటు టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్, ఇండోనేషియా అధ్యక్షుడు ప్రభోవో సుబియాంటో, మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం, వియత్నాం ప్రధాని ఫామ్ మిన్ చిన్ వంటి ప్రముఖ నేతలు కూడా ఈ భేటీలో పాల్గొంటారని లియు బిన్ వివరించారు. దక్షిణాసియా నుంచి పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు కూడా హాజరవుతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా, ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరెస్‌తో పాటు 10 అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు కూడా ఈ సదస్సుకు రానున్నారు. ప్రస్తుతం ఎస్సీఓ కూటమిలో రష్యా, భారత్, ఇరాన్, కజకిస్థాన్, కిర్గిజ్‌స్థాన్, పాకిస్థాన్, తజికిస్థాన్, ఉజ్బెకిస్థాన్, బెలారస్, చైనా సభ్యదేశాలుగా ఉన్నాయి.

## గాజాపై ఇజ్రాయెల్ గురి.. హమాస్ ముందు కీలక ప్రతిపాదనలు

ఇజ్రాయెల్ : హమాస్ తమ షరతులకు అంగీకరించకపోతే గాజా నగరాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తామని ఇజ్రాయెల్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. బందీలందరినీ విడిచిపెట్టి, ఆయుధాలను వదిలేయాలనే తమ డిమాండ్లను ఒప్పుకోని పక్షంలో గాజా నగరాన్ని గతంలో నాశనం చేసిన రఫా, బీట్ హనూన్ నగరాల మాదిరిగా మారుస్తామని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ హెచ్చరించారు. గాజాలో భారీ సైనిక చర్యకు ఇజ్రాయెల్ సిద్ధమవుతున్న నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. “త్వరలోనే గాజాలోని హమాస్ హంతకులు, రేపిస్టుల తలలపై నరక ద్వారాలు తెరుచుకుంటాయి. బందీలందరినీ విడిచిపెట్టి, నిరాయుధులుగా మారే మా షరతులకు వారు అంగీకరించే వరకు ఇది కొనసాగుతుంది” అని రక్షణ మంత్రి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ఒకవేళ హమాస్ ఒప్పుకోకపోతే, వారి రాజధాని అయిన గాజాను గతంలో జరిగిన ఆపరేషన్లలో నేలమట్టమైన రఫా, బీట్ హనూన్ నగరాల వలే మారుస్తామని ఆయన వార్నింగ్ ఇచ్చారు. ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు సైతం గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునేందుకు సైన్యానికి అధికారం ఇస్తానని ప్రకటించిన మరుసటి రోజే రక్షణ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు. గాజాలో మిగిలిన బందీలందరినీ విడిపించేందుకు తక్షణమే చర్చలు ప్రారంభించాలని నెతన్యాహు ఆదేశించారు. గాజా నగరాన్ని స్వాధీనం చేసుకోవడం, హమాస్ స్థావరాలను నాశనం చేయడంతో పాటే బందీల విడుదల ప్రక్రియ కూడా కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఈ వారం ప్రారంభంలో గాజా నగరాన్ని స్వాధీనం చేసుకునే ఆపరేషన్ కోసం సుమారు 60,000 మంది రిజర్విస్టులను సైన్యంలోకి తీసుకునేందుకు ఇజ్రాయెల్ రక్షణ మంత్రిత్వ శాఖ ఆమోదం తెలిపింది. “హమాస్‌ను ఓడించడం, మన బందీలను విడిపించడం అనే రెండు అంశాలు కలిసే జరుగుతాయి” అని నెతన్యాహు ఒక వీడియో ప్రకటనలో తెలిపారు. మరోవైపు, మధ్యవర్తులు ప్రతిపాదించిన తాజా కాల్పుల విరమణ ఒప్పందానికి హమాస్ ఈ వారం మొదట్లోనే అంగీకారం తెలిపింది. అయితే, దీనిపై ఇజ్రాయెల్ నుంచి అధికారికంగా ఎలాంటి స్పందన రాలేదు. బందీలను దశలవారీగా విడుదల చేయాలనేది తాజా ప్రతిపాదన కాగా, ఇజ్రాయెల్ మాత్రం అందరినీ ఒకేసారి విడిచిపెట్టాలని పట్టుబడుతున్నట్లు ఏఎఫ్‌పీ నివేదిక పేర్కొంది. గాజాలో యుద్ధాన్ని విస్తరించాలన్న ఇజ్రాయెల్ ప్రణాళికపై అంతర్జాతీయంగా, దేశీయంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. 2023 అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో ఎక్కువ మంది సాధారణ పౌరులతో సహా 1,219 మంది మరణించారు. అప్పటి నుంచి గాజాపై ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో 62,000 మందికి పైగా పాలస్తీనియన్లు మరణించినట్లు గణాంకాలు చెబుతున్నాయి.

## శునక ప్రేమికుల విజయం.. తీర్పును సవరించిన సుప్రీంకోర్టు

ఢిల్లీ: మొత్తానికి జంతు ప్రేమికులు విజయం సాధించారు. వీధి కుక్కల నియంత్రణ విషయంలో దేశవ్యాప్తంగా నెలకొన్న సందిగ్ధతకు తెరదించుతూ సుప్రీంకోర్టు తాజాగా కీలక మార్గదర్శకాలు జారీ చేసింది. గతంలో తాను ఇచ్చిన వివాదాస్పద ఆదేశాలను సవరించిన సర్వోన్నత న్యాయస్థానం, వీధి కుక్కల నిర్వహణపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. వీధి కుక్కలను పట్టుకున్న తర్వాత వాటికి అవసరమైన టీకాలు, డీవార్మింగ్ చికిత్స అందించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ ప్రక్రియ పూర్తయిన అనంతరం, వాటిని ఎక్కడి నుంచి పట్టుకున్నారో అదే ప్రాంతంలో తిరిగి విడిచిపెట్టాలని ఆదేశించింది. తద్వారా వాటి ఆవాసాలకు భంగం కలగకుండా చూడాలని సూచించింది. అయితే, ఈ నిబంధన అన్ని కుక్కలకు వర్తించదని ధర్మాసనం స్పష్టం చేసింది. రేబిస్ వ్యాధితో బాధపడుతున్న కుక్కలను, ప్రజలపై తీవ్ర దూకుడుగా ప్రవర్తించే కుక్కలను గుర్తించి వాటిని వేరు చేయాలని పేర్కొంది. ఇలాంటి ప్రమాదకరమైన కుక్కలకు కూడా రోగనిరోధక టీకాలు వేయాలని, కానీ వాటిని జనావాసాల్లోకి తిరిగి వదలకుండా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన షెల్టర్లలోనే ఉంచి సంరక్షించాలని ఆదేశాల్లో స్పష్టంగా పేర్కొంది. గత ఆగస్టు 8న సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కొంత గందరగోళానికి దారితీయడంతో, తాజా సవరణలతో స్పష్టత నిచ్చింది. ఈ కొత్త మార్గదర్శకాలు ప్రజా భద్రతతో పాటు మూగజీవాల సంరక్షణను కూడా సమతుల్యం చేసేలా ఉన్నాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## కేసీఆర్ పాలనను, ఇప్పటి పాలనను పోల్చుతూ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణలో నెలకొన్న ఎరువుల కొరతపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అధికార కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తమ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఎంతో ముందుచూపుతో వ్యవహరించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూశారని, కానీ ప్రస్తుత పాలనలో అన్నదాతలు రోడ్డెక్కే దుస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో యూరియా బస్తాల కోసం రైతులు వ్యవసాయ సహకార సంఘాల వద్ద బారులు తీరుతున్నారని, ధర్నాలు చేయాల్సిన పరిస్థితులు దాపురించాయని కేటీఆర్ అన్నారు. కేసీఆర్ పాలనలో ఒక్కసారి కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదని ఆయన గుర్తుచేశారు. ఇది కదా నాయకత్వం అంటే, ఇది కదా ముందుచూపు అంటే అంటూ కేసీఆర్ పాలనలో తీసుకున్న చర్యలను ఆయన వివరించారు. కేసీఆర్ నాయకత్వ పటిమను, ఆయన ముందుచూపును కేటీఆర్ ఈ సందర్భంగా వివరించారు. “సీజన్‌కు ముందే వ్యవసాయ అధికారులతో వరుస సమీక్షలు నిర్వహించి, కేంద్రానికి కచ్చితమైన లెక్కలతో వినతులు పంపేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన అధికారులను పంపి, దక్షిణ మధ్య రైల్వే అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి 25 ప్రత్యేక గూడ్స్ రైళ్లను ఏర్పాటు చేయించేవారు. అంతేకాకుండా, పొరుగు రాష్ట్ర రవాణా మంత్రులతో నేరుగా సంప్రదించి సుమారు 4 వేల లారీలను సిద్ధం చేసి, పోర్టుల నుంచి నేరుగా మండలాలకు యూరియా చేరేలా పక్కా ప్రణాళికలు రచించేవారు” అని కేటీఆర్ తెలిపారు. “పరిపాలన చేతకాని అసమర్థులు రాష్ట్రాన్ని ఏలడం వల్లే రైతులకు ఈ కన్నీళ్లు మిగిలాయని” కేటీఆర్ ఘాటుగా వ్యాఖ్యానించారు. “ఒకవైపు కేసీఆర్ వందేళ్ల విజన్‌తో పనిచేస్తే, మరోవైపు కొందరికి విమర్శలు చేయడం తప్ప పనులు చేయడం రాదని ప్రజలు గ్రహించారని” అన్నారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారి పతనం ప్రారంభమైందని ఆయన హెచ్చరించారు. “జై కిసాన్.. జై కేసీఆర్” నినాదంతో తన వ్యాఖ్యలను ముగించారు.

## తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్.. ఆ శాఖలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

హైదరాబాద్: తెలంగాణ ఆరోగ్య శాఖలో 1623 స్పెషలిస్ట్ డాక్టర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని హాస్పిటల్స్‌లో 1616, ఆర్టీసీ హాస్పిటల్‌లో 7 పోస్టులు భర్తీ చేయనున్నారు. దరఖాస్తులకు సెప్టెంబర్ 8వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ ప్రభుత్వం గడువు నిర్ణయించింది. పోస్టుల భర్తీతో తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోని హాస్పిటళ్లలో స్పెషలిస్ట్ డాక్టర్ల సంఖ్య పెరగనుంది. జిల్లా, ఏరియా హాస్పిటళ్లు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో వైద్య సేవలు మరింత మెరుగుపడనున్నాయి. స్పెషాలిటీ వైద్య సేవలు.. పల్లెలకు చేరువ అవనున్నాయి. ఆరోగ్యశాఖలో ఇప్పటికే సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేసిన ప్రభుత్వం.. మరో 7 వేల పోస్టులకు భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది.

## తిరుమలలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై తితిదే ఈవో సమీక్ష

తిరుమల: తిరుమలలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అన్నమయ్య భవన్‌లో తితిదే ఈవో జె.శ్యామలరావు అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు వసతి, ఇతర సౌకర్యాలకు సంబంధించి ఇబ్బందులు తలెత్తకుండా తిరుమలలోని అన్ని గదులలో విద్యుత్ పనులు, ఇతర రిపేర్లు సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. యాత్రికుల వసతి సముదాయాల్లో కూడా సెంట్రలైజ్డ్ బుకింగ్ సిస్టమ్ అప్లికేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో భక్తులు వేచి ఉండే సమయం ఎక్కువగా ఉన్నందున మరో ప్రాంతంలో కూడా అన్న ప్రసాద కేంద్రం ఏర్పాటు చేసేందుకు పరిశీలించాలని సూచించారు. రాష్ట్ర ఆహార భద్రత అధికారులతో తిరుమలలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లలో ఆహార నాణ్యతను పరిశీలించాలన్నారు. తిరుమలలోని హోటళ్లలో భక్తులకు సంప్రదాయ భోజనం అందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. భక్తులు లడ్డూ ప్రసాదం తీసుకోవడంలో ఇబ్బంది తలెత్తకుండా ప్రసాద విక్రయ కేంద్రంలోని అన్ని కౌంటర్లు పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## గో మందిరం-గోశాల ప్రారంభ గోపూజ...

వారాహిదేవి, కాలభైరవ స్వామి ఆలయాలు.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్).నల్గొండ పట్టణం ఆర్జాలబావిలో వారాహి దేవి కాలభైరవ స్వామి ఆలయల నిర్మాణం గోవుపూజతో ప్రారంభించారు.అనేశ్వరమ్మ గుట్ట ప్రాంతంలో గోమాత మందిరం-గోశాల, వారాహిదేవి అమ్మవారు , కాలభైరవ స్వామి ఆలయముల నిర్మాణములు ప్రారంభించామని, ఇట్టి బృహత్కార్యంలో హిందూ బంధువులందరూ పాల్గొనవలసిందిగా హిందూ ఫౌండేషన్ నల్గొండ జిల్లా కమిటీ వారు కోరారు. ఈ పూజా కార్యక్రమంలో సిరి పోలు రమేష్ నేత, బుర్రి లింగారెడ్డి, మేకల యాదన్న యాదవ్, చల్ల సైదులు యాదవ్, ఉమా భారతి, రాజ్యలక్ష్మి ధనలక్ష్మి, రేణుక, పద్మ, జ్యోతి, నరేందరాచారి, లక్ష్మణ చారి, కృష్ణమాచారి, మమత అనంతలక్ష్మి, సంధ్య, శ్రీలక్ష్మి, వనిత తదితరులు పాల్గొన్నారు..

## 169 వ నేత్రదానం:

## నేత్రదానం ద్వారా మరో ఇద్దరికి కంటి-చూపు ప్రధానం:



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ).నల్గొండ పట్టణం, రాములబండ ప్రాంతానికి చెందిన, , ఐ ఎన్ టి యు సి నల్గొండ పట్టణ నాయకులు, నల్గొండ పట్టణ వీధి వ్యాపారస్తుల అసోసియేషన్ అధ్యక్షులు కోటగిరి శేఖర్ (61) శుక్రవారం హఠాత్ మరణం చెందడం తీవ్ర విషాదాన్ని కలిగించింది అని బంధుమిత్రులు స్నేహితులు తెలిపారు.విషయము తెలిసిన వెంటనే వీరి కుమారులు నరేష్, విక్రమ్ , సోదరులు లక్ష్మయ్య, బావమరిది సిద్ధార్థ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ దార యాదగిరి, బంధుమిత్రులు పోలా జనార్ధన్, మొహమ్మద్ సలీం, దండంపల్లి సత్తయ్య, సుభాష్, ఆమంచి శ్రీనివాస్, బొజ్జ నాగరాజు, సతీష్, వెంకటయ్య, అవుటు రవీందర్ లను సంప్రదించి మరణానంతర నేత్రదానం యొక్క ప్రాముఖ్యతను వివరించారు .వీరి అంగీకారంతో నేత్రదానం ద్వారా కార్నియా అను కంటి పొరలను సేకరించారు .మనదేశంలో 13 లక్షల మంది కార్నియా అంధత్వం తో బాధపడుతున్నారని, ప్రతీ సంవత్సరం కేవలం 50,000 కార్నియాలను సేకరించ కలుగుతున్నామనీ, వీరందరికీ కంటి చూపు రావాలంటే మరణానంతర నేత్రదానాలను వీలైనంత ఎక్కువగా చేయించాలని ఈ సంకల్పంతో ఎంతో ఖర్చుతో, ఎంతో శ్రమతో లయన్స్ క్లబ్ ఆఫ్ నల్గొండ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఐ డొనేషన్ సెంటర్ ను ఏర్పాటు చేశామని చైర్మన్ లయన్ కెవి ప్రసాద్ తెలిపారు.తమ ఐ డొనేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ఇది 169వ నేత్రదానం అని, వీటి ద్వారా ఇప్పటివరకు 338 మంది కార్నియా అంధులకు కంటిచూపును అందించగలిగామని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ హరనాథ్ కడిమి తెలిపారు.మరణానంతరం 6 నుండి 8 గంటలలోగా నేత్రదానం చేయించాలని ఒకవేళ పార్థివ దేహాన్ని ఫ్రీజర్ బాక్స్ లో ఉంచినట్లయితే 12 నుంచి 15 గంటలలోగా నేత్రదానం చేయించవచ్చని మేనేజర్ లయన్ డాక్టర్ పుల్లారావు తెలిపారు.నేత్రదాని కుటుంబ సభ్యులకు ఐ డొనేషన్ సెంటర్ సభ్యులు డాక్టర్ ప్రనూష, డాక్టర్ అనూష, ఏచూరి శైలజ, కోట సరిత, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ దామర యాదయ్య, డాక్టర్ కొనకంచి విజయకుమార్, డాక్టర్ ప్రవీణ్, సిఐటియు, ఐ ఎన్ టి యూ సీ సభ్యులు, టెక్నీషియన్ బచ్చలకూర జాని, బంధుమిత్రులు తీవ్ర సంతాపాన్ని మరియు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నేత్రదానంపై మరింత సమాచారం కొరకు తమ కోఆర్డినేటర్లు కోట సరిత ను 9640807775 లేదా చంద్రశేఖర్ చిరునోముల ను 9948143299 నెంబర్ల వద్ద సంప్రదించాలని డాక్టర్ హరనాథ్ కడిమి తెలిపారు.




## వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నూతనంగా సాయిబాబు బాధ్యతల స్వీకరణ

వరంగల్ (లోకల్ గైడ్ ) : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోగల వర్ధన్నపేట పోలీస్ స్టేషన్ నూతన ఎస్ హెచ్ ఓ గా శుక్రవారం రోజున ఎన్ సాయిబాబు బాధ్యతలు స్వీకరించారు. ముల్కనూరు ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్న సాయిబాబు సాధారణ బదిలీల్లో భాగంగా వర్ధన్నపేటకు బదిలీపై వచ్చారు. వర్ధన్నపేట ఎస్ హెచ్ ఓ గా విధులు నిర్వహించిన బి చందర్ బదిలీ పై వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో గల టాస్క్ ఫోర్స్ విభాగానికి బదిలీ అయ్యారు.

## ఘనంగా మాజీ ఎంపీపీ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి జన్మదిన వేడుకలు

మనం స్వచ్ఛంద సంస్థ లో అన్నదానం.




నార్కట్ పల్లి, ఆగస్టు 22 .( లోకల్ గైడ్ తెలంగాణ) నార్కట్ పల్లి మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నార్కట్ పల్లి మాజీ ఎంపీపీ టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రేగట్టే మల్లికార్జున రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . నార్కెట్ పల్లి లోని నల్గొండ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్ల పంపిణీ చేశారు. అనంతరం మనం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 357 వ రోజు అన్నదాన



కార్యక్రమం నిర్వహించారు . ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పేదలకు సహాయ, సహకారాలు అందించాలని కోరారు . ఈ కార్యక్రమంలో చెరువుగట్టు మాజీ సర్పంచ్ మల్లిగా బాలకృష్ణ మల్లికార్జున్ రెడ్డి ప్రియమైన శిష్యుడు చిట్యాల రవిచంద్ర ఆధ్వర్యంలో అన్నదానం వందమందికి నిర్వహించారు . ఈ కార్యక్రమంలో పెద్దపల్లి నాగరాజు, ఎస్ కే జానీ, భాషాపాక మల్లేష్ జిట్టా శంకర్, రామలింగం, పెరుమల రవి తదితరులు పాల్గొన్నారు

# హైదరాబాద్ మలక్పేట యశోద హాస్పిటల్ లో అరుదైన శస్త్ర చికిత్స




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. ( లోకల్ గైడ్ తెలంగాణ)అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటిరాలజీ సర్జరీ ద్వారా డ్యూడెనల్ పర్ఫొరేషన్ రోగి ప్రాణాలను కాపాడినట్లు హైదరాబాద్ - మలక్ పేట, యశోదా ఆసుపత్రి వైద్య బృందం వెల్లడించారు. గురువారం నల్లగొండ మనోరమ హొటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.డ్యూడెనల్ పర్ఫొరేషన్ అనేది డ్యూడెనమ్ గోడలో ు కడుపు తరువాత ఉండే చిన్న ప్రేగు మొదటి భాగంలో ు రంధ్రం ఏర్పడినప్పుడు సంభవిస్తుంది అని తెలిపారు . దీని వల్ల ప్రేగులోని పదార్థం కడుపు లోపలి భాగంలోకి లీకై తీవ్రమైన ఇన్ఫెక్షన్ (పెరిటోనిటిస్) వస్తుంది అన్నారు. చాలా సందర్భాల్లో డ్యూడెనల్ పర్ఫొరేషన్ ఆకస్మికంగా తీవ్రమైన కడుపు నొప్పితో వస్తుంది మరియు ఎక్స్రే లేదా సీటీ స్కాన్లో కడుపులో గ్యాస్ కనిపించడం




ద్వారా సులభంగా గుర్తించబడుతుంది అన్నారు. అరుదైన సందర్భాల్లో, ఈ పర్ఫొరేషన్ కాలేయం లేదా ఓమెంటం వంటి చుట్టూ ఉన్న నిర్మాణాల కింద దాగి ఉండవచ్చు. దీని వల్ల గుర్తించడం కష్టమవుతుంది, చికిత్స ఆలస్యమవుతుంది. సకాలంలో గుర్తించి చికిత్స చేయకపోతే, డ్యూడెనల్ పర్ఫొరేషన్ విస్తృతమైన ఇన్ఫెక్షన్, సెప్సిస్, మల్టీ-ఆర్గాన్ ఫెయిల్యూర్ వంటి కారణాలతో మరణానికి దారి తీస్తుంది అన్నారు.

### అత్యాధునిక గ్యాస్ట్రో ఎంటిరాలజీ సర్జరీ ఆశాకిరణం హైదరాబాద్ - మలక్ పేట, యశోద హాస్పిటల్స్

అద్భుతమైన వైద్య పరిజ్ఞానం , శస్త్రచికిత్సా నైపుణ్యంతో, హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వైద్య బృందం ఒక అరుదైన దాగి ఉన్న డ్యూడెనల్ పర్ఫొరేషన్ కేసును విజయవంతంగా గుర్తించి, 22 సంవత్సరాల యువ రోగి ప్రాణాలను కాపాడినట్లు వివరించారు.మర్రిగూడ, తెలంగాణకు చెందిన బుర్రా రంజిత్ అనే రోగి మూడు రోజులుగా కడుపు ఉబ్బరం, జ్వరం, విరేచనాలతో బాధపడుతూ, ఇతర స్థానిక ఆసుపత్రుల్లో అక్యూట్ గ్యాస్ట్రోఎంటరైటిస్, పైలోనెఫ్రైటిస్, పారాలిటిక్ ఐలియస్ అనుమానాలతో చికిత్స పొందుతున్నాడు. శ్వాసలో ఇబ్బంది పెరగడంతో, అతన్ని హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి రిఫర్ చేశారు అని తెలిపారు .పరీక్షలో రోగి అప్రమత్తంగా, ఆరోగ్యకరంగా ఉన్నాడన్నారు . ప్రాణాధార సంకేతాలు: పల్స్ 118 బీట్లు/నిమిషం, బీపీ 100/70 %ఎఎంహ్‌%, శ్వాస రేటు 28 సార్లు/నిమిషం. కడుపు పరీక్షలో అన్ని భాగాల్లోనూ ఉబ్బరం, నొప్పి కనిపించింది. రెండు రోజుల క్రితం చేసిన సీటీ స్కాన్లో స్వల్ప ద్రవం,22 కుడి మూత్రపిండం చుట్టూ వాపు కనిపించినప్పటికీ ఖచ్చితమైన నిర్ధారణ కాలేదు అని తెలిపారు.హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తిరిగి ఐవి , మౌఖిక కాంట్రాస్ట్తో చేసిన సీటీ స్కాన్లో, డ్యూడెనమ్ రెండవ భాగం గోడలో 1%ఇ%1 సెంటీమీటర్ల రంధ్రం, కుడి మూత్రపిండం పైభాగంలో కాంట్రాస్ట్ చేరడం, కుడి వైపు ప్లూరల్ ఎఫ్యూషన్ కనిపించాయి అని వివరించారు.తక్షణమే అత్యవసర లాపరోటమీ చేశారు. ఆపరేషన్లో పర్ఫొరేషన్ కాలేయ మూలమొంచు ఓమెంటం కింద దాగి ఉండి, స్థానిక బిలియరీ పెరిటోనిటిస్‌కు కారణమైంది అన్నారు . శుద్ధి (లావేజ్) చేసిన తరువాత, పెడికిల్డ్ ఓమెంటల్ పాచ్ తో రంధ్రాన్ని మూసి, ఆపరేషన్ తరువాత లీక్ వచ్చే ప్రమాదం ఉన్నందున ఫీడింగ్ జెజునోస్టమీ ఏర్పాటు చేస్తున్నామన్నారు శస్త్రచికిత్స అనంతరం రోగి వేగంగా కోలుకున్నాడు ు మొదటి రోజుకే వెంటిలేటర్ నుంచి బయటపడ్డాడు, రెండవ రోజుకే నడిచాడు, మూడవ రోజు నుండి ఎఫ్ జె ద్వారా ఆహారం మొదలుపెట్టాడు. నాలుగో రోజు డ్రైన్తో డిశ్చార్జ్ అయ్యాడు, వారం తరువాత మౌఖిక ఆహారం ప్రారంభించినట్లు తెలిపారు, మరో రెండు రోజుల తరువాత డ్రైన్ తొలగించబడింది, ఆరు వారాల తరువాత ఎఫ్. జె తొలగించినట్లు వివరించారు."ఈ కేసు సవాలుతో కూడినది అన్నారు , ఎందుకంటే పర్ఫొరేషన్ దాగి ఉండి, సాధారణ రేడియాలజీ లక్షణాలు కనిపించలేదు. సకాలంలో ఇమేజింగ్, ఖచ్చితమైన నిర్ధారణ, సమన్వయపూర్వక శస్త్రచికిత్స రోగి ప్రాణాలను కాపాడటంలో కీలకం అయ్యాయి. రోగి తిరిగి ఆరోగ్యాన్ని పొందినందుకు ఆనందంగా ఉంది" అని హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటిరాలజీ వైద్య నిపుణులు డా. వెంకటేష్ శ్రీపతి, కన్సల్టెంట్ సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, హెపటో పాంక్రియాటో బిలియరీ సర్జన్ తెలిపారు.ఈ కేసు హైదరాబాద్ మలక్పేట్ యశోదా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధునిక సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ సేవలు, క్రిటికల్ కేర్, సమగ్ర పునరావాస వైద్యంలో ఉన్న నిబద్ధతను, అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో కూడా రోగుల ప్రాణాలను నిలబెట్టే అత్యంత నిపుణులైన గ్యాస్ట్రో ఎంటిరాలజీ వైద్య నిపుణుల నమ్మకమైన సేవలకు చక్కటి ఉదాహరణగా నిలుస్తోంది అన్నారు. హైదరాబాద్ మలక్ పేట యశోదా ఆసుపత్రిలో మాత్రమే కాక యశోదా అసుపత్రి అన్ని శాఖల్లోనూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, నిపుణులైన యశోదా వైద్య బృందం ద్వారా అత్యంత క్లిష్టతరమైన జబ్బులు, వ్యాధులకు కూడా చికిత్స జరుగుతోందని మలక్ పేట యశోదా హాస్పిటల్స్ డైరెక్టర్ గోరుకంటి పవన్, యూనిట్ హెడ్ కె.శ్రీనివాసరెడ్డి, జనరల్ మేనేజర్ శ్రీనివాస్ చిదుర తెలిపారు

## కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వల్లనే తెలంగాణలో యూరియా కొరత.

**తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్**



నల్గొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .( లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేయకుండా, కుట్ర చేస్తూ కేవలం 5.32 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేసి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇబ్బందులకు గురి చేయడమే కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తుంగతుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వేముల గోపీనాథ్ విమర్శించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రం నుంచి గెలిచిన బిజెపి పార్టీ ఎంపీలు,ఇద్దరు కేంద్ర మంత్రులు,ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణ రైతులు యూరియా కోసం హరిగోసలు పడుతుంటే మీ కండ్లకు కనబడడం లేదా ..?? అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఆవరణంలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీల ధర్నా,ఆందోళన చేస్తేనే 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణమే సరఫరా చేస్తామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. వెంటనే తెలంగాణకు యూరియా కొరత లేకుండా కేంద్ర ప్రభుత్వం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

## నడ్డివారి గూడానికి డబల్ సి సి రోడ్డు నిర్మాణం చేయాలి.

25న పాదయాత్ర సిపిఎం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్) నల్గొండ పట్టణంలోని 9వ వార్డు నడ్డివారి గూడెం నుండి దేవరకొండ రోడ్డు వరకు డబల్ సిసి రోడ్డు నిర్మాణం చేయాలని కోరుతూ ఆగస్టు 25 సోమవారం నడ్డివారిగూడెం నుండి మున్సిపల్ కార్యాలయం వరకు జరుగు పాదయాత్రలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు శుక్రవారం నడ్డివారిగూడెంలో పాదయాత్ర కరపత్రం ఆవిష్కరణ, ఇంటింటికి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ నల్గొండ పట్టణ పరిధిలో 9వ వార్డు నడ్డివారిగూడెం దళితవాడగా 40 కుటుంబాలతో ఉన్నదని 79 సంవత్సరాల స్వతంత్ర భారతంలో జిల్లా కేంద్ర పట్టణ శివారు ప్రాంతం అయినా అక్కడికి వెళ్లడానికి రోడ్డు లేదని, ప్రమాదాలు జరిగితే 108 కూడా రాలేని దుస్థితి ఉన్నదని అన్నారు. దళితులను ఊరి అవతల వేయబడ్డ వారిలాగా ఉన్నారని వారికి నడ్డివారిగూడెం నుండి మన్నెగూడెం, గంధం వారి గూడెం, అక్కలాయిగూడెం మీదుగా దేవరకొండ రోడ్డు బస్ స్టాప్ వరకు డబల్ సి సి రోడ్డు నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజా సమస్యల అధ్యయన యాత్రలో భాగంగా 9వ వార్డు పర్యటించిన సందర్భంలో అక్కడ ప్రజలకు రోడ్డు లేదని తొమ్మిదో వార్డు పరిధిలో నడ్డివారిగూడెం, మన్నెగూడెం, గంధం వారి గూడెం, లాలయ్యగూడెం, వెంకటరమణ కాలనీ, న్యూ వెంకటరమణ కాలనీ లలో అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయని అన్నారు. గ్రామపంచాయతీలో ఉన్న సందర్భంలో తేలకంటి గూడెం నుండి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు సరఫరా అయ్యేదని మున్సిపాలిటీలో విలీనం అయిన తర్వాత 2019లో అమృత స్కీం ద్వారా పైప్ లైన్లు వేసి వదిలేశారని రక్షిత మంచినీరు లేక ప్రజలు ఫ్లోరైడ్ వాటర్ తాగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్తు లైన్లు సింగల్ ఫేస్ ఉండడం వలన చిన్నపాటి గాలి దుమారానికి కరెంటు పోయి అంధకారంలో ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్లైన్ వేసి గ్రావెలింగ్ చేయకపోవడంతో చిన్నపాటి వర్షానికి రోడ్లన్నీ బురదమయమై ఇండ్ల నుండి బయటికి రాలేని పరిస్థితులు ఉన్నాయని అన్నారు. 9 వ వార్డు నడ్డివారిగూడెం రోడ్డు నిర్మాణం మరియు ఇతర సమస్యల పరిష్కారం కోసం ఆగస్టు 25 సోమవారం జరుగు పాదయాత్రలో ఆయా కాలని ల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అక్కలాయగూడెం నాయకులు బచ్చగోని మల్లేష్ ,మన్నె అశోక్ నడ్డివారిగూడెం గ్రామ ప్రజలు లక్ష్మణ్ యాదగిరి మురళి అశోక్ శంకర్ తదితరులు పాల్గొన్నారు

## ఓయూ జెఏసి ఆధ్వర్యంలో మార్వాడి గో బ్యాక్.

## మండల కేంద్రంలో బంద్ పాటించిన నార్కెట్ పల్లి వ్యాపారస్తులు .




నార్కట్ పల్లి.ఆగస్టు 22 .(లోకల్ గైడ్ తెలంగాణ).ఓయూ జేఏసీ మార్వాడి గో బ్యాక్ బందు పిలుపుమేరకు శుక్రవారం నార్కట్ పల్లి మండల కేంద్రంలో అన్ని రకాల వ్యాపారస్తులు స్వచ్ఛందంగా బందు పాటించడం జరిగింది. ఈ సందర్భంగా ఎలక్ట్రికల్ అసోసియేషన్ అధ్యక్షులు బోడ వెంకన్న మాట్లాడుతూ మన ఊరు మన దుకాణం అనే నినాదంతో నార్కట్ ప ల్లిలో అన్ని రకాల వ్యాపారాలను బందు చేయడం జరిగింది. మార్వాడి వ్యాపారస్తులు నాణ్యతలేని వస్తువులను తెచ్చి తక్కువ రేటుకు ఇక్కడ ప్రజలకు విక్రయిస్తూ స్థానిక వ్యాపారస్తులకు నష్టం వాటిల్లజేస్తురు. కాబట్టి వారిపై చర్య తీసుకోవాలి మార్వాడి గో బ్యాక్ అనే నినాదంతో ముందుకెళ్లాలని బోడ ఎంకన్న అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొప్పు అంజన్ ,కార్యదర్శులు బోయపల్లి శ్రవణ్, పసునూరి శివరాం, మొబైల్ షాప్ అధ్యక్షులు గజ్జల వెంకట్, కిరాణా షాప్ అధ్యక్షుడు పల్లెర్ల నాగరాజు, స్వర్ణకార సంఘం అధ్యక్షులు మహేందర్ శ్రీను, దశరథ, లింగస్వామి ,సంతోష్, సత్యం ,అనుప్ రెడ్డి ,రమేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## అక్రమ అరెస్టులకు విద్యార్థి పరిషత్ భయపడదు.




నార్కట్ పల్లి .ఆగస్టు 22 (లోకల్ గైడ్ తెలంగాణ)ఎబివిపి ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునివ్వకుండానే ముందస్తు అరెస్ట్ చేయడాన్ని మహాత్మా గాంధీ యూనివర్సిటీఏబీవీపీ అధ్యక్షులు హనుమాన్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ...ప్రస్తుతం రాష్ట్రంలో "మార్వాడి గో బ్యాక్" బంద్ కి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నాయకులకు ఏమాత్రం సంబంధం లేకపోయినా,వారిని ముందస్తుగానే అరెస్టు చేయడాన్ని వారు ఖండించారు.ఎబివిపి ఎల్లప్పుడూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం మాత్రమే కృషి చేస్తుందని సంబంధం లేని కార్యక్రమానికి నాయకులను ముందుగానే అరెస్టు చేయడం,వారిపై తప్పుడు ఆరోపణలు మోపడం పూర్తిగా ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వారు అన్నారు.ఇది విద్యార్థి ఉద్యమాల పట్ల ప్రభుత్వం చూపుతున్న అసహనానికి నిదర్శనం.ఈ అక్రమ అరెస్టులకు విద్యార్థి పరిషత్ భయపడదని వారు హెచ్చరించారు.ప్రభుత్వం ఇలాంటి నిరంకుశ చర్యలు కొనసాగిస్తే, విద్యార్థి సమాజం మరింత తీవ్రంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నాయకులు మోహన్,వెంకటేష్,రాజేష్,వెంకటేష్ లను అరెస్ట్ చేశారు.

## బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశానికి సన్నాహకాలు ప్రారంభం

-పరిశీలించిన కుకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

-గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): ఆగస్టు 24వ తేదీ, ఆదివారం మియాపూర్‌లోని నరేన్ గార్డెన్స్‌లో జరగనున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంకు సన్నాహకాలు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ సమావేశానికి మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటి రామారావు అధ్యక్షత వహించనున్నారు. ఈ మేరకు ఏర్పాట్లను సమీక్షించేందుకు శుక్రవారం నరేన్ గార్డెన్స్‌లో పర్యటన చేపట్టారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు, గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రముఖ నాయకులు మాట్లాడుతూ.. ఈ సమావేశం ద్వారా కార్యకర్తలలో కొత్త ఉత్సాహం నింపబడుతుందని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఇది ఒక వేదిక కానుందని తెలిపారు. పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రుద్రారం శ్రీ సిద్ధి వినాయక ఆలయంలో నవరాత్రి ఉత్సవాలు

-పాల్గొనాలని ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులకు

-ఆహ్వాన పత్రిక అందజేసిన ఆలయ ఈవో లావణ్య



పఠాన్ చేరు, లోకల్ గైడ్ (ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని రుద్రారం గ్రామంలో ప్రతీ ఏటా భక్తిశ్రద్ధలతో నిర్వహించే శ్రీ సిద్ధి వినాయక ఆలయ నవరాత్రి ఉత్సవాలు ఈసారి మరింత వైభవంగా జరగనున్నాయి. గ్రామంలోని భక్తుల సహకారంతో ఆలయ కమిటీ ఇప్పటికే విస్తృత సన్నాహాలు ప్రారంభించింది. ఈ సందర్భంగా ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ సి.అంజి రెడ్డి సతీసమేతంగా ఆహ్వానిస్తూ టెంపుల్ ఈవో లావణ్య, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, అర్చనలు, హోమాలు, అలంకరణలు నిర్వహించనున్నారు. అదనంగా భక్తుల ఆధ్యాత్మిక ఆనందానికి సాంస్కృతిక కార్యక్రమాలు, హరితహారం, అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. రుద్రారం గ్రామంలోని ప్రజలతో పాటు సమీప ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి కటాక్షాన్ని పొందాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆహ్వానా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## మియాపూర్ లో తీవ్ర విషాదం

## -ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు ఆత్మహత్య



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ లో తీవ్రవిషాదం చోటుచేసుకుంది. ఒకే కుటుంబానికి చెందిన ఐదుగురు అనుమానాస్ప దంగా మృతి, ఐదుగురు ఒకే కుటుంబానికి చెందిన వారు మృతి చెందారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. గురువారం ఉదయం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. హుటాహుటిన ఘటనా స్థలానికి వెళ్లిన పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. స్పాట్ ను పరిశీలించిన అనంతరం పోలీసులు ఆత్మహత్యగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతులంగా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడంతో స్థానికంగా విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## బీజేపీ ఎమ్మెల్సీ డాక్టర్ అంజి రెడ్డి హౌస్ అరెస్ట్

-హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వంని

-తీవ్ర విమర్శలు చేసిన ఎమ్మెల్సీ అంజిరెడ్డి దంపతులు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి నివాసంలో ఉమ్మడి మెదక్, నిజాంబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజి రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ చేపట్టిన కార్యక్రమాల నేపథ్యంలో నిర్బంధం జరగడం గమనార్హం. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హిందూ వ్యతిరేక చర్యలకు పాల్పడుతోంది. హిందువుల భావాలను అవమాన పరుస్తూ, విశ్వాసాన్ని దెబ్బతీసే విధానాలను అమలు చేస్తోంది. ఇలాంటి పరిస్థితులలో మేము గళమెత్తగానే, ప్రభుత్వ యంత్రాంగాన్ని వాడుకుని ప్రతిపక్ష నేతలను అణచివేయడమే పనిగా పెట్టుకుంది. ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధం అని మండిపడ్డారు. రామచంద్రపురంలోని తన స్వగృహంలో అక్రమంగా హౌస్ అరెస్ట్ చేసినందుకు ఆయన నిరసన వ్యక్తం చేశారు. "ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి నిరసన తెలిపే హక్కు ఉంది. కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం నిర్బంధాలు, అరెస్టులు, హౌస్ అరెస్టుల ద్వారా ప్రతిపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోంది. ఇది దురదృష్టకరం" అని అన్నారు. అలాగే ప్రజల మద్దతు లేకపోవడం వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి భయపెట్టే పద్ధతులకు దిగుతోంది, నిజానికి ప్రజల సమస్యలు పరిష్కరించాల్సిన చోట, హిందూ భావజాలాన్ని కించపరచడంలో నిమగ్నమై ఉంది. దీన్ని బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని ఆయన స్పష్టం చేశారు. హౌస్ అరెస్ట్ నేపథ్యంలో బీజేపీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సంఘటితమై పోలీసుల చర్యలను నిరసించారు. జిల్లాలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## లింగంపల్లి డ్రైనేజ్ కాలువలో పడి మహిళ మృతి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): లింగంపల్లి పాత గ్రామానికి చెందిన మహిళ డ్రైనేజ్ కాలువలో పడి మృతిచెందిన ఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం..మృతురాలు తుర్పటి యాదమ్మ (45) జీహెచ్ఎంసీ కార్మికురాలు, ఆగస్టు 20వ తేదీ రాత్రి 10.30 గంటల సమయంలో నాగులమ్మ గుడి సమీపంలో కూరగాయల మార్కెట్ వెనుక ఉన్న డ్రైనేజ్ కాలువలో పడి మృతి చెందింది. మృతురాలు మద్యపానం అలవాటు కలిగి ఉండేదని, సహజవిసర్జన కోసం వెళ్లిన సమయంలో మత్తులో జారి కాలువలో పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై మృతురాలి కుమారుడు తుర్పటి కుమార్ (26) పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తల్లి మృతికి ఎవరిపైనా అనుమానం లేదని ఆయన తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## ఆగస్టు 27 నుండి గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయం

-వినాయక చవితి బ్రహ్మోత్సవాలు-బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను

ఆవిష్కరించిన-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని ఆగస్టు 27వ తేదీ నుండి సెప్టెంబర్ ఆరవ తేదీ వరకు రుద్రారం గ్రామ పరిధిలోని గణేష్ గడ్డ సిద్ధి వినాయక దేవాలయంలో వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పఠాన్ చేరులోని ఎమ్మెల్యే నివాసంలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి సంవత్సరం వినాయక చవితి పర్వదినం పురస్కరించుకుని ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వంటశాలతో పాటు రాజగోపురం నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. వినాయక చవితి సందర్భంగా ఆగస్టు 27 బుధవారం మహాగణపతికి ప్రత్యేక పూజలతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమై.. సెప్టెంబర్ ఆరవ తేదీన జాతర, లడ్డు వేలం పాట, రథోత్సవంతో ముగుస్తాయని తెలిపారు. భక్తులందరూ పెద్ద సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, మాజీ సర్పంచులు సుధీర్ రెడ్డి, వెంకన్న, అర్చకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సమతనగర్ కాలనీ పార్కులో బోర్ ను ప్రారంభించిన

-కార్పొరేటర్ నర్నె శ్రీనివాస్ రావు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని సమతనగర్ కాలనీ పార్కులో నీటి అవసరాల కోసం బోర్ ను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..హైదర్‌నగర్ డివిజన్‌లో చెరువులు, పార్కులు అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. పార్కులు ప్రజల ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, పిల్లలు, పెద్దలు ముఖ్యంగా మహిళలు ప్రతిరోజూ అరగంట నడక అలవాటు చేసుకోవాలని సూచించారు. కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలు రాకుండా ఆదర్శవంతమైన వాతావరణం కల్పించడమే తన లక్ష్యమని అన్నారు అభివృద్ధి పనులలో నాణ్యతకు ఎలాంటి రాజీ పడనని, జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే తమ కర్తవ్యమని కార్పొరేటర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్ పెక్టర్ మహదేవ్, పార్కు వాకర్స్, కాలనీ అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్ మండలం గొల్లగూడెం గ్రామంలో 20 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన.

గొల్లగూడెం గ్రామంలోనూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం..కడపర్తి గ్రామంలో 12 లక్షల వ్యయం తో నిర్మిస్తున్న అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన.నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.






నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్)..రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఊరూరా పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ మండలం గొల్లగూడెం గ్రామంలో రూ.20.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం పనులకు శంకుస్థాపన , నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ లను ప్రారంభోత్సవం,నకిరేకల్ మండలం కడపర్తి గ్రామాంలో రూ. 12. 00 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంగన్వాడీ భవనం నిర్మాణం పనులకు నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగులవంచ వెంకటేశ్వర్లు, అధికారులు, మండల మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ

## నాగర్‌కర్నూల్ జిల్లా పనులు



నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక రంగ అభివృద్ధి దిశగా పెద్ద నిర్ణయం తీసుకుంది. నాగర్‌కర్నూల్ జిల్లాలోని సోమశిల, నల్లమల్ల, అమరగిరి ఐలాండ్, ఈగలపెంటా ప్రాంతాల్లో వెల్‌నెస్ స్పిరిచువల్ రిట్రీట్ ప్రాజెక్ట్ కు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ మొత్తం వ్యయం రూ. 6810 లక్షలు (రూ. 68.10 కోట్లు)గా అంచనా వేయబడింది.ముఖ్యమైన పనులు అంచనా వ్యయం1.ఈగలపెంటా అరైవల్ జోన్ ప్రోమెనేడ్ రూ. 836 లక్షలు (రూ. 8.36 కోట్లు)ప్రోమెనేడ్ అభివృద్ధి, పార్కింగ్ ఏరియా, వర్షపు షెల్టర్లు, డ్రైవర్ వెయిటింగ్ ఏరియా, టాయిలెట్లు, నీటి సరఫరా, శానిటరీ డ్రైనేజ్ పనులు, ఎలక్ట్రికల్ పనులు, ల్యాండ్‌స్కేప్, ఫుడ్ కియోస్కులు, గాల్ఫ్ కార్టులు, బయో-డైజెస్టర్, ఇన్ఫర్మేషన్ కియోస్క్, సిగ్నేజ్.2. ఈగలపెంటా రివర్ క్రూయిజ్ నోడ్ రూ. 769 లక్షలు (రూ. 7.69 కోట్లు) రూఫ్‌టాప్ కేఫే, వ్యూయింగ్ డెక్, నీటి సరఫరాశానిటరీ, ఎలక్ట్రికల్ పనులు, ల్యాండ్‌స్కేప్ పనులు.3.సోమశిల వివిపీ ఘాట్ రూ. 160 లక్షలు (రూ. 1.60 కోట్లు)బోటింగ్ పాయింట్ కోసం త్రెంచింగ్ పనులు.4.చెంచు మ్యూజియం రూ. 360 లక్షలు (రూ. 3.60 కోట్లు)పునరుద్ధరణ సివిల్ పనులు, నీటి సరఫరా, శానిటరీ ఎలక్ట్రికల్ సదుపాయాలు.5.అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ రూ. 4584 లక్షలు (రూ. 45.84 కోట్లు)యోగా డెక్, పావిలియన్, స్పా ఏరియా, కాటేజీలు, సిబ్బంది వసతి, స్విమ్మింగ్ పూల్, ఇండోర్ అవుట్‌డోర్ యాక్టివిటీస్, వ్యూయింగ్ డెక్, స్టోర్ రూమ్, జెట్టీ, ధ్యానాలయం, గార్డెనింగ్, , నీటి పారుదల ఎలక్ట్రికల్ పనులు.ఈ ప్రాజెక్టులు పూర్తి అయితే నాగర్‌కర్నూల్ జిల్లా అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా ఎదిగి, వెల్‌నెస్, స్పిరిచువల్ రిట్రీట్స్, ఎకో-టూరిజం కేంద్రంగా ఆకర్షణీయంగా మారనుంది.



## బురాన్ పల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని అన్ని విధాల అభివృద్ధి చేస్తా

తెలంగాణ శాసన సభపతి,

నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్:శుక్రవారం వికారాబాద్ మండలంలోని బురాన్ పల్లి లో పల్లెల్లో పనుల జాతర - 2025 లోభాగంగావివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు.20 లక్షల వ్యయంతో చేపట్టే బురాన్ పల్లి గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన,పిడబ్ల్యుడి రోడ్డు నుండి బురాన్ పల్లి వరకు 63 లక్షలతో చేపట్టిన నూతన బిటి రోడ్డుకు, బురాన్ పల్లి నుండి ధన్నారం వరకు 63 లక్షలతో నూతనంగా చేపట్టిన బిటి రోడ్డులకు సభాపతి ప్రారంభోత్సవం గావించారు.ఈ సందర్భంగా సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకు వెళుతుందన్నారు. ఇంకా ప్రజలకు ఇచ్చిన హామీలు అయిన మహాలక్ష్మి పథకం కింద ఇంటి యజమానికి 2500 ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మికి ఇవ్వాల్సిన తులం బంగారం త్వరలోనే చెల్లించనున్నట్లు ఆయన అన్నారు. గత ప్రభుత్వం 6 వేల కోట్ల అప్పు చేసిందని, వీటికి 6500 కోట్ల వడ్డీ చెల్లిస్తూనే ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వము ఇంటికి ఒక ఉద్యోగం, పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, ఉండడానికి ఇల్లు ఇవ్వలేక పోయిందని, ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇండ్లు,రేషన్ కార్డులతో పాటు చౌకధర దుకాణాల ద్వారా ద్వారా సన్న బియ్యాన్ని సరఫరా చేయడంతో పాటుగా పెన్షన్లను కూడా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రద్దు చేసిన అసైన్మెంట్ కమిటీని పునరుద్ధరించి భూములు లేని పేదలకు భూములు ఇచ్చే దిశగా చర్యలు తీసుకోనున్నట్లు స్పీకర్ తెలిపారు.పంట పొలాలకు వెళ్లే దారులకు రోడ్లు వేసేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారికి స్పీకర్ సూచించారు. గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని తహసిల్దార్ కు స్పీకర్ సూచించారు.మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళా సంఘాలను ప్రోత్సహించడం జరుగుతుందని అదేవిధంగా డ్వాక్రా సంఘాలకు మిత్తి లేని రుణాలను ఒక్కో సంఘానికి 10 లక్షల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి సంక్షేమ పథకం మహిళల పేరున ఉండాలని ఉద్దేశంతో ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.ఇందులో భాగంగా ఉపాధి హామీ కింద ఉద్యానవన మొక్కలు నాటేందుకు ప్రొసీడింగ్ కాపీలను స్పీకర్ చేతుల మీదగా అందజేశారు. ఈ కార్యక్రమాల్లో డి ఆర్ డి ఓ శ్రీనివాస్, తహసీల్దార్ లక్ష్మి నారాయణ, ఎంపిడిఓ వినయ్ కుమార్, పంచాయత్ రాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్,ఆర్టిఏ సభ్యులు జాఫర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మనోహర్ గౌడ్, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.'



## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి.
- నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం.
- పట్టణ సీఐ జి.సంతోష్ కుమార్ హెచ్చరిక.



లోకల్ గైడ్/ తాండూర్:ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సంబంధిత వ్యక్తులపైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తాండూర్ పట్టణ సీఐ సంతోష్ కుమార్ హెచ్చరించారు.గురువారం ఆయా గ్రామాలకు చెందిన పలువూరు మద్యం సేవించి వాహనాలు నడపడంతో జైలు శిక్షతోపాటు జరిమానా విధించినట్లు తెలిపారు.ఈ నేపథ్యంలో ఐఏఎస్,అసిస్టెంట్ కలెక్టర్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వారు.... పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామానికి చెందిన గొర్ల స్టాలిన్( 37) మద్యం సేవించి వాహనం నడిపినందుకు మూడు రోజుల జైలు శిక్ష,రూ.3 వేల జరిమానా విధించారు. అదేవిధంగా ఎలిమకన్నె గ్రామానికి చెందిన నడిమింటి శ్రీనివాస్( 30 ) కు రెండు రోజుల జైలు శిక్ష రూ.3 వేల జరమానా విధించినట్లు స్పష్టం చేశారు. ఈ క్రమంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన మరో 78 మందికి రూ. 1,43,000/- జరిమానా విధించినట్లు వెల్లడించారు.ఈ మేరకు,ఎవరైనా మద్యం సేవించి వాహనాలు నడిపిన, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించని వారిపైన చట్టరీత్య కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది హెచ్చరించారు.

## కెపిహెచ్ పి లో ఘనంగా మెగాస్టార్ చిరంజీవి జన్మదిన వేడుకలు

-కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి..బండి రమేష్



కూకట్ పల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మెగాస్టార్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని ఆయన అభిమానులు కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. స్వయంకృషితో తనదైన నటనతో సినీ రంగంలో పద్మ విభూషణ్ స్థాయికి ఎదిగిన నిత్య కృషివరుడు చిరంజీవి. ప్రజారాజ్యం పార్టీ ఆవిర్భావంలో నాకు శేరిలింగంపల్లి ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చారు. యువతలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడంలో చిరంజీవి ముందుంటారు. అలాగే తన ట్రస్ట్ ద్వారా రక్తదానం, నేత్రదానం చేసి సమాజానికి విశేష సేవ చేస్తున్నారు. ఆయన యువతకు ఆదర్శప్రాయుడు" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బచ్చు రాజు, గాలి బాలాజీ, లక్ష్మయ్య, పట్లోళ్ల నాగిరెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కొప్పిశెట్టి దినేష్, గంధం రాజు, నరసింహారావు, ఫణి కుమార్, బచ్చు మళ్ళీ, పిఆర్ నాయుడు, శివ చౌదరి, కామినేని వాసు, శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు.

## సొసైటీ కార్యాలయం వద్ద స్థానిక రైతులతో బీఆర్ఎస్ పార్టీ ధర్నా

మండల రైతులకు బీఆర్ఎస్ పార్టీ చర్ల కమిటీ అండగా ఉంటుంది




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :చర్ల మండలం సత్యనారాయణపురం, చర్ల సొసైటీలలో రైతులకు సాగుకు సరిపడ యూరియా ఇవ్వకుండా రైతులను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చర్ల బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్ ల అధ్వర్యంలో శుక్రవారం సత్యనారాయణపురం సొసైటీ కార్యాలయం వద్ద స్థానిక రైతులతో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ దొడ్డి తాతరావు మాట్లాడుతూ రైతుసోదరులకు అమలుకాని హామీలు ఇచ్చి గద్దెనెక్కి, నేడు రైతులకు కనీసం ఎరువులు కూడా అందించకుండా, కనీసం ముందుచూపు లేకుండా యూరియా నిల్వలు పెట్టకుండా, రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న ఈ కాంగ్రెస్ పార్టీ పూటకో ప్రకటనలతో రైతులను తీవ్ర గందరగోళంలోకి నెట్టడమే పనిగా పెట్టుకున్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూరియా కొరతే లేదంటూ యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడిన వారు రైతులే కాదని, వ్యవసాయ శాఖ మంత్రి అంటున్నారు. ఇకనైనా రైతులను మభ్యపెట్టే మాటలు మానుకొని రైతులకు తక్షణమే యూరియా సరిపడ పంపిణీ చేయాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సోయం రాజారావు, మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య, పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్, సూర్యనారాయణ రాజు, దినసరపు భాస్కర్ రెడ్డి, పంజా రాజు, తడికల బుల్లెబ్బాయి, నియోజకవర్గ యూత్ నాయకులు కాకి అనిల్, మహిళా ఉపాధ్యక్షురాలు కుప్పాల సౌజన్య ఎస్సీ సెల్ అధ్యక్షులు కుంభతిని రాము, బీసీ సెల్ అధ్యక్షులు గోరెంట్ల వెంకటేశ్వరరావు, ఎస్టీ సెల్ కార్యదర్శి కారం కన్నారావు, యూత్ అధ్యక్ష కార్యదర్శులు ఆంబోజి సతీష్, కుప్పాల నిరంజన్, కట్టం కన్నారావు, సాదిక్ గాదంశెట్టి కిషోర్, ఎడ్ల రామదాస్, కోటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 130 వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రజాస్వామ్యాన్ని బలహీనం

బీ ఎస్ పీ పార్టీ భద్రాచలం

అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల : లోకల్ గైడ్ :కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన 130 రాజ్యాంగ సవరణ బిల్లు ప్రజాస్వామ్యానికి పెనుముప్పుగా మారే ప్రమాదం ఉందని, బహుజన్ సమాజ్ పార్టీ ఈ రాజ్యాంగ సవరణ బిల్లును సమర్థించడం లేదని, బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు కొండా చరణ్ పత్రికా ప్రకటనలో తెలిపారు. నేరం నిరూపణ కాకుండానే శిక్ష అమలు జరపాలని ఆలోచన సరైంది కాదని, నేర నిరూపణకు ఎటువంటి అవకాశం ఇవ్వకుండా చేయడం సరైనది కాదని అన్నారు. పాలక ప్రభుత్వాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ఈ బిల్లుని వాడుకునే అవకాశం దుర్వినియోగపరిచే అవకాశం ఎక్కువగా ఉందని ప్రజల విశ్వసిస్తున్నారని అన్నారు. కాబట్టి దేశ ప్రజాస్వామ్యం భారత రాజ్యాంగం ప్రయోజనాల రీత్యా ప్రభుత్వం దీనిని పునర్‌పరిశీలించాలని కోరారు

## ఈ నెల28న నాడు
## నాగర్ కర్నూలు లో ఉచిత కంటి ఆపరేషన్ శిబిరం..



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:జిల్లా వైద్య ఆరోగ్యశాఖ,జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 28న గురువారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొట్ర బాలాజీ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనంలోని గది నెంబర్ 102లో కంటి శిబిరం ఉదయం 9నుండి 11గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి,అందులో అవసరమైన వారికి, క్యాటరాక్టు పొర గల వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు. రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లు తెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంట తెచ్చుకోవాలని తెలిపారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు అయన జిరాక్స్ కాపీ, ఫోన్ నెంబర్ ని తమ వెంట తెచ్చుకోవాలని తెలిపారు వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

## బిజెపి రాష్ట్ర పార్టీ ప్రజా సమస్యలపై పిలిపిస్తే అరెస్టుల- అమ్రాబాద్ బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:అమ్రాబాద్ మండలంలో భారతీయ జనతా పార్టీ నాయకులను అక్రమంగా తెల్లవారుజామున 4 గంటలకు పోలీసులు అరెస్టు చేయడం జరిగింది ఈ అరెస్టుకు నిరసిస్తూ అమ్రాబాద్ బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సేవ్ తెలంగాణ అసెంబ్లీ ముట్టడికి బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు హైదరాబాద్ కు వెళుతున్నారని తెలుసుకొని అరెస్టు చేయడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో ఈ వర్షాకాలంలో చిన్న గ్రామాల నుండి పెద్ద పట్టణాల వరకు డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు లాగా నీరు నిండి రోడ్డుపై పొంగి పొర్లుతున్నాయి రోడ్లు తెలంగాణ వ్యాప్తంగా గుంతల మయంగా మారి వాహనదారులకు పాదాచారులకు నానా ఇబ్బందులు పడుతున్నారు ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయి ఎంతోమంది ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు కానీ ఇక్కడ ఉన్నటువంటి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వము మరియు అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు ప్రజా హక్కులను దుర్వినియోగం చేయడం ప్రజల అవసరాలు అభివృద్ధిపై స్పష్టమైన అవగాహన లేకపోవడం సరైన ప్రణాళిక లేకపోవడం నిధులను విడుదల చేయకపోవడం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయి అని అయన మండి పడ్డారు పాతబడిన డ్రైనేజీ వ్యవస్థను ఆధునికరించకపోవడం వల్ల మురుగునీరు రోడ్ల పైన ఇళ్ల దగ్గర నిలిచిపోయి ప్రజలు అనారోగ్య సమస్యలకు గురి అవుతున్నారు నిలిచిన నీటిలో దోమలు చేరి ప్రజల కు నానా రకాల వ్యాధుల కు దారితీస్తుంది కావున ఇప్పుడైనా ప్రభుత్వము అధికారులు కలిసి డ్రైనేజీ వ్యవస్థను నాలా వ్యవస్థను గుంతల మయం అయినటువంటి రోడ్లను వెంటనే పూర్తి చేసి ప్రజల బాగోగులను తెలుసుకొని సమస్యను పరిష్కరించాలి కానీ పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న బిజెపి నాయకులను అరెస్టులు చేసినంతమాత్రాన ప్రజలు చూస్తూ ఊరుకోరని రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు అధికార పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగిశెట్టి నాగరాజు నోముల చంద్రయ్య గౌడ్ జబ్బు కృష్ణ యాదవ్ గారు నోముల రాజు గౌడ్ భోగరాజు శంకర్ ఉప్పల పరమేష్ గారు నోముల శంకర్ గౌడ్ కంచర్ల అజయ్ టేకులపల్లి మల్లేష్ యాదవ్ తదితరులను అరెస్టు చేయడం జరిగింది

## పాలకుల అధికారుల నిర్లక్ష్యం దారి లేని స్కూలు సిపిఎం మండల కార్యదర్శి పొదిల రామయ్య




నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :చోద్యం చూస్తున్న అధికారులు పట్టించుకోని పాలకులు బురద గుంటలో నిల బడి నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులునాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై జూనియర్ కళాశాల పక్కన ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిస్థితి ముందు చూస్తే బురద వెనక చూస్తే గొయ్యిలాగా తయారైందని సిపిఎం మండల కార్యదర్శి పొదిల రామయ్య ఆరోపించారు ఈరోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఉన్నత పాఠశాల ముందు దారి లేక అవస్థలు పడుతున్న విద్యార్థులు సమస్య పరిష్కరించాలని బురదలో నిలబడి నిరసన వ్యక్తం చేయడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రధాన రోడ్డుపై ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని ఆయన అన్నారు పేరుకు ప్రభుత్వ పాఠశాల కానీ పాఠశాలలోకి వెళ్లాలంటే విద్యార్థులు పడుతున్న అవస్థలు వర్ణాతీతం అని ఆయన అన్నారు.. గత వారం రోజుల నుంచి కురిసిన భారీ వర్షాలకు కనీసం విద్యార్థులు స్కూల్ లోకి వెళ్లాలంటే మార్గం లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు స్కూలుకు రాకుండా వచ్చిన పిల్లలు మూత్రాలు పోసే కాంపౌండ్ గోడ అంచు నుంచి వెళుతూ విద్యార్థులు పడుతున్న గోస చెప్ప లేనిది అని ఆయన అన్నారు అధికారులు ఉపాధ్యాయులు మాత్రం స్కూల్లోకి ఏదో ఒక విధంగా వాహనాల మీద వెళ్తున్న విద్యార్థులు మాత్రం బురదలోకి దిగి వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందని ఆయన అన్నారు.. ప్రధానమైన జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిస్థితి ఈ విధంగా ఉంటే గ్రామీణ ప్రాంతాలలో విద్యార్థులు పాఠశాలకు ఏ విధంగా వెళ్తున్నారని ఆయన అన్నారు నిత్యం అధికారులు జిల్లా కేంద్రంలో ఉంటున్న పాఠశాల విద్యాశాఖ అధికారి డీఈవో కనీసం పాఠశాల వైపు కన్నెత్తి చూడకపోవడం శోషనీయమని ఆయన అన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి ఒకసారి స్కూలు ఆవరణ పరిశీలిస్తే ఎంత దుర్గంధమైన వాసన ఎంత బురద ఉందో ఒక్కసారి కళ్ళకు కనిపిస్తుందని ఆయన అన్నారు.. కానీ ఇవేమీ కళ్ళకు కనిపించని అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు.. జిల్లా కేంద్రంలో ప్రధానంగా కలెక్టర్ ఎస్పీ ఎమ్మెల్యే ఎమ్మెల్సీ ఆర్డీవో తాసిల్దార్ తదితర ఉన్నత అధికారులు ఉన్న ఒక ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిస్థితి ఈ విధంగా ఉంది అంటే విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణ ఏ విధంగా ఉందో ఒక్కసారి అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి స్కూల్లోకి వెళ్లడానికి కనీసం మొరం లేక సన్న కంకర కొట్టించి విద్యార్థులు స్కూల్ లోకి వెళ్లడానికి మార్గం దారి చూపించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు లేదంటే డీఈఓ కార్యాలయం ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సురేష్ నాయకులు సుభాష్ శివ సుధాకర్ మురళి ప్రేమ్ మహేష్ కుమార్ శివకుమార్ వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు

## లక్సట్టిపేట్ మండలం పలు గ్రామాలలలో
## పశులపాక భూమి పూజ కార్యక్రమం




లోకల్ గైడ్ :మంచిర్యాల జిల్లా : లక్షటిపేట్ మండలం లో ఎల్లరం తిమ్మాపురం,బలరావుపేట్, వెంకటరావుపేట గ్రామలల్లో పశువుల పాక భూమి పూజ మరియు పశువుల పాకలను ప్రారంబోత్సవ కార్యక్రమలు చెప్పట్టి లబ్దిదారులు కు చెక్కులు ఇవ్వడం జరిగింది అదేవిదంగా జెండా వెంకటపూర్ లో అంగన్వాడీ పాఠశాల కు భూమి పూజ నిర్వహించడం జరిగింది పోత పల్లి పాఠశాల ప్రహరీ గోడ ప్రారంభించిడం జరిగింది ఈ కార్యక్రమం లో మంచిర్యాల జిల్లా మెంబర్ అంకతి శ్రీనివాస్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆరిఫ్ స్థానిక ఎంపీడీఓ సరోజ గారు వారికి సబందిత అధికారులు మరియు పార్టీ అధ్యక్షులు పింగలి రమేష్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నలిమెల రాజు జిల్లా నాయకులు ముత్తే సుధాకర్ పార్టీ ఉప అధ్యక్షులు కందుల మోహన్ ఎల్తాపు రాము చిన్నయ్య ఆయా గ్రామల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# పంచాయతీ భవన నిర్మాణపు పనులకు శంకుస్థాపన



గద్వాల, లోకల్ గైడ్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర 2025 కార్యక్రమంలో భాగంగా గద్వాల మండలం, జిల్లెడ బండ తండాలో గ్రామ పంచాయతీ భవన నిర్మాణపు పనులకు జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, శాసన సభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కలసి శంకుస్థాపన చేశారు. శుక్రవారం పనుల జాతర-2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద గత సంవత్సరం 13 కోట్ల రూపాయలతో గద్వాల నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం వందరోజుల పని దినాలు కల్పించి కొత్త పనులను చేపట్టనున్నట్లు తెలియజేశారు. గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపాధి కోసం వలసలు వెళ్లకుండా జాతీయ ఉపాధి హామీ పథకం క్రింద పని కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామంలో 900 మంది ఉన్నారని, గ్రామానికి అవసరమైన సిసి రోడ్లు, మరుగుదొడ్లు, గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడి కేంద్రాలు, గ్రామానికి అవసరమైన ఇతర మౌలిక వసతులను కల్పించడం జరుగు తుందన్నారు. 20 లక్షల రూపాయలతో గ్రామంలో కొత్తగా గ్రామ పంచాయతీ భవనాలు శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని అన్నారు. ఇట్టి భవనాన్ని వచ్చే మార్చ్ మాసంతం వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలలో మురికి కాలువలు, ఇంకుడు గుంతలు నిర్మించి మురికి నీరు నిలవకుండా చర్యలు చేపట్టడం జరుగు తుందన్నారు. గ్రామాలలో పారిశుధ్యం పనులు చేపట్టి దోమలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. పనుల జాతరలో భాగంగా జిల్లాలో ఈ సంవత్సరం కొత్తగా 2 వేల కోట్లతో పనులను చేపట్టడం జరుగు తుందన్నారు. ఇందుకు గాను ఇప్పటికే మూడు వేల పనులను గుర్తించడం జరిగిందని, ఈ పనులన్నింటిని మార్చి మా సొంతం వరకు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రజలు తమకు పని కావాలంటే సంబంధిత కార్యదర్శిని సంప్రదించాలని. ఉపాధి హామీ పథకం కింద రోజుకు 300 చొప్పున వంద రోజుల పని దినాలను కల్పించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారికి కొత్తగా రేషన్ కార్డులు అందించడం జరుగుతుందని, ఎవరు కూడా ఉపాధి కోసం వలసలు వెళ్ళవద్దని కోరారు. గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామాలలో అన్ని సదుపాయాలు కల్పించి అభివృద్ధి పరచుకోవడం జరుగుతుందన్నారు. అన్ని గ్రామాలలో అవసరమైన సిసి రోడ్లు, మురికి కాలువలు, ఇందిరమ్మ ఇండ్లు తదితర మౌలిక సదుపాయాలు కల్పించడం జరుగు తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు బస్సులలో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. ఈ సంవత్సరం జాతీయ ఉపాధి హామీ పథకం కింద గ్రామాలకు కొత్తగా సిసి రోడ్లు, భూగర్భ జలాలు పెంపొందించే విధంగా ఇంకుడు గుంతలు, అన్ని గ్రామాలకు అవసరమైన పంట పొలాలకు బాటలు, మురుగు కాలువలకు నిర్మించడం జరుగు తుందన్నారు. ఒక ఇంకుడు గుంతకు 7000 రూపాయలు అందించడం తెలియజేశారు. గ్రామంలో కొత్తగా రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని, ఇంకా రేషన్ కార్డులో అందనివారు దరహస్తు చేసుకుంటారు కొత్త కార్డులు మంజూరు చేస్తామన్నారు. త్వరలోనే గ్రామానికి రేషన్ డీలర్ ను నియమించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, శాసనసభ్యులు కలిసి వర్షాకాలంలో మంచి సేవలు అందించిన పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించారు. గ్రామంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకున్న లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామపంచాయతీ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఎంపీడీవో ఉమాదేవి, పంచాయతీరాజ్ డిఈ కబీర్ దాస్, ఏఈ బషీర్, గ్రామ కార్యదర్శి కవిత, మహిళా సంఘం అధ్యక్షురాలు జ్యోతి, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో త్వరలో హెలీ టూరిజం

హెలీ టూరిజం కాన్సెప్ట్ దిశగా తొలి అడుగు

హైదరాబాద్ - సోమశిల - శ్రీశైలం మధ్య సేవలు ప్రతిపాదనలు రూపొందిస్తున్నాం: పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

సోమశిల, నల్లమల, అమరగిరి ఐలాండ్, ఈగలపెంట ప్రాంతాల్లో వెల్‌నెస్ స్పిరిచువల్ రిట్రీట్ ప్రాజెక్ట్ కు మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన

రూ.68.10 కోట్ల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు




నాగర్ కర్నూల్ జిల్లాలోకల్ గైడ్ :త్వరలోనే తెలంగాణలో హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేయనున్నట్లు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. పర్యాటకులను విశేషంగా ఆకర్షించే విధంగా హెలీ టూరిజం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. గగనతలంలో కొద్దిసేపు విహరింపజేసి పర్యాటకులకు అహ్లాదాన్ని, అనుభూతిని కల్పించేందుకు హెలీ టూరిజం నిర్వహించాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సంస్థ సహకారంతో హైదరాబాద్‌నుంచి సోమశిల అక్కడి నుంచి శ్రీశైలం మీదుగా హైదరాబాద్ కు హెలి టూరిజం నిర్వహణకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. దీని వల్ల మన పర్యాటక రంగం కూడా కొత్తమలుపు తిరుగుతుందని, దీనికి సంబంధించిన వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని ప్రకటించారు.రూ. 68.10 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సోమశిల వెల్‌నెస్, స్పిరిచ్యువల్ రిట్రీట్ నల్లమల ప్రాజెక్టు అభివృద్ధి పనులకు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం శ్రీకారం చుట్టారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో అమరగిరిలో రూ. 45.84 కోట్ల వ్యయంతో అమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ నిర్మాణ పనులు, రూ. 1.60 కోట్లతో సోమశిల విఐపీ ఘాట్ %-% బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులకు మంత్రి జూపల్లి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ%ొ% పర్యాటక ఆతిథ్యానికి తెలంగాణ అత్యంత ప్రాధాన్యత ఇస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక పర్యాటక ప్రాజెక్ట్ లు చేపడుతోంది. టూరిజం అభివృద్ధికి తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ గత పదేండ్లలో టూరిజం నిర్లక్ష్యానికి గురైంది. స్వదేశీ, విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.విదేశీ పర్యాటకుల సంఖ్యను పెంచేందుకు మౌలిక వసతుల కల్పనతో పాటు విస్తృత ప్రచారం నిర్వహిస్తాం. తద్వారా ఉద్యోగ కల్పనతోపాటు ఆయా ప్రాంతాల్లో మౌలిక వసతులు మెరుగవుతాయి. వాటర్ స్పోర్ట్స్, అడ్వెంచర్ టూరిజానికి పెద్దపీట వేస్తాం. అమరగిరి ఐలాండ్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసుకోవడం సంతోషంగా ఉంది. ఏడాది లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. నీటి ప్రవాహం తగిన, పర్యాటకులను ఐలాండ్ తీసుకువచ్చేలా ఫ్లోటింగ్ జెట్టి ఏర్పాటు చేస్తున్నాం. కొత్త పర్యాటక ప్రాజెక్ట్ ల అభివృద్ధి వల్ల పర్యాటకుల సందర్శన మరింత పెరగనుంది. నల్లమల్ల అడవుల మధ్యలో కృష్ణా నది ఒడ్డున ఉన్న సోమశిల, అమరగిరి అందాలను చూసేందుకు పర్యాటకులు పెద్ద సంఖ్యలో వస్తారు. టూరిజం ప్రాజెక్టుల అభివృద్ధి వల్ల రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమశిల- సిద్దేశ్వరం ఐకానిక్ బ్రిడ్జి నిర్మాణం పూర్తైతే దూరాభారం తగ్గడంతో పాటు పర్యాటకుల సంఖ్య పెరుగుతుంది. పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యాటక అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, తెలంగాణలో పర్యాటకంలో అగ్ర స్థానంలో నిలబెట్టడానికి కృషి చేస్తున్నారని అన్నారు. నల్లమల సర్క్యూట్ అభివృద్ధితో ఈ ప్రాంతం పర్యాటక హబ్ గా మారుతుందని చెప్పారు. పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు. ఏమేమి పనులు చేపట్టనున్నారంటేఅమరగిరి ఐలాండ్ వెల్‌నెస్ రిట్రీట్ రూ. 45.84 కోట్లుయోగా డెక్, పావిలియన్, స్పా ఏరియా, కాటేజీలు, సిబ్బంది వసతి, స్విమ్మింగ్ పూల్, ఇండోర్ అవుట్‌డోర్ యాక్టివిటీస్, వ్యూయింగ్ డెక్, స్టోర్ రూమ్, జెట్టీ, ధ్యానాలయం, గార్డెనింగ్, నీటి పారుదల ఎలక్ట్రికల్ పనులు.సోమశిల విఐపీ ఘాట్ రూ. 1.60 కోట్లు బోటింగ్ పాయింట్ కోసం ట్రెంచింగ్ పనులు పై పనులు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు



# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహించుకోవాలి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్ ): గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవన సమావేశ మందిరంలో గణేష్ చతుర్థి ఉత్సవాల ఏర్పాట్ల పై డిసిపిలు, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, గణేష్ ఉత్సవ సమితి ప్రతినిధులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ తో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 27న వినాయకచవితి ఉత్సవాలు ప్రారంభమై సెప్టెంబర్ 6న నిమజ్జనం చేయన్నునందున, వినాయక మండపాలు ఏర్పాటు చేసే భక్తులు, నిర్వాహకులు భక్తి శ్రద్దలతో జరుపుకోవాలని కోరారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి మండపాల నిర్వాహకులు తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. జిల్లాలో గణేష్ నిమజ్జనం నిర్వహించేందుకు 44 చెరువులను గుర్తించినట్లు తెలిపారు. గణేష్ శోభాయాత్ర నిర్వహించే దారిలో గుంతలు పడిన రహదారులు, ప్యాచ్ వర్క్ పనులు, గణేష్ నిమజ్జనం నిర్వహించే ప్రదేశాల వద్ద క్రెన్లు, బారికేడింగ్, వేదిక ఏర్పాట్లు మున్సిపల్, ఆర్ అండ్ బి శాఖ అధికారులు కలసి చేపట్టాలని స్పష్టం చేశారు. అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ప్రణాళిక రూపొందించుకొని సమన్వయముతో పని చేయాలన్నారు. ప్రధానంగా విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు , సమస్యలు ఎక్కువగా ఉన్నచోట భారీ బందోబస్తు కల్పించాలని పోలీసు అధికారులకు సూచించారు. అదేవిధంగా సమస్యాత్మక ప్రాంతాల్లో సిసి కెమెరాలు ఏర్పాట్లు చేయాలన్నారు. అవసరమున్న చోట భారీ కేడింగ్ లు, మెడికల్, సానిటేషన్, కంట్రోలింగ్ రూం తదితర ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నంబరింగ్ ఇచ్చిన మండపాల దగ్గర పరిశుభ్రత పాటించాలని, మండపాల దగ్గర ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, ఫాగింగ్, సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. విద్యుత్ కు సంబంధించి ఫోల్స్ అవసరమున్నచోట ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. విగ్రహాలకు తాకే లోహ్యంగింగ్ వైర్స్ ని పైకి (ఎత్తుకి ) సరి చేయాలని సూచించారు. విగ్రహాలు ఊరేగింపు సమయంలో వాహనాల్లో ఎటువంటి యాంత్రిక సమస్యలు తలెత్తకుండా ముందుగానే చూసుకోవాలని, నిమజ్జనం సమయంలో వేలాడే తీగలు, వంగి ఉన్న చెట్లు, తదితర వాటిని తొలిగించాలని తెలిపారు. చెరువుల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేసి ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. చెరువుల వద్ద వైద్య శిబిరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ అధికారులు, పోలీసు అధికారులు సమన్వయంతో పనిచేయాలి సూచించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి శశిధర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పని చేసేలా, నిమజ్జనం సమయంలో చెరువుల వద్ద అవసరమైన క్రేన్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండ విద్యుత్ సరఫరా చేయాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ ఏర్పాట్లు చేపట్టేలా అధికారులకు సూచనలు చేయాలని కలెక్టర్ ని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి, ఎల్బీనగర్ డిసిపి ప్రవీణ్ కుమార్, శంషాబాద్ అడిషనల్ డిసిపి కె. రామ్ కుమార్, మాదాపూర్ అడిషనల్ డిసిపి సాయిరామ్, ఆర్డీఓలు అనంత రెడ్డి, చంద్రకళ, సరిత, జగదీశ్వర్ రెడ్డి, మున్సిపల్ కమిషనరులు, పోలీస్ అధికారులు, ఆర్ అండ్ బి అధికారులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కుక్కలు లేని కుక్కల అనిమల్ కేర్ సెంటర్

## బా. జా. ప పట్టణ అధ్యక్షులు చెవ్వ ప్రమోద్ కుమార్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:నాగర్ కర్నూల్ జిల్లా చెందాయిపల్లి శివారులోప్రభుత్వం ఎనిమల్ కేర్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగింది. .కానీ ఇక్కడ ఎలాంటి వసతులు ఏర్పాటు చేయలేదు.. 60 లక్షల రూపాయలతో ఎనిమల్ కేర్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగింది.కాని ఇక్కడ ఎలాంటి కుక్కలు లేవు ఈ సెంటర్ లో కనీసం వైద్యులు కానీ స్టాఫ్ కాని ఎవ్వరు లేదు. . హైదరాబాదులో కుక్కల కరవడం వల్ల చిన్నారి చనిపోవడం జరిగింది, బాడీ బిల్డర్ కూడా కుక్కలు కరవడం వలన రేబిస్ వ్యాధి వచ్చి ఎంతో నరకయాతన అనుభవించి చనిపోవడం జరిగింది.అని ఎన్నో ప్రదేశాల్లో ఎంతో మంది కుక్క కాటు కు గురి అయి చనిపోవడం జరిగిందని ప్రభుత్వం ప్రజల కు అవసరం లేని ఎన్నో చేస్తుంది కానీ ప్రజల కు ఉపయోగపడే విదంగా చర్యలు తీసుకోవాలని అయన అన్నారు ఎంతోమంది కుక్కల దాడి వల్ల చనిపోవడం జరిగిందిఇలాంటి సంఘటన లు ఎన్ని జరిగిన .పేరుకు మాత్రమే ఎనిమల్ కేర్ సెంటర్. వుంది కానీ ఇక్కడ ఒక్క కుక్క కూడా లేదు. ఈ ఎనిమల్ కేర్ సెంటర్లో వైద్యుల తో పాటు సిబ్బందిని ఏర్పాటు చేసి వాటికి పునరుత్పత్తి లేకుండా వ్యాక్సిన్ వేసి, మరియు యాంటీరేబిస్ ఇంజక్షన్ఇచ్చి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అయన అన్నారు ఎనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు సటిలైజేషన్. , స్పెయింగ్, క్యాస్ట్రేషన్ కుక్కలకు చేయించాలని కూడా అయన డిమాండ్ చేశారు . జిల్లా హాస్పిటల్ లో కుక్క కాటు కు సంబంధించిన వ్యాక్సిన్ కానీ రేబిస్ ఇంజక్షన్ కానీ అందుబాటులో ఉంచాలని అయన డిమాండ్ చేశారు మున్సిపల్ శాఖకు, వెటర్నరీ డిపార్ట్మెంట్ లకు విపరీతమైన నిర్లక్ష్యం ఉందని దాని మూలంగా నే ఇలా జరిగింది అని అన్నారు డిస్టిక్ వెటర్నల్ డిపార్ట్మెంట్ ఆఫీసర్ ,మరియు మున్సిపల్ కమిషనర్ వీటి పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని .ఇది కేవలం చిన్న సమస్యగా భావించవద్దని అయన సూచించారుఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ , జనరల్ సెక్రటరీలు, వారధిశీను, కొండకింది జగదీశ్వర్ రెడ్డి, తాడూరు మండల ప్రెసిడెంట్ చీలాసుదర్శన్, రూరల్ జెనరల్ సెక్రెటరీ గోపాల బాల మల్లయ్య, మండల సెక్రెటరీ రాచూరి బాలరాజు నాగనూల్ బూత అధ్యక్షుడు పరుశరాములు, ప్రసాదాచారి తదితరులు పాల్గొనడం జరిగింది

# బిఆర్ఎస్ యువనాయకుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో చింతకుంటపల్లి గ్రామ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణి

ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్




కేశంపేటలోకల్ గైడ్ :కేశంపేట మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామం లో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సామజిక సేవకుడుబి అర్ ఎస్ యువ నాయకులు పోచమోని రమేష్ యాదవ్ తమ గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను 20 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందించారు.గ్రామ స్పెషల్ ఆఫీసర్ కేశంపేట మండలం చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామ యువత, గ్రామ పెద్దలు ప్రోత్సహం అందించి గ్రామం లో 1వ తరగతి నుడి 5వ తరగతి వరకు గ్రామ పాఠశాలలో విద్యార్థుల ని చేర్పించండి, ఇక్కడ మంచి అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారాని తెలిపారు. వారు మంచి విద్య ను అందిస్తున్నారని అన్నారు. కావున గ్రామ పాఠశాల విద్యార్థులకు యువకులు రమేష్ యాదవ్ లాంటి వారు ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందిచలని మరియు విద్యార్థుల కు బ్యాగ్స్ అందించినందుకు యువ నాయకులు రమేష్ యాదవ్ కు అభినందనలు తెలియచేసారు.ఈ కార్యక్రమం లో గ్రామ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, యువ నాయకులు పోచమోని రమేష్ యాదవ్, పాఠశాల ఉపాధ్యాయులు సుచరిత, షహీన్, గ్రామ సెక్రటరీ మురళి మరియు గ్రామ పెద్దలు కొండల్ రెడ్డి, యాదయ్య, రమేష్, మల్లేష్, గురుప్రసాద్, వెంకటయ్య, శ్రీకాంత్, రవి, రాజేందర్, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి,వీరేష్, మైబెల్లి, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# గణేష్ ఉత్సవాలకు అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి.....

జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే



లోకల్ గైడ్ శేరిలింగంపల్లి : ఇ నెలలో జరగనున్న గణేష్ ఉత్సవాలతో పాటు నిమజ్జనానికి అత్యంత పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ముందస్తు పటిష్ట ప్రణాళికలతో ముందుకు సాగాలని ఎటువంటి పొరపాట్లు అసౌకర్యాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో గణేష్ ఉత్సవ కమిటీ వారితో మరియు జోనల్ కి సంబంధించిన అధికారులతో మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ సహా పలు విభాగాలకు చెందిన అధికారులతో కలిసి గణేష్ ప్రిపరేడెన్స్ మీటింగ్ నిర్వహించి మల్కం చెరువు, గోపి చెరువు, నల్లగండ్ల చెరువు, రాయసముద్రం చెరువు, సాకి చెరువు, గంగారం చెరువు, గౌతమ్ బేబీ పాండ్, కడియం కుంట, దుర్గం చెరువుతోపాటు ప్రధాన ,అంతర్గత రహదారులను శుభ్రపరచాలని ఆయా విభాగాల నడుమ ఎటువంటి సమన్వయ లోపం లేకుండా ఉత్సవాలకు ఏర్పాట్లు చేయాలని, ప్రధానంగా పారిశుధ్య నిర్వహణను అత్యంత పకడ్బందీగా చేపట్టాలన్నారు. వినాయక ప్రతిమల నిమజ్జనానికి బేబీ పాండ్లకు సిద్ధం చేయాలని, వాటిల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ముందస్తుగా తొలగించి సంసిద్ధం చేయాలని



సూచించారు. శోభాయాత్రలు జరిగే ప్రాంతాలలో రహదారులను యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేపట్టాలని, పాండ్ల వద్ద విద్యుత్ దీపాలు, సానిటేషన్ సహా అనుబంధ అన్ని ఏర్పాట్లు చేపట్టాలన్నారు. చెరువుల పరిరక్షణకు సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేయాలని, డెంగ్యూ కేసులు గుర్తించ బడిన ప్రాంతాలలో నివారణ చర్యలు చేపట్టాలని ఎంటమాలజీ విభాగాన్ని ఆదేశించారు. సీఎస్ఆర్ కింద పచ్చదనం, పార్కుల నిర్వహణకు చర్యలు వేగవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీలు, ఇంజినీరింగ్, పారిశుద్ధ్యం , పట్టణ ప్రణాళిక, ఎంటమాలజీ విభాగాలతో పాటు ఆయా విభాగాల అధికారులు గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ మరియు మెంబర్లు ఉన్నారు.

# వర్ధన్నపేట లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

- పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ (లోకల్ గైడ్ ) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర - 2025 కార్యక్రమంలో భాగంగా వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల పరిధి లోని దివిటిపల్లి గ్రామంలో శుక్రవారం రోజున మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+ూ%) నిధులు 12.30 లక్షల రూపాయలతో మంజూరైన నూతన అంగనవాడి భవన నిర్మాణానికి, కడారి గూడెం గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కోసం సుమారు 20 లక్షల రూపాయలకు నిధులతో జిల్లా కలెక్టర్ సత్య శారద దేవితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే , విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా దివిటిపల్లి గ్రామానికి అంగన్వాడి భవనం మంజూరు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ భవనం మంజూరు కృషి చేసిన ఎమ్మెల్యే నాగరాజుకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం పనుల జాతరలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (%వీ+చీ=జు+ూ%) ఉపాధి హామీ కూలీల



లబ్ధిదారులకు పశువుల కొట్టం, మామిడి తోట పెంపకం కోసం మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు , జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి. తదనంతరం వన మహోత్సవంలో భాగంగా స్కూల్ ఆవరణలో చెట్లలను నాటిన ఎమ్మెల్యే నాగరాజు , జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పనుల జాతరలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులలో భాగంగా దివిటిపల్లి గ్రామానికి సుమారు 15 లక్షల రూపాయల తో అంగన్వాడి భవనానికి శంకుస్థాపన చేసి పశువుల కొట్టం, మామిడి తోట పెంచకం కోసం ఉపాధి హామీలకు మంజూరు పత్రాలను అందజేశామన్నారు. ప్రైవేట్ స్కూల్లకు ధీటుగా అంగన్వాడి స్కూల్ లను అందుబాటులోకి తీసుకొని వచ్చి పిల్లలు వస్తువులు, రంగులు గుర్తుకు పట్టే విధంగా శిక్షణ అలాగే ఊర్లో పిల్లలను అంగన్వాడిలో వదలి వారి పనులకు వెళ్తారు. కాబట్టి అంగన్వాడి వర్కర్ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు. ఈ నూతన్ అంగన్వాడి భవన నిర్మాణానికి మనమే నిర్మాణం చేసుకుందాం అన్నారు. గ్రామస్తులు ఎవరు పిల్లలను ప్రైవేట్ స్కూల్ లకు పంపద్దనీ ప్రభుత్వ స్కూల్లో అని రకాల మౌలిక సదుపాయాలు కల్పిస్తూ ప్రైవేట్ స్కూల్ల ధీటుగా ప్రభుత్వ స్కూల్లను తీర్చిదిద్దుతు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తున్నారన్నారు. అలాగే మన వర్ధన్నపేట నియోజకవర్గం గత పాలకుల నిర్లక్ష్యంతో చాలా వెనకడిపోయింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 18 నెలల కాలంలో విద్యార్థుల కోసం 200 కోట్ల రూపాయలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ తీసుకొని రావడం జరిగింది. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ గ్రామానికి 12 ఇందిరమ్మ ఇళ్లలను కేటాయించడం జరిగింది అన్నారు. అందులో సుమారు ఇప్పటికి 9 ఇండ్లు నిర్మాణ పూర్తి చేసుకుని విధంగా ఉన్నాయిన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గానికి 3500 ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించగా నాది దళిత నియోజకవర్గం నాకు ఇంకో 1500 ఇండ్ల కేటాయించమని సీఎం రేవంత్ రెడ్డిని, మంత్రి పొంగులేటి రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. రాష్ట్ర లో బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఒక్కటై కాంగ్రెస్ ప్రభుత్వం పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నాయని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రాష్ట్రానికి కష్టాలు వచ్చాయన్నట్లు సృష్టిస్తున్నారని ఇలాంటి వారిని అడ్డుకోవాలని అన్నారు.నిన్న మీడియా సమావేశంలో కేంద్రమంత్రి బండి సంజయ్ మాట్లాడుతూ మేము సరైన అంచనాలు చెయ్యలేక పోయాం మాదే తప్పిదం అని ఒప్పుకోవడం జరిగిందని,రాష్ట్రానికి రావాల్సిన కోటా రెండు రోజుల్లో రానుందని తెలిపారు.రైతులు ఎవ్వరు అధైర్య పడొద్దని అన్నారు.రాష్ట్రాన్ని దోసుకున్నోళ్లు,రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన గత పాలకులు రాబందుల వాలే ఇక్కడిక్కడే తిరుగుతూ మోసపూరిత మాటలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేసే సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తూ తిరుగుతున్నాడాని ఎద్దేవ చేశారు.యూరియా బదులుగా నానో యూరియా లిక్విడ్ డ్రోన్ తో స్పేర్ చేసే విధంగా వ్యవసాయ శాఖ రైతులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలకు ప్రజలు మళ్లీ కర్రు కాల్చి వాత పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఎన్నికలలో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిడబ్ల్యు ఓ రాజమణి, పంచాయితీ ఈఈ ఇజ్జగిరి, వర్ధన్నపేట ఎంపీడీవో వెంకటరమణ, వర్ధన్నపేట ఏఎంసీ ఛైర్మన్ నరకుడు వెంకటయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిడి రాజిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, మండల మహిళ అధ్యక్షురాలు మార్పట్ల అరుణ - సాయికుమార్, మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు మరియు అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ఉస్మానియా విశ్వావిధ్యలయం నుండి డాక్టరేట్ పట్టా అందుకున్న కేశంపేట గురుకుల పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు సుజాత




కేశంపేటలోకల్ గైడ్ :ఇస్రో ఛైర్మన్ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న గురుకుల తెలుగు అధ్యాపకురాలు డా. సుజాతఉస్మానియా విశ్వ విద్యాలయం 84వ స్నాతకోత్సవంలో ఇస్రో ఛైర్మెన్ డాక్టర్ జి. నారాయణ్ చేతుల మీదుగా మంగళవారం గురుకుల కేశంపేట కళాశాల తెలుగు అధ్యాపకురాలు సుజాత పట్టా అందుకున్నారు.'మహబూబ్ నగర్ జిల్లా జానపద సాహిత్యం - స్త్రీల గేయాలు పరిశీలన అనే అంశంపై పరిశోధన డా.కె చంద్రశేఖర్ రావు పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు.ప్రతిభకు పేదరికం అడ్డు రాదని, కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సుజాత నిరూపించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ రావడంతో తల్లిదండ్రులు, బంధుమిత్రులు, సహధ్యాపకులు. కళాశాల ప్రిన్సిపాల్ అభినందనలు తెలిపారు.

# రోడ్డు ఆక్రమణలు కూల్చివేత




లోకల్ గైడ్, గండిపేట్ : నార్సింగి మున్సిపాలిటీ కమీషనర్ టీ కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని గిరిగిరి గడ్డ ప్రాంతంలో రోడ్డును ఆక్రమించుకొని కొందరు షాపులు నడిపిస్తున్నారు,స్థానికుల పిర్యాదుల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారి మణి నిహారిక ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు మధ్య జేసీబీల సహాయం తో రోడ్డు ఆక్రమించిన షాప్లను కూల్చి నెల మట్టం చేశారు, దీంతో అక్కడ ఉద్రిత వాతావరణం నెలకొనగా పోలీస్లు అదుపు చేశారు. రోడ్డు ఆక్రమించిన 14 దుకాణాలు,గుడిసెలు కూల్చినట్లు టీపీవో మణి నిహారిక తెలిపారు




# సైబర్ నేరగాళ్ల మోసంలో కోల్పోయిన రూపాయలను తిరిగి పొందిన కొసిరెడ్డి కృష్ణ రెడ్డి



కేశంపేటలోకల్ గైడ్ :కేశంపేట మండలం బోదునంపల్లి గ్రామానికి చెందిన కోసిరెడ్డి కృష్ణారెడ్డి (74) అనే వ్యక్తి సైబర్ మోసానికి గురయ్యాడు.2025 జనవరి 23వ తేదీ ఉదయం అరంగర్ నుండి నిడుదవెళ్ళి వెళ్తున్న బస్సులో ప్రయాణం చేస్తుండగా, అతని ఫోన్ కింద పడిపోయింది. ఆ తరువాత గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్పే ద్వారా ఆయన బ్యాంకు ఖాతా నుండి రూ.1,45,000/- ను మోసం చేశారు.ఈ విషయమై కృష్ణారెడ్డి కేశంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అలాగే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్లైన్లో కూడా సమాచారమిచ్చారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, కోర్టు ఆదేశాల మేరకు బ్యాంకు ద్వారా బాధితుని ఖాతాలోకి రూ.87,000/- తిరిగి జమ చేయించారు.తన డబ్బులో కొంత మొత్తం తిరిగి రావడంతో కృష్ణారెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కేశంపేట సీఐ నరహరి, ఎస్సై రాజకుమార్ మాట్లాడుతూ.. "సైబర్ నేరం జరిగిన వెంటనే దగ్గరలోని పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేయాలి. అలాగే వెంటనే 1930 నంబర్కు కాల్ చేయడం ద్వారా డబ్బును రక్షించుకోవచ్చు" అని ప్రజలకు సూచించారు. గ్రామస్తులు పోలీసు అధికారులను అభినందిస్తున్నారు.

# ముందస్తు అరెస్టుల తో ఉద్యమాన్ని ఆపలేరు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్



మిడ్జిల్ ఆగస్టు 22 (లోకల్ గైడ్): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తూ ప్రశ్నిస్తున్న భారతీయ జనతా పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడం వల్ల ఉద్యమాన్ని ఆపలేరని జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ అన్నారు శుక్రవారం స్థానిక పోలీసులు ఆయనను ముందస్తుగా అరెస్టు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ చలో సెక్రటేరియట్ కు బిజెపిరాష్ట్ర పార్టీ పిలుపునివ్వడం జరిగిందని ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ఉద్యమాలు చేస్తున్నటువంటి ప్రతిపక్ష పార్టీలనాయకులను ముందస్తు అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు ఎన్నికల సమయంలో అమలు చేయలేని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటికీ హామీలను అమలు చేయడం లేదని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వనికి స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని అయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చినా హామీలను నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ పాలమూరు జిల్లా శాఖ డిమాండ్ చేస్తుందని అయన అన్నారు

# ప్రభుత్వ పథకాలను అందిపుచ్చుకొండి ఉపాధి హామీ పనుల జాతరలో మండల స్పెషల్ ఆఫీసర్ - అడిషనల్ డిఆర్డిఏ




రాజాపూర్ ఆగస్టు 22:(లోకల్ గైడ్):తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖలో శుక్రవారం నుంచి పనుల జాతర మొదలవుతుందని మంత్రి సీతక్క తెలిపారు. పనుల జాతర పోస్టర్ను ఆమె ఆవిష్కరించారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా రాజాపూర్ మండలంలో 24 గ్రామపంచాయతీలో 23.16 లక్షల పనులను శుక్రవారం ప్రారంభించారు. గుండ్ల పొట్లపల్లి గ్రామపంచాయతీలో మండల స్పెషల్ ఆఫీసర్ రోహిణి పశువుల షెడ్డు నిర్మాణ పనులకు లబ్ధిదారునికి పని ప్రారంభ లేఖ అందించి మార్కింగ్ ఇచ్చారు. రాజాపూర్ మండల కేంద్రంలో అడిషనల్ డిఆర్డిఓ ముషెహిదా పశువుల షెడ్డు నిర్మాణ పనులకులబ్ధిదారునికి పని ప్రారంభ లేఖ అందించి మార్కింగ్ ఇచ్చారు. ప్రభుత్వ స్కూళ్లలో టాయిలెట్లు, కమ్యూనిటీ సోక్ పిడ్స్, పశువుల కొట్టాలు, నర్సరీల పెంపకం తదితర పనులు చేపిట్టినట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో, ఎపిఓ, ఆయా క్లస్టర్ల టెక్నికల్ అసిస్టెంట్లు, పనుల జాతరకు కేటాయించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకమైన పాలన కోసమే సమాచార హక్కు చట్టం

## - సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ శ్రీనివాస్ రావు



గద్వాల, లోకల్ గైడ్ :పాలనలో పారదర్శకత కోసమే 2005లో సమాచార హక్కు చట్టాన్ని తెచ్చారని, ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సిటిజన్ చార్ట్ ను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఇన్ఫర్మేషన్ యాక్ట్ కమిషనర్ పి.వి. శ్రీనివాస్ రావు అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమాచార హక్కు చట్టంపై రాష్ట్ర సమాచార కమిషనర్ ఆధ్వర్యంలో పీఐవో, అపిలెట్ అధికారులకు చట్టం పట్ల నిర్వహించిన అవగాహన సదస్సులో సమాచార కమిషనర్లు దేశాల భూపాల్, శ్రీమతి. వైష్ణవి మేర్ల, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ , ఎస్పీ శ్రీనివాస్ రావులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం కమిషనర్ పీవీ. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం పౌరులకు పారదర్శకత, బాధ్యతాయుత పరిపాలన అందించడంలో కీలకమైన సాధనమని తెలిపారు. ఆర్టీఐ దరఖాస్తులు, ఫిర్యాదులు తక్కువ అందిన జిల్లాల్లో జోగులాంబ గద్వాల జిల్లా ఒకటన్నారు. పీఐవో అధికారులు ప్రజలకు సమయానికి, పూర్తి సమాచారాన్ని అందించాలని సూచించారు. ఆర్టీఐ దరఖాస్తుల పరిష్కారం ఆలస్యం కాకుండా, చట్టంలో ఉన్న సమయపరిమితిలోపల సమాధానమివ్వాలని ఆదేశించారు. గత మూడు సంవత్సరాల నుండి 17వేల ఆర్టీఐ కేసులో పెండింగ్లో ఉన్నాయని, వీటిని త్వరితగతిన పరిష్క రించేందుకు జిల్లాల పర్యటనలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు ఎనిమిది జిల్లాల్లో పర్యటించి కేసులను అక్కడికక్కడే పరిష్క రించేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. పారదర్శకమైన పాలన కోసం చట్టం ఉపయోగపడాలని, ప్రజలు చట్టాన్ని దుర్వినియోగం చేయకుండా సదుద్దేశంతో వినియో గించుకోవాలన్నారు. అధికారులు చట్టం పట్ల భయం విడనాడి నిర్భయంగా యాక్ట్ ప్రకారం అడిగిన సమాచారాన్ని నిర్ణీత సమయంలో అందజేయాలని, చట్టం అమలులో దేశంలో ప్రపంచ స్థాయి 8వ స్థానంలో ఉన్నదని, రాబోయే రోజులలో నెంబర్ వన్ గా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఆర్టిఐ చట్టాన్ని సక్రమంగా అమలు చేస్తే అవినీతి తగ్గిపోతుందని, ప్రజల్లో ప్రభుత్వంపై నమ్మకం పెరుగుతుందని అన్నారు. అన్ని శాఖల అధికారులు 4-1బి, సిటిజన్ చార్టర్ ను పక్కాగా అమలు చేస్తే సమస్యలు తగ్గుతాయి అన్నారు. ప్రభుత్వ శాఖలు పారదర్శకత, జవాబు దారీతనంతో పనిచేయాలని, జిల్లాస్థాయిలో ప్రతి మూడు నెలలకు ఒకసారి అధికారులకు చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ మాట్లాడుతూ, యాక్ట్ లో 31 సెక్షన్లు ఉన్నాయని, సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్క అధికారి అవగాహన పెంచుకోవాలన్నారు. చట్టాన్ని పక్కాగా అమలు చేసేందుకు మే నెలలో కొత్త కమిషనర్లను నియమించడం జరిగిందన్నారు. జిల్లాలో గత సంవత్సరం నుండి ఆపరిష్కృతంగా ఉన్న ఆర్టీఐ అప్పీల్ కేసులను కలెక్టరేట్లో కమిషన్ ప్రత్యేకంగా పరిష్కారానికి చర్యలు చేపట్టిందన్నారు. జిల్లాలోని అందరూ పీఐవో అధికారులు యాక్ట్ నిబంధనల ప్రకారం సమాచార హక్కు చట్టం కింద అడిగిన సమాచారాన్ని అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్లు దేశాల భూపాల్, శ్రీమతి వైష్ణవి మేర్ల అధికారులకు ఆర్టీఐ యాక్ట్ పై దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. అనంతరం స.హ. చట్టంపై సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం కమిషనర్లను శాలువ, మెమొంటోలతో కలెక్టర్, ఎస్పి లు సత్కరించారు. సమావేశ అనంతరం పెండింగ్ లో ఉన్న ఆర్టీఐ దరఖాస్తులపై విచారణ నిర్వహించారు. సంబంధిత పీఐవో అధికారులు, దరఖాస్తుదారుల నుండి వివరాలు స్వీకరించి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, ఆర్డిఓ అలివేలు, వివిధ శాఖల పిఐఓ లు, అప్పీలెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అరెస్టులతో నిరసనలు ఆపలేరు ప్రజల కోసం మా ఉద్యమాలు ఆగదు

భారతీయ జనతా పార్టీ

రంగారెడ్డి జిల్లా సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి



లోకల్ గైడ్ కేశంపేట: హైదరాబాదులో అకాల వర్షాలు వినాయక చవితి సమీపిస్తున్న నేపథ్యంలో ప్రజల భద్రత ఎంతో ముఖ్యమని రంగారెడ్డి జిల్లా బిజెపి సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. క్రిందకు వేలాడే కరెంటు వైర్లు చెట్ల కొమ్మలు డ్రైనేజీలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయి. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన సంఘటనలు ప్రాణనష్టానికి బాధ్యత వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ప్రజల కోసం నిరంతరం మా పోరాటాలు ఆగవు మీ అరెస్టులు మమ్మల్ని ఆపలేవు మహానగర విషమ పరిస్థితులనుండి ప్రజలను కాపాడి వినాయక చవితి సంబరాలు ఘనంగా జరిగేటు చూసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మున్నూరు యుగంధర్, మల్లేష్, మహేష్ మరియు కార్యకర్త నాయకులను కార్యకర్తలను అరెస్ట్ చేశారు.

## మిడ్జిల్ లో బంద్ విజయవంతం



మిడ్జిల్ ఆగస్టు 22(లోకల్ గైడ్):తెలంగాణ ఓయూ జేఏసీ గో బ్యాక్ మార్వాడి అనే నినాదంతో శుక్రవారం మిడ్జిల్ మండల కేంద్రంలో వ్యాపారస్తులు దుకాణాలను బంద్ చేసి



కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఈ సందర్భంగా మిడ్జిల్ వ్యాపార సంఘం గౌరవాధ్యక్షులు బాల్ రెడ్డి, అధ్యక్షులు గంజి కృష్ణ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళులు అర్పించారు అనంతరం తాసిల్దార్ యూపీ రాజు కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో ఎల్మా శెట్టి శ్రీనివాసులు, బాస బాల నారాయణ, రాజేష్, భీమ్ రాజ్, వెంకట్ రెడ్డి, మామిడి మాడ శ్రీనివాసులు, పురుషోత్తం, ఎండి జహీర్, ఎండి జాంగిర్, శేఖర్, వెంకటేష్, మిడిదొడ్డి విజయ్ కుమార్, గంజి శేఖర్, శ్రీధర్, శంకర్, నరసింహ, రవి, తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధి చెందడమే నా ధ్యేయం



గట్టు, లోకల్ గైడ్ :గద్వాల నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నానని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహనరెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావుతో కలిసి పల్లె జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు. రైతు వేదికలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు, కొత్త రేషన్ కార్డులు, తదితర కార్యక్రమాలు మండలంలో ముమ్మరంగా కొనసాగు తున్నాయన్నారు. యూరియా కొరత త్వరలో తీర్చే విధంగా చర్యలు చేపట్టమని తెలిపారు. అనంతరం గంగిమాన్ దొడ్డి గ్రామం చేరుకొని నూతన గ్రామ పంచాయితీ భవనం నిర్మానానికి భూమిపూజ చేశారు. కార్యక్రమంలో నాయకులు బండారి భాస్కర్, జంబు రామనగౌడ్, విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.



## గుండ్లగడ్డ కిష్టబావి గణపతి ఆలయం వద్ద గుంజపూజ



జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి):- జనగామ పట్టణంలో గుండ్లగడ్డ కృష్ణభావి వద్ద ఉన్న గణపతి ఆలయం కమిటీ ఆధ్వర్యంలో నవరాత్రుల మహోత్సవం వానికి అయ్యగారు కృష్ణమాచార్యులు గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి పూలమాలలతో దీప ధూప నైవేద్యాలతో అలంకరించిన తర్వాత గుంజపూజ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణపతి కార్యకర్తలు మాట్లాడుతూ గత 38 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరుగుతున్నది అని తెలిపారు. ఆలయ కార్యకర్తలు గజేనేని త్రియంబకేష్, ఆకుల నరేష్, చేల్లోజు నవీన్ కుమార్, విరాట్ శేషు, దుబాయ్ శీను. గట్టు దామోదర్, ప్రవీణ్ కుమార్, శివ కుమార్.దుప్పటి సోమయ్య,కట్కూరి శ్రీనివాస్, శంకర్ ప్రసాద్.బాబురావు, సత్తయ్య, గోగీకర్ శివాజీ , గోగికల్ బాలాజీ, మిట్టు తదితరులు పాల్గొన్నారు,

## పాలకుర్తి నియోజకవర్గంలో అభివృద్ధి జాతర కొనసాగింపు



పాలకుర్తి (లోకల్ గైడ్)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న "పనుల జాతర" కార్యక్రమంలో భాగంగా పాలకుర్తి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి శుక్రవారం వల్మిడి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని, వల్మిడి గ్రామం నుండి తీగారం గ్రామం వరకు సుమారు రూ. 2 కోట్లు 80 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న బిటి రోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి అయితే రెండు గ్రామాల ప్రజలకు రాకపోకలు సౌకర్యవంతంగా మారుతాయని, రవాణా సమస్యలు తొలగిపోతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో, రూ. 25 లక్షల వ్యయంతో నిర్మించిన స్త్రీ శక్తి మహిళా భవనాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ మహిళల శక్తివంతమైన భాగస్వామ్యం సమాజ అభివృద్ధికి కీలకమని, మహిళా భవనం ద్వారా స్వయం సహాయక సంఘాలు మరియు మహిళా అభివృద్ధి కార్యక్రమాలు మరింత బలోపేతం అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## కొడకండ్ల మండలంలో అభివృద్ధి పనుల జాతర అంగన్వాడీ భవనాలు, బిటి రోడ్డు ప్రారంభోత్సవం



కొడకండ్ల (లోకల్ గైడ్)పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి మొదట ఏడునుతుల గ్రామంలో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యే పనితీరును మెచ్చి, వారి నాయకత్వం పట్ల విశ్వాసం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పుకొని పార్టీలో చేరారు.తరువాత ఎమ్మెల్యే కొడకండ్ల మండలం రామవరం గ్రామంలో రూ. 12 లక్షల వ్యయంతో నిర్మించబడనున్న మరో అంగన్వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. అంగన్వాడీ భవనాల ద్వారా చిన్నారుల విద్య, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణ మరింత మెరుగుపడుతుందని ఆమె తెలిపారు.అనంతరం: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కొడకండ్ల మండలంలోని మైదం చెరువు తండా నుండి జాటోత్ తండా వరకు సుమారు రూ. 96 లక్షల వ్యయంతో నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించారు. ఈ రహదారి ద్వారా గ్రామీణ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని, వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సులభతరం అవుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, బ్లాక్ మరియు మండల అధ్యక్షులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రజలు అభివృద్ధి పనుల ప్రారంభంతో ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు అందుబాటులో ఉండాలి సాధారణ కాన్పులపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. రవికుమార్



లోకల్ గైడ్ :శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె .రవికుమార్ ఆకస్మికంగా పెద్దూర్, బొప్పల్లి, అంబటిపల్లి, లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. ప్రతిరోజు 9 గంటల నుండి 4 గంటల వరకు ఓ పి సేవలు అందించాలని, ఆసుపత్రి ప్రసవాలపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యాధికారులకు మరియు ఇతర వైద్య సిబ్బందికి సూచించారు. ప్రతి గర్భవతికి 5వ నెలలోనే ప్రసవ ప్రణాళిక తయారు చేయాలని, మొదటిసారి గర్భం దాల్చిన గర్భవతులందరిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోనే సాధారణ కాన్పు చేయాలని వైద్యులకు సూచించారు. హై రిస్క్ గర్భవతులను ప్రాథమిక దశలోనే గుర్తించి తాలూకా, జిల్లా ఆసుపత్రుల లోని ప్రసవించే విధంగా ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు. వర్షాల సందర్భంగా రోడ్డు కట్ అయ్యే గ్రామాలలోని గర్భవతులను కాన్పు తేది కంటే పది రోజులు ముందుగా తాలూకా మరియు జిల్లా ఆస్పత్రుల్లో అడ్మిట్ చేయాలని క్షేత్ర సాయి సిబ్బందికి సూచనలు



చేశారు.శుక్రవారం సందర్భంగా నిర్వహించిన ఫ్రైడే డ్రై డే ఆక్టివిటీని పరిశీలించారు. ఇంతకుముందు డెంగ్యూ జ్వరాలు నమోదైన గ్రామాల పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి, క్షేత్ర సహాయ సిబ్బంది ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి అని సిబ్బందికి సూచనలు చేశారు. మందుల నిలువులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శివకుమార్, డాక్టర్ దశరథ్, డాక్టర్ జయ చంద్రమోహన్, పర్యవేక్షణ సిబ్బంది పాల్గొన్నారు

## "కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న స్వర్ణకారులను ఆదుకోవాలి



జనగామ జిల్లా. లోకల్ గైడ్ ప్రతినిధి):-జనగామ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో మార్వాడి గో బ్యాక్ అనే నినాదంతో బంద్ జరిగింది, స్వర్ణకారులు స్వచ్ఛందంగా షాపులు బంద్ చేసి నిరసన తెలియజేసినారు ఇట్టి బంధు గురించి రాష్ట్ర స్వర్ణకార సంఘం ముఖ్య సలహాదారులు, జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నారోజు రామేశ్వరాచారి మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి జనగామ పట్టణంతోపాటు జిల్లాలో ఉన్న అన్ని మండల కేంద్రాల్లో బంగారం వెండి కుదువ పెట్టుకునే పాన్ బోకర్ మార్వాడి జువెలరీ, షాపుల వల్ల స్వర్ణకారులు పనిచేసే బంగారు వస్తువులను వారే ఆర్డర్ తీసుకొని రెడీమేడ్ వస్తువులు అమ్ముతున్న అమ్మడం వల్ల స్థానికంగా ఉన్న స్వర్ణకారులకు, పని లేక వీదిన పడ్డారు స్వర్ణకార కుటుంబాలు మార్వాడి పాన్ బ్రోకర్, జ్యువెలరీ షాపుల వల్ల స్వర్ణకారులకు పూర్తిగా పని లేకుండా పోయి కుటుంబం గడవడానికి, కష్టంగా ఉండి, వెండి బంగారం పుస్తె మట్టెలు పట్టా గొలుసులు మొత్తం



రెడీమేడ్ షాపులలో అమ్మడం వల్ల ప్రతిరోజు స్వర్ణవృత్తి చేసుకొనే స్వర్ణకారులకు పనులు లేకుండా పిల్లలను చదివించుకోవడానికి డబ్బులు లేక కిరాయిలు కట్టలేక జీవన భృతికి కష్టంగా తినడానికి తిండి లేని పరిస్థితిలో రోడ్ల మీదకి వచ్చి నిరసనలు చేస్తున్నాము ఈ ఆగమవుతున్న స్వర్ణకార కుటుంబాలను ఆదుకోవాలి, పనులు, తిండి దొరకలేని పరిస్థితుల్లో మార్వాడ్ గో బ్యాక్ అనే నినాదం బందు చేస్తూ, జనగామ పట్టణ స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో షాపులు బంద్ చేసి నిరసన తెలియజేశారు,ఈ బందులో పాల్గొన్న నాయకులు, పట్టణ అధ్యక్షులు వలబోజు చక్రపాణి,మాజీ బులియన్ అధ్యక్షులు పన్నీరు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు కందుకూరి సంతోష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సరాబోజు ఆంజనేయులు,సహాయ కార్యదర్శి పొత్కనూరి కనుక చారి,చెన్నోజు నగేష్.ఆకోజు ఆంజనేయులు. మాచర్ల రోజు జగన్ చారి. హనుమకొండ కృష్ణ ఉప్పరోజు కిరణ్.మారోజు బాల నరసయ్య. జక్కోజు శ్రీధర్.ఇంకా స్వర్ణకార సంఘం ముఖ్య నాయకులు స్వర్ణకారులు పాల్గొన్నారు,

## జాతీయ ఉపాధి హామీ పథకంలో రైతులకు ఉపయోగకరమైన పనులు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

లబ్ధిదారులతో కలిసి పశువుల పాక ప్రారంభం.



నిర్మల్ : లోకల్ గైడ్ :జాతీయ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) కింద రైతులకు, కూలీలకు ఉపయోగకరమైన పనులను చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నిర్మల్ గ్రామీణ మండలం డ్యాంగాపూర్లో నిర్వహించిన పనుల జాతర కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ నిధులతో నిర్మించిన పశువుల పాకను లబ్ధిదారులతో కలిసి కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామీ పనుల్లో రైతులకు ఉపయోగపడే గొర్రెలు, పశువుల పాకలు, పౌల్ట్రీ, పొలంబాటలు వంటి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి గ్రామపంచాయతీ స్థాయిలో ప్రజలకు ఉపాధి హామీ పనులపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో 100% అక్షరాస్యత సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం వచ్చేటట్లు ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో వాలంటీర్లను నియమించి అక్షరాస్యతను పెంపొందించేందుకు చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. అనంతరం 100 రోజుల ఈజీఎస్ పనులు పూర్తిచేసిన కూలీలను ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఎంపీడీవో గజానన్, అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి.

- ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలు పెట్టొద్దు.
- విద్యుత్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- మండపాల వద్ద మద్యం సేవించడం, జూదం వంటి వాటికి తావుండోద్దు.
- చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు.
- మండపాల నిర్వాహకులకు యాలాల్ ఎస్సై సూచనలు.



లోకల్ గైడ్/ యాలాల్: ఈనెల 27 నుంచి జరిగే గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని యాలాల్ ఎస్సై విఠల్ తెలిపారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ...ఉత్సవాల మండపాలు ఏర్పాటు చేసేవారు తప్పనిసరిగా పోలిసు శాఖ అనుమతి తీసుకోవాలని,ఇందుకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని తెలిపారు. అదేవిధంగా అప్లై చేసిన దరఖాస్తు కాపీని పోలీస్ స్టేషన్లో తప్పకుండా సమర్పించాలని స్పష్టం చేశారు.కాగా నిర్వహణ కోసం గణేష్ మండపాలను తాత్కాలికంగా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్ అగ్నిప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. అంతేకాకుండా, అగ్ని ప్రమాదాల నివారణ కోసం ముందస్తుగా మండపాల వద్ద ఇసుక సంచులు, నీటి డ్రమ్ములు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.వేడుకల సందర్భంగా పెద్ద సౌండ్లతో డీజే పెట్టొద్దని హెచ్చరించారు.ముఖ్యంగా, నిర్వాహకులు ఫోన్ నెంబర్, విగ్రహం ఎత్తు,మండపం ఎత్తు, స్థలం, నిమజ్జనం చేసే తేదీ స్థలం లతో కూడిన వివరాలు ఆన్లైన్లో నమోదు చేయాలి.మండపాల కోసం రోడ్డును పూర్తిగా బ్లాక్ చేయరాదు.రాత్రి 10 గంటల తర్వాత మైకులు వాడొద్దు. మైక్ యొక్క సౌండ్ పరిమితి ప్రభుత్వం నిర్ణయించిన మేరకు మాత్రమే ఉండాలి. నిమజ్జనం రోజు చెరువులలో నీళ్లు నిండుగా ఉండడంతో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.విద్యుత్ కనెక్షన్ సురక్షితంగా అమర్చుకోవాలి.ముఖ్యంగా గ్రామంలో యువకులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు జాగ్రత్తలు పాటిస్తూ.. పోలీసుల నిబంధనలు పాటిస్తూ... ప్రశాంతంగా గణేష్ ఉత్సవాలను జరుపుకోవాలని స్పష్టం చేశారు.

# ఉపాధి హామీ పనులు సద్వినియోగం చేసుకోవాలి

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచన



కామారెడ్డి ,లోకల్ గైడ్ :మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ ప్రజలకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పనుల జాతర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సదాశివ నగర్ మండలంలోని తిమ్మాజివాడి గ్రామంలో పాల్గొని చాకలి ఎంకవ్వ గారి పశువుల షెడ్డు ప్రారంభించడం జరిగింది. పశువుల షెడ్డు సంబంధించిన పేమెంట్ ను చెక్కు రూపంలో అందజేసి పాడి పశువులను కలిగి ఉన్న రైతులు పశువుల షెడ్ల పథకంలో ఉపయోగించుకొని మరింతమంది పక్షుల షెడ్లను నిర్మించుకోవాలని సూచించారు. అలాగే గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి, నాడెపు కంపోస్టు నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభించి ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా వర్షం నీరు భూగర్భంలోకి ఇంకి భూగర్భ జలాలు పెరిగి రైతులకు ఎంత ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించి ఐకెపి ద్వారా లోన్ ఇప్పించి త్వరగా నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఇసుక మరియు మెటీరియల్ కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తర్వాత గ్రామ సభలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులను సమీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ఎక్కువ పని దినాలు పూర్తి చేసిన ఉపాధి హామీ కూలీ లను, గ్రామపంచాయతీ మల్టీపర్పస్ వర్కర్స్ ను సన్మానించడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనుల జాతరలో భాగంగా 57 గ్రామపంచాయతీ భవనాలు, 50 అంగనవాడి భవనాలు, 134 స్కూల్ టాయిలెట్స్, మూడు ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు, మూడు కాంపోస్టు షెడ్లు, 19 కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, 400 పశువుల షెడ్లు, 21 మేకల గొర్రెల షెడ్లు, అజోల్ల పెంపకం, నాడేపు కంపోస్టు, పౌల్ట్రీ షెడ్లు, ఇంకుడు గుంతలు, ఉద్యాన తోటల పెంపకం పనులు ఈరోజు ప్రారంభించడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ సంగ్య నాయక్, మండల ప్రత్యేక అధికారి సతీష్ యాదవ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి సురేందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్, తాసిల్దార్ సత్యనారాయణ ఏపీవో శ్రీనివాస్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీల్లో నాణ్యమైన విద్య బోధనకు చర్యలు.

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**

**విద్యార్థులతో కలిసి చావంతి భోజనం చేస్తున్న జిల్లా కలెక్టర్ సబ్ కలెక్టర్.**



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ గ్రామీణ మండలం అనంతపెట్ లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్‌రూమ్, వంటగది, డైనింగ్‌హాల్‌ను పరిశీలించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యుత్, తాగునీరు, బాత్రూం వంటి సదుపాయాలు సక్రమంగా వినియోగంలో ఉన్నాయా అనే అంశాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని వసతులు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వ కేజీబీవీల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మౌలిక వసతులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యం పెంపొందించేలా పాఠశాల ప్రాంగణంలో బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ మైదానాల కోసం ల్యాండ్ లెవెలింగ్ పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ డీఈఓ పరమేశ్వర్, ఎంఈఓ వెంకటేశ్వర్లు, తాహసిల్దార్ సంతోష్, ఎంపీడీవో గజానన్, కేజీబీవీ ప్రత్యేక అధికారి శ్రీలత, అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# సొంతింటి కలను సాకారం చేసుకునేలా ఎంపీడీవోలు కృషి చేయాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.




గద్వాల, లోకల్ గైడ్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా జిల్లాలో లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణాలు చేపట్టి సొంతింటి కలను సాకారం చేసుకునేలా ఎంపీడీవోలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇండ్ల పనుల పురోగతిపై ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో అనుకున్న స్థాయిలో నిర్మాణ పనులు వేగవంతంగా జరగడం లేదని ఆగ్రహం వ్యక్తపరిచారు. అయిజ మండలంలో పరిస్థితి చెప్పుకోదగ్గ పురోగతి లేనందున నిర్లక్ష్యం వహించిన ఎంపీడీవోను వెంటనే బదిలీ చేయాలని జిల్లా పంచాయతీ అధికారికి కలెక్టర్ ఆదేశించారు. నిర్మాణానికి అవసరమైన ఇసుక, మట్టి తదితర సదుపాయాలు కల్పించినప్పటికి, నిర్మాణ పనులలో ఆశించనంత పురోగతి కనిపించడం లేదన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కొంతమంది లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రావడం లేదని ఎంపీడీవోలు తెలుపగా, అట్టి లబ్ధిదారుల పేర్లు ఆన్ లైన్ నుండి తొలగించాలని సూచించారు. ప్రభుత్వం ఆశించిన మేరకు వచ్చే పది రోజులలో గృహ నిర్మాణాల పనులను వేగవంతం చేసి మంచి ఫలితాలు సాధించాలన్నారు.ఇందులో భాగంగానే గృహ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు ఆర్థిక స్థోమత లేని లబ్దిదారులకు మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా సభ్యులకు రుణాలు అందించే విధంగా ఏపీఎంలు రుణాలు అవసరం ఉన్న వారిని గుర్తించి అర్హులైన ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులకు సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు అందించే విధంగా కృషి చేయాలన్నారు. లబ్ధిదారులు అందరూ వెంటనే ఇంటి నిర్మాణ పనులను చేపట్టి, త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా ఎంపీడీవోలు చర్యలు చేపట్టాలని, వచ్చేవారం నిర్వహించే సమావేశం వరకు నిర్మాణపు పనులలో గణనీయమైన పురోగతి సాధించాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, డిపిఒ నాగేంద్రం, గృహ నిర్మాణ శాఖ డి ఈ, ఏ ఈ లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపీఎం లు పాల్గొన్నారు.

# పల్లెల ప్రగతి కోసమే పనుల జాతర

**నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే ఆర్.భూపతి రెడ్డి**

**కలెక్టర్ తో కలిసి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు**



నిజామాబాద్, లోకల్ గైడ్ : మారుమూల, గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర కార్యక్రమాన్ని చేపట్టిందని నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి వెల్లడించారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోని పాల్ద గ్రామంలో పనుల జాతరలో భాగంగా 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా చేపడుతున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శుక్రవారం కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డితో కలిసి ఎమ్మెల్యే భూపతి రెడ్డి శంకుస్థాపన చేశారు. డిచ్ పల్లి మండలం ముల్లంగి గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద పెద్ద ఒడ్డెన్న అనే రైతుకు మంజూరు చేసిన పశువుల కొట్టం నిర్మాణానికి కలెక్టర్ ఆర్.వినయ్ కృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాల్ద గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో



ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన గ్రామీణ ప్రాంతాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తమ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా వేల కోట్ల రూపాయలతో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. నూతన గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన పనులు, డ్రైనేజీలు, సోక్ పిట్స్, అంగన్వాడి భవనాలు, పశువుల కొట్టాలు, కోళ్ల ఫారాలు, గొర్రెల షెడ్లు వంటి అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఒక్క నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలోనే 33 అంగన్వాడి భవనాలను ఏకకాలంలో చేపట్టడం జరుగుతోందని వివరించారు. పేదల సంక్షేమం, పల్లెల అభివృద్ధే ప్రధాన ధ్యేయంగా ప్రభుత్వం పాలన సాగిస్తోందని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తున్నామని, ఇంటి నిర్మాణం చేపట్టిన వారికి సకాలంలో బిల్లులు మంజూరు చేస్తున్నామని అన్నారు. బిల్లుల కోసం ఎవరు కూడా మధ్యవర్తులను ఆశ్రయించకూడదని, పైరవీలకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం నేరుగా లబ్దిదారుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తోందని అన్నారు. గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కూడా అర్హులకు కేటాయిస్తామన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారత దిశగా పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు . మహిళా సంఘాలకు పెట్రోల్ బంకులు, ఆర్టీసీ అద్దె బస్సులు, సోలార్ విద్యుత్ యూనిట్లు, క్యాంటీన్ లు, ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ, మహిళా మార్ట్ లు తదితర వాటిని కేటాయిస్తున్నారని గుర్తు చేశారు. రైతుల శ్రేయస్సే ధ్యేయంగా రైతు భరోసా, రైతు బీమా, కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలు, ఎరువులు, విత్తనాల పంపిణీ చేస్తున్నామని అన్నారు. సమాజంలో నిరుపేదలు కూడా గౌరవప్రదమైన జీవనాలు వెళ్ళదీయాలని రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం అందిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని అన్నారు. ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, తమ ప్రభుత్వానికి మద్దతుగా నిలువాలని కోరారు.జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ, ఆయా వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక నూతన కార్యక్రమాలు, పథకాలను అమలు చేస్తోందని అన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూభారతి కొత్త చట్టం రూపొందించి విస్తృతస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించిందని గుర్తు చేశారు. గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలపై రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు . వాటిని క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ చేపడుతూ పరిష్కరించడం జరుగుతోందన్నారు. కొత్తగా రూపొందించిన భూభారతి చట్టంలో అప్పీల్ వ్యవస్థతో పాటు సాదా బైనామా, పీ.ఓ.టీ భూములకు సంబంధించిన సమస్యలను సైతం పరిష్కరించేలా మార్గదర్శకాలను చేర్చిందని తెలిపారు. హైకోర్టు వెలువరించే ఉత్తర్వులకు అనుగుణంగా ప్రభుత్వ ఆదేశాలను అనుసరిస్తూ సాదాబైనామా దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. కాగా, ఇందిరమ్మ ఇళ్ళ పథకం కింద ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు అన్ని విధాలుగా తోడ్పాటును అందిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులైన మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాల కోసం సెర్ప్, మెప్మాల ద్వారా రాష్ట్రంలోనే అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలో రూ. 50.95 కోట్ల రుణాలు మంజూరు చేశామని వివరించారు. కాగా, లబ్దిదారులు అనవసర ఆడంబరాలకు పోయి గృహ నిర్మాణం వ్యయాన్ని పెంచుకుని అప్పుల ఊబిలో కూరుకుపోకూడదని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో రానున్న వారం పది రోజులలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పనుల జాతరలో భాగంగా గ్రామాలలో ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన పనులను విరివిగా చేపడుతూ, గ్రామాల అభివృద్ధికి బాటలు వేసుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమాలలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, డీఆర్డీఓ సాయాగౌడ్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా పంచాయతీరాజ్ అధికారి శంకర్, స్థానిక అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి జన్మదిన శుభాకాంక్షలు

## -తెలిపిన..సంగారెడ్డి జిల్లా డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు




పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): తెలుగు సినీ పరిశ్రమలో చిరస్మరణీయ మైన స్థానాన్ని సంపాదించి, తన అద్భుతమైన నటనతో, కృషితో కోట్లాది మంది అభిమానుల గుండెలలో చిరస్థాయిగా నిలిచిన మెగాస్టార్ చిరంజీవికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. తన అసాధారణ ప్రతిభతో తెలుగు సినిమాను జాతీయ స్థాయికి మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లిన చిరంజీవి నిజంగా ప్రతి తెలుగు వాడి గర్వకారణం. సమాజ సేవలోనూ, ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడంలోనూ ఆయన చూపిన కృషి అందరికీ స్ఫూర్తిదాయకం. తన జీవితం మొత్తం ప్రజల మన్ననలు, అభిమానాన్ని సొంతం చేసుకున్న చిరంజీవి ఎల్లప్పుడూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి, నిండునూరేళ్లు ప్రజలను అలరించాలని కోరుకుంటున్నాను. అని అన్నారు.

# క్రూర మృగాలు లాగా మారుతున్న మానవజాతి



( లోకల్ గైడ్:ఆగస్టు:22: తుంగతుర్తి ప్రతినిధి): తిరుమలగిరి:తిరుమలగిరి మండలం మర్రి కుంట తండా గ్రామపంచాయతీ బానోతు వీరన్న తండ్రి హచ్చు అతను తన సొంత ఇంటి ప్రహరీ గోడ కొరకు ముగ్గు వేపిస్తున్న సమయంలో నా స్థలం నీదాంట్లో ఉన్నది. ప్రహరీ గోడ కు ముగ్గు వేయవద్దు అని బానోతు కిషన్, బానోతు చంద్రమౌళి, బానోతు జయ, భానోతు శాంతి నలుగురు కలిసి గొడవ సృష్టించారు. పెద్ద మనుషులు అక్కడ ఉండగా గొడవ ఎందుకు చేసుకుంటున్నారు ఏమైనా ఉంటే సరి చేసుకోండి అని సర్దుబాటు చెప్పిన వినకుండా బానోతు కిషన్, బానోతు చంద్రమౌళి, జయ, శాంతి నలుగురు కలిసి వీరన్న , కొడుకు సంతోష్, భార్య తార కు గడ్డపార, రాళ్లతో కొట్టారు. పెద్ద మనుషులు విడిపించిన వినకుండా పశువుల కంటే హీనంగా రాళ్లతో కర్రలతో కొట్టి రక్తపు మడుగు చేశారు. గాయాలు తగిలిన వీరన్న కుటుంబానికి ముందుగా పోలీస్ స్టేషన్ ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ వివరాలు నమోదు చేసుకొని చికిత్స కొరకు హాస్పిటల్ కు పంపించారు.

# ఉపాధి హామీ క్రింద సామాజిక వ్యక్తులకు ఆస్తులను సృష్టించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం : లోకల్ గైడ్ :ఉపాధిహామీ పనుల క్రింద సమాజానికి వ్యక్తులకు ఉపయోగపడే ఆస్తులను సృష్టించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. రఘునాథపాలెం మండలం బుడిదంపాడు గ్రామంలో జిల్లా కలెక్టర్ శుక్రవారం పర్యటించి, పనుల జాతర 2025 కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధిహామీ క్రింద రూ 3 లక్షల వ్యయంతో నిర్మించిన లబ్దిదారు అంగడాల నాగమణికి చెందిన పౌల్ట్రీ షెడ్లు, రూ 1 లక్ష వ్యయంతో నిర్మించిన లబ్దిదారు కేతినేని ద్రౌపదికి చెందిన క్యాటిల్ షెడ్డులను ప్రారంభించారు. లబ్ధిదారులకు ఉన్న వ్యవసాయం, ఎంత మేర భూమి ఉన్నది, ఏఏ పంటలు పండిస్తున్నది, రైతు భరోసా ఖాతాల్లో జమ అయిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయంతో పాటు పశు సంపద ను పెంచితే అదనపు ఆదాయంతో, ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని కలెక్టర్ తెలిపారు. అనంతరం బుడిదంపాడు గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన గ్రామసభ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఉపాధిహామీ క్రింద చేపట్టిన పనులలో పూర్తి అయిన పనులకు ప్రారంభోత్సవాలు, చేపట్టాల్సిన పనులకు శంఖుస్థాపనలు పనుల జాతర 2025 కార్యక్రమంలో చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామంలో పూర్తయిన పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్డులకు ప్రారంభోత్సవం చేశామన్నారు. ఉపాధిహామీ అనేది



పని కల్పనకు చట్టరీత్యా ఉన్న హక్కని కలెక్టర్ అన్నారు. ఇంతకుముందు పూడికతీత తదితర పనులు ఉపాధిహామీ ద్వారా చేపట్టేవారని, కాలక్రమేణా సమాజానికి, గ్రామస్థులకు అందరికి ఉపయోగపడే పనులు చేపడుతున్నారని తెలిపారు. ప్లాంటేషన్, పామాయిల్ తోటల పెంపకం, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఉపాధిహామీ ద్వారా 262 రకాల పనులు పూర్తి ఉచితంగా పూర్తి చేసుకోవచ్చని తెలిపారు. ఇందులో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవనాలు, ప్లాంటేషన్, తోటల పెంపకం, రహదారులు, పౌల్ట్రీ, గేదెలు, మేకలు, గొర్రెల షెడ్లు, సామాజిక, వ్యక్తిగత ఆస్తుల కల్పన తదితరాలున్నాయన్నారు. మెటీరియల్, వేజ్ కాంపోనెంట్ ల ద్వారా 100 రోజుల పని కల్పిస్తున్నట్లు, ఈ సంవత్సరం 67 కోట్ల రూపాయల వ్యయంతో ఉపాధిహామీ పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామానికి సంబంధించి అవసరమైన పనులు గ్రామసభ తీర్మానంతో చేపడతామన్నారు. గ్రామసభలు పటిష్టంగా నిర్వహించాలన్నారు. ఉపాధిహామీ పనుల నిర్వహణలో బుడిదంపాడు గ్రామం ఆదర్శంగా నిలవాలని, చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తిచేయాలని కలెక్టర్ అన్నారు. 100 రోజుల ఉపాధిహామీ పని పూర్తిచేసిన వారిని, దివ్యా%శీ%గ ఉపాధిహామీ కూలీ పేరం రమాదేవిని ఈ సందర్భంగా కలెక్టర్ సన్మానించారు. పౌల్ట్రీ, క్యాటిల్ షెడ్ లబ్ధిదారులు అంగడాల నాగమణి, కేతినేని ద్రౌపదిలకు యూనిట్ కు సంబంధించి చెక్కులను కలెక్టర్ అందజేశారు. గ్రామంలో సమస్యలు, పారిశుద్ధ్యం గురించి సంబంధిత అధికారులకు, కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీవో ఎన్ సన్యాసయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, రఘునాథపాలెం మండల ఎంపీడీవో అశోక్ కుమార్, తహసీల్దార్ శ్వేత, ఎంపీవో శ్రీనివాస రెడ్డి, ఆత్మా కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సయ్య, బుడిదంపాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా కనక దుర్గా కాళీ మాతా ఆలయంలో

## -శ్రావణ మాసం ప్రత్యేక పూజలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ డివిజన్ పరిధిలో అధ్యాత్మిక శక్తి కేంద్రంగా విలసిల్లుతూ ఆలయ కమిటీ చైర్మన్ బండారు వినయ్ రాజ్, ప్రధాన కార్యదర్శి లు బిఎస్ఎన్ సాయి యాదవ్, శ్రావణ్ నాయుడు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన పూజారి సందీప్ మహరాజ్ , నాని పంతుల సమక్షంలో ఘనంగా శ్రావణమాస ఆఖరి శుక్రవారంను పురస్కరించుకు ని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం భక్తుల కు అన్న వితరణ కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. అన్న వితరణ దాత కమలం రవికుమార్, సుమన కుమారి దంపతులు వారి కుమార్తెలు బృంద, ఆదిత్రి లు మాట్లాడుతూ..భక్తులు కోరిన కోర్కెలు తీర్చడంలో కొంగు బంగారం అయిన అమ్మవారి ప్రాసిస్త్యం గురించి తెలిసిన భక్తులు తండోప తండాలుగా శుక్రవారం అమ్మ వారి దర్శనం బారులు తీరారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి క్రమ శిక్షణ పద్దతిలో దర్శనం చేసుకోవడానికి అన్ని రకాల వసతులు కల్పించడంతో ఆలయ కమిటీ చైర్మన్ కార్యవర్గం సభ్యులకి అభినందనలు తెలిపారు. ఆలయం అభివృద్ధికి కమిటీ సభ్యులు సంపూర్ణ సహాయ సహకారాలు అందించారు అని ధార్మిక కార్యక్రమాలు కన్నుల పండుగ వలె జరపడంలో వారి కృషి అమోఘం అని వారి కుటుంబ సభ్యులకు అన్ని వేళల అమ్మ వారి ఆశీస్సులు ఉంటాయని ఆలయ ప్రధాన అర్చకులు సందీప్ మహరాజ్, నాని పంతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అలోక్, బాబురావు, ఇంద్ర నీల్, సీనియర్ జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



( లోకల్ గైడ్:ఆగస్టు22: తుంగతుర్తి ప్రతినిధి): తిరుమలగిరి: లయన్స్ క్లబ్ తిరుమలగిరి ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగ తిరుమలగిరి ప్రభుత్వ కళాశాలలో సర్దార్ సర్వాయి పాపన్న గురించి హిస్టరికల్ మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి, లయన్ జలగం రామచంద్రన్ వారి ఆర్థిక సహకారం తో కాలేజీ విద్యార్థులకు బహుమతులు మరియు నగదు పారితోషికము ప్రధానము చేసినారు అలాగే కాలేజీ ప్రిన్సిపాల్ వారికి సర్దార్ సర్వాయి పాపన్న ఫోటో ఫ్రేమ్ బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షులు లయన్ డా:మురళీధర్, క్లబ్ ప్రధానకార్యదర్శి లయన్ డా:డి. రమేష్ నాయక్, క్లబ్ ట్రెజరర్ లయన్ బి సుంధర్,లయన్ ఇమ్మడి వెంకటేశ్వర్లు, లయన్ ఐతే శ్రీనివాస్, లయన్ బుక్క శ్రీనివాస్, లయన్ నాగచారి, లయన్ సోమేష్, లయన్ గిరిగౌడ్, లయన్ గణేష్, కళాశాల ప్రిన్సిపాల్,కళాశాల లెక్షర్స్, గౌడ సంఘ అధ్యక్షులు గిలకత్తుల రాము గౌడ్,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆశా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత యూని ఫామ్స్ నోట్ బుక్స్ పంపిణీ



ఖమ్మం జిల్లా సత్తుపల్లి : లోకల్ గైడ్ :సత్తుపల్లి పట్టణం జేవియర్ డిగ్రీకాలేజీలోని స్టూడెంట్స్ కు ఆశా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా యూనిఫామ్స్, నోట్ బుక్స్ సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ అందించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, జేవియర్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివా వేణు, సత్తుపల్లి పట్టణ మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజాల రాణి, మాజీ కౌన్సిలర్స్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, చల్లగుళ్ల కృష్ణయ్య, కమల్ పాషా, ఐ శ్రీను, మొరిశెట్టి సాంబశివరావు, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కుమారి, మానుకోట ప్రసాద్, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ నాయకులు, స్టూడెంట్స్ పాల్గొన్నారు

# ప్రజలకు హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను

## -మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ

## -గచ్చిబౌలి కార్పొరేటర్..గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): గచ్చిబౌలి ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు జరిగిన సేవ్ హైదరాబాద్ ఛలో సెక్రటేరియట్ ముట్టడిలో పాల్గొన్న ఆయనను పోలీసులు అన్యాయంగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు సాగునీరు, యూరియా అందలేదని, ఇప్పుడు ఉచిత తాగునీటి పథకాన్నీ రద్దు చేయాలని చూస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగుల కు ఉద్యోగాలు, మహిళలకు హామీలు, దళితులకు పథకాలు అన్నీ అమలు కాలేదని పేర్కొన్నారు. పెట్రోల్, గ్యాస్, కరెంట్ బిల్లుల భారం, రోడ్లు, డ్రైనేజీ సమస్యలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని దుయ్యబట్టారు. ప్రజల సమస్యలను విస్మరించే కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజలు త్వరలోనే గుణపాఠం చెబుతారని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 22 (కల్వకుర్తి) వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన కలకొండ విజేందర్ తండ్రి మల్లయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడం జరిగింది. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధ గొని రమేష్ గౌడ్ ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి సహకరించిన ఉప్పల వెంకటేష్ కి మరియు సభ్యులు రమేష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్, పరమేష్, ఆంజనేయులు , కుమార్, శివ,బుచ్చయ్య, వెంకయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శేరిలింగంపల్లి కార్యకర్తల సమావేశాన్ని -విజయవంతం చేద్దాం..రవీందర్ యాదవ్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మియాపూర్ ఆదివారం నరేన్ గార్డెన్స్‌లో జరగనున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరుకానున్నారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేయడానికి ఉద్యమకారులు, యువజన నాయకులు, మహిళలు, గులాబీ సైనికులు భారీగా తరలి రావాలని సీనియర్ నేత రవీందర్ యాదవ్ పిలుపునిచ్చారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కార్యకర్త తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చెరువుల నుండి అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి

## గ్రామల రైతులతో కలిసి ఆందోళన చేపడతాం మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 22 (కల్వకుర్తి) వెల్దండ మండలంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బైరాపూర్ చెరువును పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం లో బ్రిడ్జి మంజూరైనప్పుడు శంకుస్థాపన చేసిన దిమ్మెను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన దిమ్మెను పరిశీలించారు అనంతరం బైరాపురం గోకారం చంద్రాయన్ పల్లి గ్రామ పరిధిలోని చెరువు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక చెరువును పరిశీలించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు నుండి దళాధరులు భూ కబ్జా దారులు ఒకటై రాత్రి పగలు తేడా లేకుండా లారీ టిప్పర్లతో అక్రమ ఇసుకను ఇతర ప్రదేశాలకు తరలిస్తున్నారు అధికారులు పట్టించుకోని వెంటనే చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో గ్రామస్తులు రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, సీనియర్ నాయకులు జోగయ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జంగిలి యాదగిరి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్లు రమేష్ గౌడ్, నరసింహ, మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్, యువ నాయకులు జంగిలి ఆనంద్, కొండలు యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్, ఈదులపల్లి శ్రీనివాసులు, వెంకటయ్య, రమేష్, శ్రీను, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు

# సేవ్ హైదరాబాద్ చలో అసెంబ్లీ ముట్టడి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 22 (కల్వకుర్తి) బిజెపి ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి బిజెపి నాయకులను ముందస్తుగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పట్టణం లోని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నర్సింహ, కి బిజెపి నాయకులు కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, శ్రీధర్, బలరాం తదితరులు ఈ సందర్భంగా మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్ లో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, ఈమధ్య కాలంలో జరిగిన హిందూ ఉత్సవాలలో అమాయకులైన యువకులు చనిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు, రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత నిర్లక్ష్య వైఖరికి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తల పెట్టామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను పక్కన పెట్టి ప్రభుత్వ పరిపాలన పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు

# ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థుల చేత సాధన చేయించేలా ఎస్ సీ ఆర్ పీ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం : లోకల్ గైడ్:గిరిజన విద్యార్థిని, విద్యార్థుల విద్యాభివృద్ధి, విద్యాభ్యాసం మెరుగు పడటానికి ఉద్దీపకం వర్క్ బుక్-2 ప్రవేశపెట్టడం జరిగిందని, ప్రతి పాఠశాలలో సక్రమంగా ఉపాధ్యాయులు విద్యార్థుల చేత సాధన చేయించేలా ఎస్ సీ ఆర్ పీ లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బీ రాహుల్ అన్నారు. పీ ఎం ఆర్ సీ భవనంలోని సమావేశ మందిరంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఎస్ సీ ఆర్ పీలతో ఉద్దీపకం వర్క్ బుక్ -2 అమలు కార్యాచరణ పై శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం ఉద్దీపకం వర్క్ బుక్ జీపీఎస్ పాఠశాలల్లో ప్రవేశపెట్టడం వలన గిరిజన పిల్లల యొక్క విద్యాభ్యాసం చాలావరకు మెరుగుపడిందని, ఈ సంవత్సరం జీపీఎస్ పిల్లలతో పాటు ప్రైమరీ స్కూల్ నందు చదివే పిల్లలకు కూడా విద్యాభ్యాసం బలోపేతం కావడానికి ఉద్దీపకం వర్క్ బుక్-2 ప్రవేశపెట్టి అన్ని పాఠశాలలకు సరఫరా చేయడం జరిగిందన్నారు. సంబంధిత ఎస్ సీ ఆర్ పీలు మీ పరిధిలోని జీపీఎస్ పాఠశాలలకు పర్యవేక్షణకు వెళ్ళినప్పుడు సంబంధిత ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఉద్దీపకం వర్క్ బుక్ టు విద్యార్థుల చేత చేయిస్తున్నది లేనిది గమనించాలని, విద్యార్థులు రాసిన వర్క్ బుక్ లను పరిశీలించి ఏమైనా తప్పులు ఉంటే ఉపాధ్యాయులతో చెప్పించి తప్పులు సరిదిద్దాలన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉద్దీపకం వర్క్ బుక్ పిల్లలకు నేర్పించే సాధన విషయంలో అలసత్వం వహించినట్లు నా దృష్టికి వస్తే తప్పనిసరిగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆగస్టు 28, 29, 30 తేదీలలో ఏటీడీవో డివిజన్ల వారీగా టీఎల్ఎం మేళ ఉద్దీపకం వర్క్ బుక్ పై నిర్వహించడం జరుగుతుందని, తప్పనిసరిగా ఈ మేళాలు విజయవంతం అయ్యేలా ఎస్ సీ ఆర్ పీ లు బాధ్యత వహించాలన్నారు. ఎస్ సీ ఆర్ పీ లు అందరూ నిజాయితీగా నిబద్ధతతో పనిచేయాలని, ఎస్ సీ ఆర్ పీ ల పనితీరు గురించి ప్రతి 15 రోజులకు ఒకసారి ఎస్ సీ ఆర్ పీలతో సమీక్ష సమావేశం నిర్వహించాలని ఏసీఎంవో కు ఆదేశించారు. దసరా వరకు కచ్చితంగా ఉద్దీపకం వర్క్ బుక్ 2 నిర్వహణ కంప్లీట్ కావాలని, ముఖ్యంగా చదువులో వెనుకబడ్డ పిల్లలను గుర్తించి వారిని టార్గెట్ గా చేసుకొని వర్క్ బుక్ నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని, జీపీఎస్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు ఎవరైనా మీ మాట వినకపోతే డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారి నీకు కానీ ఏసీఎంవో తెలియజేయాలని, ప్రతిరోజు వాళ్లు యొక్క ఫీడ్ బ్యాక్ తప్పనిసరిగా కార్యాలయానికి పంపించాలన్నారు. ఈ సంవత్సరం ఉద్దీపకం వర్క్ బుక్ టు అసైన్మెంట్ ఎగ్జామ్స్ ప్రైవేటు ప్రథం ఎన్జీవోస్ ద్వారా నిర్వహిస్తామని తెలుపుతూ దానికి తగినట్లు ఉద్దీపకం వర్క్ బుక్ టు తప్పనిసరిగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఉపాధ్యాయులు ముందుగా చదువుకొని పూర్తిగా చదివిన తర్వాతనే విద్యార్థులకు బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీడీ ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఏ సీ ఎం వో రమేష్, ఎస్ సీ ఆర్ పీ లు తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల ఆరోగ్యమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

## సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో లబ్ధి దారులకు కిట్లు పంపిణీ













లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 22 (కల్వకుర్తి ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా గతవారం రోజుల క్రితం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆరోగ్యం మారుతున్న జీవన విధానాలను దృష్టిలో ఉంచుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్లు మేడిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని తండాలో గ్రామస్తులకు పంపిణీ చేసిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలోమాజీ ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ అంటే సంక్షేమానికి చిహ్నం.

## - ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు కల్పిస్తాం.

## - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

## - ఇందూరు గ్రామంలో అంగన్వాడీ భవన నిర్మాణం కోసం శంకుస్థాపన.



లోకల్ గైడ్/తాండూర్: కాంగ్రెస్ పార్టీ అంటే సంక్షేమానికి చిహ్నం అని, ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తామని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "పనుల జాతర - 2025" కార్యక్రమంలో భాగంగా పెద్దేముల్ మండలం బండపల్లి, ఇందూరు గ్రామాలలో రూ.16 లక్షలతో నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన, సిద్ధన్న మడుగు తండా లో రూ.20 లక్షలతో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు.అనంతరం, ఇంకుడు గుంతలు, పశువుల షెడ్లు, కంపోస్ట్ షెడ్లు, కోళ్ళ ఫామ్, మేకల షెడ్లు మంజూరైన వారికి మంజూరు పత్రాలను స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. ఈ నేపథ్యంలో, పంచాయతీ కార్మికులకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, ఉపాధి హామీ కూలీలకు సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని అన్నారు. గత పది ఏళ్లలో అభివృద్ధి కుంటుపడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పేదలకు అన్ని రకాల సంక్షేమ పథకాలు అందిస్తున్నామని స్పష్టం చేశారు. ముఖ్యంగా తాండూర్ నియోజకవర్గంలో రోడ్ల సమస్య ఉన్న మాట వాస్తవమేనని, వర్షా కాలం పూర్తయిన వెంటనే అన్ని గ్రామాలకు రోడ్లు నిర్మిస్తామని భరోసా ఇచ్చారు. అదేవిధంగా మహిళలు వంటింటికే పరిమితం కాకుండా వారికి తక్కువ వడ్డీతో రుణాలు ఇచ్చి ప్రతి మహిళను లక్షాధికారిగా చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దారాసింగ్,తట్టెపల్లి పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కోటిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య, వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, డైరెక్టర్ నరేందర్, మల్లేశం, నాయకులు ఎల్లారెడ్డి, మైపాల్ రెడ్డి,

# తాగునీటి కష్టాలకు చెక్.

## - ప్రజల దాహార్తిని తీర్చిన ఏఎంసి వైస్ చైర్మన్.

## - ఎమ్మెల్యే సహకారంతో తాగునీటి మోటర్లు ఏర్పాటు.




లోకల్ గైడ్/ తాండూర్: గత కొద్ది రోజులుగా తాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న గ్రామ ప్రజలకు, కోటిపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి తాగునీటి కష్టాలు తీర్చారు. పెద్దేముల్ మండల పరిధిలోని మంబాపూర్ గ్రామంలో గత కొద్ది రోజులుగా ప్రజలు తాగునీటి కష్టాలు ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకొని, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో రెండు మోటార్లను మంజూరు చేయించి శు క్రవారం వాటిని బిగించి నీటి కష్టాలు తీర్చారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ప్రజలకు నీటి కష్టాలు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించి ఆయన సహకారంతో రెండు మోటర్లు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రజలకి ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకొస్తే, ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో సమస్యలు తీరుస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంజీవ్ కుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఎండి మైపూస్ సయ్యద్ ఇబ్రహీం, చాకలి కిష్టప్ప, వడ్డే నర్సింలు, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రారం లోని శ్రీ గణేష్ దేవస్థాన బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరించిన..కాట శ్రీనివాస్ గౌడ్ దంపతులు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు మండలంలోని రుద్రారం గ్రామంలోని శ్రీ గణేష్ దేవస్థానంలో ఆగస్టు 27 నుండి సెప్టెంబర్ 6 వరకు జరగబోయే వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పఠాన్ చేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ని మహోత్సవానికి ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రిక అందజేశారు. అనంతరం కాట శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీతో కలిసి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భక్తిశ్రద్ధలతో జరగబోయే వినాయక బ్రహ్మోత్సవాలు గ్రామానికి శ్రేయస్సు, సుభిక్షం తీసుకురావాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

# అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలి కంసాన్ పల్లి ఘనంగా బోనాల ఉత్సవాలు

## ఉత్సవాలలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలపై అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ అన్నారు. ఫరూఖ్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో శుక్రవారం మైసమ్మ తల్లి బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.



ఇందులో భాగంగానే బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ బోనాల ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. తెలంగాణ పర్వదినాలలో ముఖ్యంగా ఆషాడం, శ్రావణ మాసాలలో తెలంగాణ ప్రజలు జరుపుకునే బోనాల ఉత్సవాలు ప్రత్యేకమని, గ్రామ దేవతలను పూజిస్తే సకల శుభాలు కలుగడంతో పాటు పాడి పంటలు పుష్కలంగా పండుతాయి అని అభిప్రాయపడ్డారు. గ్రామంలో వర్గాల ప్రజలు బోనాల ఊరేగింపులో పాల్గొనడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ ఉత్సవాలలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, నాయకులు వీరేశం గుప్తా, వెంకట్ రెడ్డి, యాదయ్య గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, చందు నాయక్, బాలరాజు, వెంకటయ్య, తోట్ల బాలరాజ్, రామకృష్ణ రెడ్డి, మల్లేష్, శివ, వడ్డే కృష్ణ, హనుమంతు, మొయినోద్దీన్, ఆవ జంగయ్య, నర్సింలు గౌడ్, మల్లేష్ గౌడ్, ఆవ కృష్ణ, వడ్డే యాదయ్య, చెన్నయ్య గౌడ్, రమేష్, గణేష్ గౌడ్, సత్యం, శివకృష్ణ, మిద్దె కృష్ణ, మహేష్ గౌడ్, గొడుగు యాదయ్య తదితరులు పాల్గొన్నారు

# గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలి




తుర్కపల్లి, ఆగస్టు 22 (లోకల్ గైడ్) గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని యాదగిరిగుట్ట సీఐ మాదాసు శంకర్ గౌడ్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో గణేష్ మండప నిర్వాహకుల సన్నాహక సమావేశాన్ని ఎస్సై తక్యుద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ మండపాలను దృఢంగా నిర్మించుకోవాలని, కరెంటు షార్ట్ లు రాకుండా తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని, వినాయకుని ప్రతిష్ఠించే ప్రతి ఒక్క యూత్ వారు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని అన్నారు. గణేష్ నిమజ్జనం చేసే రోజు ఎట్టి పరిస్థితుల్లో అల్లర్లు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని, డీజేలు పెట్టరాదని, అత్యవసర పరిస్థితుల్లో 100 కి డయల్ చేయాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద భక్తి పాటలు భజనలతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లి విరిసేలా నిర్వాహకులు కృషి చేయాలని, మండపాల వద్ద రాత్రి సమయంలో నిర్వాహకులతో ఒకరు బస చేయాలని సూచించారు. మండపాల వద్ద సీసీ కెమెరాలతో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. శాంతియుత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో మతసామరస్యాన్ని కి ప్రత్యేకగా వేడుకలు జరిగేలా అందరూ కృషి చేయాలని అన్నారు. యువత డ్రగ్స్ కు అలవాటు పడి జీవితాలను ఆగం చేసుకోవద్దని అన్నారు. గ్రామాల్లో ప్రజలందరూ కలిసికట్టుగా డ్రగ్స్ ,గంజాయి లాంటి వాడకుండా యువకులు, గ్రామస్తులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంటలిజెన్స్ ఎస్సై మహమ్మద్ ఉస్మాన్, ఏఎస్ఐ బాల నరసింహ, హెడ్ కానిస్టేబుల్ ప్రదీప్, పోలీసులు మీరా హుస్సేన్, శివ, నరసింహ, నిరంజన్, క్రాంతి, సాయి, ప్రవీణ్, స్వామి, నాయకులు మోహన్ బాబు, భాస్కర్ నాయక్, రాజారాం నాయక్ ,బాబు నాయక్, బాలు యాదవ్, నిఖిల్ గౌడ్, వంగరి ప్రసాద్, అన్ని మతాల పెద్దలు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు, డీజే నిర్వాహకులు, యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీడీవో



తుర్కపల్లి, ఆగస్టు 22( లోకల్ గైడ్)తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ప్రభుత్వం చేపట్టిన పనుల జాతర కార్యక్రమాన్ని ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లోని గ్రామపంచాయతీలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు నిర్వహించినట్లు తెలిపారు. ఉత్తమ పారిశుధ్య కార్మికులను సన్మానించారు .ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి కూరెళ్ళ నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎంపీఓ జయంత్ రెడ్డి

## వివిధ పనులను ప్రారంభించిన ఎంపీఓ



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా ఫరూక్నగర్ మండల పరిధిలోని కడియాల కుంట తండాలో పనుల జాతర కార్యక్రమాన్ని ఫరూక్నగర్ ఎంపీఓ జయంత్ రెడ్డి ప్రారంభించారు. వివిధ అభివృద్ధి పనులను శంకుస్థాపన చేశారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వందరోజులు పని పూర్తి చేసుకున్న కూలీలను



సన్మానించడం జరిగింది. వీరితోపాటు గ్రామపంచాయతీ కార్మికులను కూడా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ సెక్రెటరీ జంగయ్య, మాజీ సర్పంచ్ బుజ్జి రాజు నాయక్, మాజీ డిప్యూటీ సర్పంచ్ రెడ్యానాయక్, శ్రీను నాయక్,రాజు, నాయక్,శంకర్ నాయక్, రేద్య తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం మంత్రి పొన్నం ప్రభాకర్

సిద్దిపేట జిల్లా, ప్రతినిధి: హుస్నాబాద్ ,ఆగస్ట్ 22, ( లోకల్ గైడ్): అభివృద్ధి, సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన హుస్నాబాద్ నియోజకవర్గం కోహెడ మండలం బస్వాపూర్ లో 12 లక్షల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న అంగన్వాడీ భవన పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా ఆరేపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. తీగలకుంట పల్లె నుండి శ్రీరాములపల్లి వరకు 1.5 కోట్ల





రూపాయలతో చేపట్టనున్న **బీటీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు**

**తదనంతరం మంత్రి ప్రభాకర్,**

తీగల గుట్టపల్లిలో బస్వరాజు రామచంద్రం ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం గడప కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజాప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో మీ అందరి ఆశీస్సులతో మీ ఆశలు ఆకాంక్షలకనుగుణంగా మన ప్రజాప్రభుత్వం ముందుకు వెళ తుందన్నారు. అన్ని గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను దశల వారీగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హైమవతి, అడిషనల్ కలెక్టర్ గరిమ అగర్వాల్, మార్కెట్ కమిటీ చైర్మన్ నిర్మలా జయరాజ్,ఇతర ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారుజితేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గోపాల్, శోభ రాణి, ప్రకాశం, వెంకటేష్, ప్రవీణ్ కుమార్, పెద్దేముల్ మండల ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల, కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎలికట్ట భవానీ మాత ఆలయ అభివృద్ధికి కలిసి రండి

## షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లి

## ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో పుర ప్రముఖులు, గ్రామస్తులతో సమావేశం

## విరాళాలను ఆహ్వానించిన ఎమ్మెల్యే శంకర్

## రూ. 21 లక్షలు స్వచ్ఛందంగా ప్రకటించిన దాతలు, భక్తులు

## కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి రూ. 5లక్షల ప్రకటన



( లోకల్ గైడ్ షాద్ నగర్ )సమాజం కోసం చేసిన మంచి పనులే జీవితంలో చివరకు చిరస్థాయిగా నిలబడతాయని సొంత స్వార్ధం మానుకొని కొంత సమాజం కోసం వెచ్చించాలని అందరిని కాపాడే ఆ మహాతల్లి ఎలికట్ట భవాని మాత ఆలయ అభివృద్ధి కోసం భక్తులు పాటుపడాలని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని ఎలికట్ట భవాని మాత ప్రాచీన దేవాలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం 50 లక్షల రూపాయలు మంజూరు చేసిన నేపథ్యంలో భక్తులు కూడా మరింత కానుకలు విరాళాలు ఆలయానికి సమర్పిస్తే కనీవిని ఎరుగని రీతిలో ఈ ఆలయం ఈ ప్రాంతం రాష్ట్రస్థాయిలోనే అగ్రగామిగా నిలుస్తుందని ఎమ్మెల్యే కోరారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో ఎలికట్ట భవాని మాత దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాలరాజు ఆధ్వర్యంలో పాలకమండలి సభ్యులతోపాటు పుర ప్రముఖులు మాజీ ప్రజా ప్రతినిధులు భక్తులు తదితర కంపెనీలకు చెందిన పారిశ్రామికవేత్తలు అభివృద్ధి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ ఇచ్చిన పిలుపుమేరకు వేదికపైనే కొత్తూరు మాజీ జెడ్పిటిసి మామిడి శ్యాంసుందర్ రెడ్డి 5 లక్షల రూపాయల విరాళాన్ని ప్రకటించారు. ఆయన దారిలోనే కొందుర్గు సింగిల్ విండో చైర్మన్ దామోదర్ రెడ్డి 2 లక్షలు మరికొందరు రెండు లక్షల చొప్పున విరాళాలు ప్రకటించారు. మొత్తం 21 లక్షల రూపాయలు అభివృద్ధి కమిటీ సమావేశంలో దాతలు ప్రకటించడం విశేషం. దాతల సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణం జరుగుతుందని అనేక అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపడతామని ఎమ్మెల్యే ఈ సందర్భంగా ప్రకటించారు. సభలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ.. మనిషికి ఏదీ శాశ్వతం కాదని పోయేటప్పుడు ఏది వెంట రాదని వేదాంత ధోరణితో మాట్లాడారు. ప్రతి మనిషిలో ఆధ్యాత్మిక చింతన అలవాటు పడాలని అన్నారు. ప్రతి ఒక్కరు నీతి నిజాయితీ నిబద్ధతతో వ్యవహరించాలని సమాజం మెచ్చే విధంగా పనులు చేపట్టాలని సూచించారు. శివుడి ఆజ్ఞ లేనిదే చీమైనా కొట్టదనే చందంగా ఆ భగవంతుడి ఆజ్ఞతోనే ఈనాడు ఈ సమావేశం జరుగుతోందని అమ్మవారి ఆలయం అభివృద్ధి చెందితే ఆలయంతో పాటు ఈ ప్రాంతం కూడా ఎంతో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అన్నారు.



### ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు

ఆలయ అభివృద్ధి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంతోమంది వ్యాపార రీత్యా తాపనులు చేసుకుంటూ వారి లాభాల్లో లేదా వ్యాపారాల్లో తనకు డబ్బులు ఇవ్వడానికి చాలామంది వస్తున్నారని అలాంటి వారి డబ్బులను తిరస్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే శంకర్ ధైర్యంగా ప్రకటించడం విశేషం. ఎవరు కొందరు తనకు నెలకు లక్ష రూపాయలు ఇస్తామని వచ్చారని దానిని తిరస్కరించాలని ఆ డబ్బులేవు మంచి పనులకు మీ ప్రాంతంలో వినియోగించాలని పంపించినట్లు తెలిపారు. అధికారం హోదా పదవులు శాశ్వతం కాదని మనం చేసే మంచి పనులు మంచి నిర్ణయాలు మనం ఎల్లకాలం కాపాడతాయని శంకర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో తాను గెలిచాక ఏ ఒక్క కంపెనీ నుండి డబ్బులు ఇస్తామని చెప్పిన ఒప్పుకోలేదని, ఖర్చులకు మరికొందరు ఇస్తామని ఇంటి చుట్టూ తిరిగినా తిరిగి పంపించామని ఇవ్వ అవసరాల కోసం వారు చేసే తప్పుల్లో తనను భాగస్వాములుగా చేసినందుకు వస్తుంటారని అలాంటి వారిని పంపించేస్తానని ఎమ్మెల్యే శంకర్ ఎంతో ధైర్యంగా నిజాయితీగా ప్రకటించారు. తాను ఎమ్మెల్యేగా ఉండి ఏ కంపెనీ వారి వద్ద ముక్కుపిండి వసూలు చేయలేదని, అందరిలా పీడించితిని మనస్తత్వం నాది కాదని దేవుడు కూడా అది మెచ్చడని బ్రతికినన్ని దినాలు తనకు నిజాయితీగా నిబద్ధతగా బతకాలని ఉందని అన్నారు. ఎమ్మెల్యే చెప్పిన మాటలు విన్నాక అక్కడ ఉన్న ప్రజలు ప్రజాప్రతినిధులు జర్నలిస్టులు అవాక్కయ్యారు. ఎమ్మెల్యే ఎంతో ధైర్యంగా కుండబద్దలు కొట్టినట్టు చెప్పే విషయాలు విని పెద్ద ఎత్తున చప్పట్లు కొట్టారు. కొందరు కంపెనీల యజమానులను పీడించి పిప్పి చేసి తిన్నారని తనది ఆ నైజం కాదంటూ ప్రకటించారు. వసూళ్లకు తాను వ్యతిరేకినని స్పష్టం చేశారు. అదేవిధంగా ఈ సమావేశంలో ప్రముఖ వ్యాపారవేత్త నాగిళ్ల గోపాల్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ కే నరేందర్, అభివృద్ధి కమిటీ చైర్మన్ ముత్యాల రాజు, మాజీ జెడ్పిటిసిలు శ్యాంసుందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, విశాలా శ్రావణ్ రెడ్డి, జర్నలిస్టు కేపీ, పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్, మధురాపురం మాజీ ఎంపీటీసీ భార్గవ కుమార్ రెడ్డి, పీనమని శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి విశాల, అగనూర్ విశాల కృష్ణవేణి లతా శ్రీశైలం గౌడ్, అరుంధతి రెడ్డి ఇంకా తదితరులు విరాళాలు ప్రకటించారు. అదేవిధంగా ఏలికట్ట శివారులోని ఆయా పరిశ్రమల యజమానులు స్వచ్ఛందంగా కార్యక్రమానికి విచ్చేసి త్వరలో అమ్మవారి దేవాలయానికి అభివృద్ధి విరాళాలు ఇస్తామని ప్రకటించడం విశేషం. అయితే ఎమ్మెల్యే మాత్రం ఏ కంపెనీ వారు తనకు ఒక్క రూపాయి కూడా ఇవ్వాల్సిన పనిలేదని సభలో చెప్పడం గమనార్హం. ఈ కార్యక్రమంలో అంబా భవాని మాత దేవాలయం చైర్మన్ ముత్యాల రాజు మాజీ జెడ్పిటిసిలు మామిడి శ్యాంసుందర్ రెడ్డి వెంకట్ రామ్ రెడ్డి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి కొందుర్గు పిఎసిఎస్ చైర్మన్ దామోదర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చల్ల శ్రీకాంత్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు అంగనూరు విశాల విశ్వం లత శ్రీ శ్రీశైలం గౌడ్ కృష్ణవేణి నాయకులు నాగిళ్ల గోపాల్ గుప్తా రఘునాయక్ చెంది తిరుపతి రెడ్డి అంజయ్య గౌడ్ శ్రీను నాయక్ ముబారక్ అలీ ఖాన్ ఖదీర్ ఆలయ కమిటీ డైరెక్టర్లు నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

# అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తాం



తుర్కపల్లి ,ఆగస్టు 22 (లోకల్ గైడ్)అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తామని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రంగా కన్వెన్షన్ హాల్లో ఆహార భద్రత నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలో 1647 నూతన రేషన్ కార్డులను అందజేసినట్లు తెలిపారు. అదేవిధంగా 7320 యూనిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులను అందజేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. పేదోడి కడుపునిండాలి, కడుపునిండా అన్నం తినాలని ఉద్దేశంతో ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో పది సంవత్సరాల్లో ఒక్క రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వలేదని అన్నారు . ఆదాయం గల రాష్ట్రాన్ని పాలించి అప్పుల రాష్ట్రంగా రేవంత్ రెడ్డి కి అప్పచెప్పితే ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తో పెద్దపీట వేస్తున్నట్లు తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలో 3700 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు పనులు నడుస్తున్నాయని అన్నారు .ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు నిరంతర ప్రక్రియ అని అన్నారు రానివాళ్లు అధైర్య పడద్దని అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లను అందజేస్తామని, ప్రతి ఒక్క పేదోడికి రేషన్ కార్డును అందజేస్తామని అన్నారు. రేషన్ కార్డు లేని వారు మీ సేవలో దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే రేషన్ కార్డును అందజేస్తామని అన్నారు .ఆలేరు నియోజకవర్గంలో 24 గంటలు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పథకాలను పర్యవేక్షిస్తూ రాష్ట్రంలో నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతానని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో ఆలేరు నియోజకవర్గం రెండవ స్థానంలో ఉందని అన్నారు. గత ప్రభుత్వాలు నీళ్లు, నిధులు, నియామకం అని చెప్పి ఎలాంటి పనులు చేయలేదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో ఆరు సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు. రేషన్ కార్డు బియ్యంకే పరిమితం కాకుండా పది లక్షల ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు, 500 కే సిలిండర్ అనేక సంక్షేమ పథకాలు ముడిపడి ఉన్నాయని అన్నారు. గ్రామాల్లో 90 శాతం మందికి రేషన్ కార్డులు అందజేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ పి. జానయ్య ,తహసిల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో లెంకల గీతారెడ్డి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్ ,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ దేవరుప్పల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్ నాయక్, ఓ బి సి మండల అధ్యక్షుడు రామగొని వెంకటేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు భూక్య రాజారాం నాయక్, బొత్త రాములు, పనగట్ల సుదర్శన్ ,యూత్ మండల అధ్యక్షుడు వల్లపు రమేష్ ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు సోన్నాయిల రఘు ,జిల్లా నాయకులు ఎరుకల వెంకటేష్ గౌడ్, బోరెడ్డి హనుమంత రెడ్డి టౌన్ అధ్యక్షుడు బొరెడ్డి మహిపాల్ రెడ్డి , అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలో ఘనంగా సెలెస్టియా- 2025పేరిట ఫ్రెషర్స్ డే ఉత్సవాలు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): జట్టు స్ఫూర్తి, స్నేహబంధాలు, కొత్త విద్యార్థుల్లో అనుబంధం పెంపొందించడమే లక్ష్యంగా ఈ రెండు రోజుల వేడుకలు ఘనంగా జరిగాయి. సంగీతం, నృత్యం, స్కిట్లు, ఆటలు,



ర్యాంప్ వాక్ లతో వేడుకలు కేరింతలతో మార్మోగాయి. విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, ఉత్సాహ భరితమైన పండుగ వాతావరణాన్ని సృష్టించాయి.మిస్టర్ అండ్ మిసెస్ ఫ్రెషర్ కిరీటధారణతో కార్యక్రమం ముగిసింది. రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ విజేతలకు సత్కారం చేశారు.కొత్త విద్యార్థులు తమను తాము వ్యక్తీకరించుకునే వేదికను అందించిన సీనియర్లకు కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ఫ్రెషర్స్ డే వేడుకలను చిరస్మరణీయంగా ముగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## మన ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకాంత్



మిడ్జిల్ ఆగస్టు 22(లోకల్ గైడ్):వర్షాలు ఎక్కువ రావడంతో గ్రామాల్లో ఇంటి చుట్టుముట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివకాంత్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో డ్రై డే ప్రోగ్రాం, ఫీవర్ సర్వే,నిర్వహించారు . అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు . మండలంలోని అన్ని గ్రామల లో తిరుగుతూ ఇళ్లలోనూ పరిసర ప్రాంతాలలోనూ నీరు నిల్వ ఉన్నట్లయితే తీసివేయాలని , నిలువ ఉన్న నీటిలో హ్యాబిట్ వేయడం జరిగింది. దోమలు ఏ విధంగా వృద్ధి చెందుతున్నాయో గ్రామాలను ప్రజలకు అవగాహన కల్పించారు దోమల వలన వచ్చే వ్యాధులు మలేరియా, చికెన్ గున్యా, ఫైలేరియా,డెంగ్యూ మొదలగు వ్యాధులు వస్తాయని గ్రామల ప్రజలకు తెలియజేస్తూ దోమల నివారణ కొరకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ పేషెంట్లకు ప్యాకెట్లు అందజేశారు . ఈ కార్యక్రమంలో పల్లె దావకాన డాక్టర్స్ డాక్టర్ శ్రీనివాసులు,డాక్టర్ శశాంక్, డాక్టర్ చెన్నమ్మ, హెల్త్ సూపర్వైజర్స్ ప్రసాద్,సునంద,హెల్త్ స్టెంట్స్ దేవయ్య, జంగయ్య సంపత్ కుమార్, జి ఎన్ ఎంలు లీల, నరేష్, ఫార్మసిస్ట్ శివ కుమార్, ఏఎన్ఎం లు పద్మజ, రాజేశ్వరి, చంద్రకళ, శ్రీదేవి, పారిజాత,జ్యోతి, నీలమ్మ, తిరుపతమ్మ, గీత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## కలెక్టర్ తో యాస్పి రేషన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ సమావేశం

భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో యాస్పి రేషన్ సెంట్రల్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ రమణ యాడ్ల శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఆస్పిరేషనల్ బ్లాక్ అయినటువంటి పలిమెలను హెల్త్ ఇండికేటర్స్ నివేదిక తీసుకొనుటకు 18వ తేదీ నుండి నేటి వరకు స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ రమణ యాడ్ల జిల్లాలో పర్యటన చేశారు. ఇందులో భాగంగా నీలంపల్లి పంకెన పలిమెల మహా ముత్తారం కాళేశ్వరం బ్రాహ్మణపల్లి రేగొండ ఆరోగ్య కేంద్రాలను గత నాలుగు రోజుల నుండి సందర్శించడం జరిగిందని డెవలప్మెంట్ పెర్ఫార్మెన్స్ నివేదికను శుక్రవారం కలెక్టర్ కు సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సానుకూలంగా స్పందించి తగు చర్యలు తీసుకొనుటకు అంగీకరించడమైనది.అని ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్ అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, డి ఎమ్ ఎహెచ్ ఓ మధుసూదన్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డిపిఓ శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ఏటీసీ కోసం దరఖాస్తుల ఆహ్వానం.

### - యువత ఉచిత శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలి.

### - ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.



లోకల్ గైడ్/ తాండూర్: అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి స్పష్టం చేశారు.శుక్రవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతలో శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరిచి, ఉపాధి అవకాశాలను పెంపొందించడం కోసం ఐటిఐ, అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ లో ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.అడ్వాన్సులు టెక్నాలజీ కోర్సులు.ఇండస్ట్రియల్ రోబోటిక్స్, డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్, ఆటోమేషన్, ఇంజనీరింగ్ డిజైన్ టెక్నీషియన్, వర్చువల్ ఎనలాసిస్ డిజైనర్, సిఎంసి మెసినింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ తదితర కోర్సులకు సంబంధించి.... ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆన్లైన్ దరఖాస్తు కోసం కావలసిన పత్రాలు.ఎస్ఎస్సి మెమో, కుల ధ్రువీకరణ పత్రం, బోనఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, టిసి, ఒక పాస్పోర్టు సైజ్ ఫోటో.ఇందుకు కావాల్సిన విద్యా హర్హతలు 10వ తరగతి పాస్ అయి ఉండాలి.

## మిల్లర్లు సి ఎమ్ ఆర్ డెలివరీ పూర్తి చేసి ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్




**లోకల్ గైడ్ :** జిల్లాలోని మిల్లర్లు సి ఎమ్ ఆర్. డెలివరిని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మిల్లర్లకు సూచించారు . అలాగే బ్యాంక్ గ్యారెంటీలు సమర్పించాలని ఆదేశించారు. ఐ డి ఒ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాలులో రైస్ మిల్లర్ల, పౌరసరఫరాల అదికారులతో సి ఎమ్ ఆర్ డెలివరి గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిల్లర్లు సి ఎమ్ ఆర్ డెలివరీ త్వరితగతిన పూర్తి చేయాలని, ప్రభుత్వం ఖరీఫ్ 2024-25 నకు సంబధించి 12 సెప్టెంబర్ 2025 వ తేదీ వరకు గడువు ఇచ్చిందని పెండింగ్ సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి రోజు క్రమం తప్పకుండా మిల్లింగ్ జరగాలని, నిర్ణీత సమయానికి సి ఎమ్ ఆర్ డెలివరి పూర్తి చేయాలని రైస్ మిల్లర్లను ఆదేశించారు. సి ఎమ్ ఆర్. డెలివరి చేయని మిల్లులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని 100 శాతం సి ఎమ్ ఆర్. డెలివరి చేయాలని మిల్లులకు అలాగే 100% సి.ఎం.ఆర్. పూర్తి చేసేల అధికారులు ప్రణాళిక తయారు చేయాలనీ గడువులోగా సి.ఎం.ఆర్. అందించాలని మరియు బ్యాంక్ గ్యారెంటిలు వారం లోగ జిల్లా కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, డి సి ఎస్.ఓ మల్లిఖార్జున బాబు, జిల్లా పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, లీడ్ బ్యాంక్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా రైస్ మిల్లర్ కార్యవర్గం, జిల్లాలోని బాయిల్డ్ రా రైస్ మిల్లుల యజమానులు పాల్గొన్నారు.



## జానపద దినోత్సవ వేడుకలు...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమాండ్ల మధుకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుక్రవారం సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ రాష్ట్రంలో జానపద కళాకారులకు కొదవలేదని రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వం తరపున పేద కళాకారులకు వారి పొట్ట నిండే విధంగా జీవనోపాధిని సంఘం కల్పిస్తుందని తెలిపారు.అదేవిదంగా బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు జంజర్ల దినేష్ కుమార్ మాట్లాడుతు మరుగున పడుతున్న జానపద కళలను ప్రోత్సహించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఉందని,కళాకారులకు జీవనోపాధిని కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ సీనియర్ కళాకారులు బొంకురి రామచందర్,తోటపల్లి రాజేష్,మిట్టపల్లి మల్లేష్,శనిగారపు రాజేందర్,ఇనుముల రాయమల్లు,పోతర్ల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి వేడుకలు నిర్వహించుకోవాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో రాబోయే గణేష్ నవరాత్రి వేడుకలు,దసరా పండుగలు ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.జిల్లాలో లక్కీ డ్రా,లాటరీలు,బహుమతి పథకాల వంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహించే వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని ఆదేశించారు.లాటరీ విధానం,లక్కీ డ్రా వంటి కార్యకలాపాలు పూర్తిగా చట్ట విరుద్ధమని,వీటి ద్వారా అమాయక ప్రజలను మోసం చేసి డబ్బులు వసూలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అక్రమ లాటరీలు లేదా లక్కీ డ్రాలను నిర్వహించే నిర్వాహకులపై సంబంధిత చట్టాల ప్రకారం కేసులు నమోదు చేసి,శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్రంలో లాటరీలు,లక్కీ డ్రా విధానంపై నిషేధం ఉందని,నిబంధనలను ఉల్లంఘించిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని,అవసరమైతే పీడి యాక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.జిల్లాలో ఎక్కడైనా లాటరీలు,లక్కీ డ్రాలు నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్,జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712670551 కు తెలియజేయాలని కోరారు.జిల్లా ప్రజల రక్షణ,శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు విభాగం ఎల్లప్పుడు కట్టుబడి ఉంటుందని,ప్రజలు కూడా సహకరించాలని ఎస్పీ తెలిపారు.

## భక్తి శ్రద్ధలతో గిలాఫ్ సమర్పణ



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హమకొండ లోని కాజిపేట దర్గా ఉత్సవాల నేపథ్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ తరపున బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి కాజిపేట్ దర్గాకు గిలాఫ్ ను శుక్రవారం రోజున సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం దర్గా కు వెళ్లి గిలాఫ్ సమర్పించి, ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ...అల్లా దయ అందరిపై ఉండాలని కోరారు.ప్రతీ ఏడాది లాగే ఈ ఏడాది దర్గాకు గిలాఫ్ పార్టీ తరపున, కేసీఆర్, కేటీఆర్ తరపున సమర్పిస్తున్నామని తెలిపారు.బీఆర్ ఎస్ హయాంలో అన్ని మతాలకు సమ ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందని అన్నారు,అల్లా ప్రార్థనతో అందరికి మంచి జరగాలని ప్రార్థిస్తున్నామని తెలిపారు,కాజిపేట దర్గా ఎంతో విశిష్టమైనదని , ప్రజలు కోరి మొక్కుతే కష్టాలు తీరుతాయనే విశ్వాసం ఉందని అన్నారు,ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, షఫీ హమ్మద్ పాషా, మైనుద్దీన్, మధు, పార్టీ శ్రేణులు అభిమానులు పాల్గొన్నారు



## వేటకు వెళ్లిన వ్యక్తి మృతి

లోకల్ గైడ్/ మహబూబ్ నగర్ జిల్లా ఆగస్టు 22(జడ్చర్ల )నవాబుపేట్ మండలం పరిధిలో కాకర్జాల్ లో చేపల వేటకు వెళ్లి వ్యక్తి మృతిచెందిన నవాబుపేట్ ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని కాకర్జాల్ గ్రామానికి చెందిన గుర్రంపల్లి చెన్నయ్య(37) గ్రామానికి చెందిన పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఈనెల 21వ,తేదీన చనిపోయినట్లు భార్య స్వప్న శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

## కె.పి మ్యూజిక్ చానెల్ లోగోను ఆవిష్కరించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**ఇదిగో తెల్ల చీర పాటలు విడుదల చేసిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి.. హాజరైన షాద్ నగర్ ప్రముఖులు.. జర్నలిస్టులు.. మొబైల్ అడ్డాలో ఛానల్, పాట ఆవిష్కరణ కార్యక్రమం కార్యక్రమానికి హాజరైన మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు వెంకటరామిరెడ్డి, తాండ్ర విశాల.. విశిష్ట అతిథులుగా కృష్ణ అభిమానులు కస్తూరి రంగనాథ్, తాండ్ర శ్రవణ్ రెడ్డి..**




( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఇదిగో తెల్ల చీర.. ఇదిగో మల్లెపూలు.. అంటూ 80వ దశకంలో సూపర్ స్టార్ కృష్ణ, అందాలనేటి జయప్రద చేసిన సందడిని.. వేసిన చిందులను ఎవరు మర్చిపోరు.. అద్భుతమైన ఆ పాటను మరోసారి గుర్తుకు చేస్తూ జర్నలిస్ట్ కేపీ, కళాకారిణి ప్రశాంతితో కలిసి చిందులు వేశారు. అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీఖాన్ బాబర్, శివశంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసిలు వెంకటరామిరెడ్డి, తాండ్ర విశాల, విశిష్ట అతిథులుగా కృష్ణ అభిమానులు కస్తూరి రంగనాథ్, తాండ్ర శ్రవణ్ రెడ్డి, చెంది తిరుపతిరెడ్డి, బాలరాజ్ గౌడ్, ఎంపిటిసి భార్గవ్ కుమార్ రెడ్డి, గిరిజన నేత రఘునాయక్, మహమ్మద్ ఇబ్రహీం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కేపీ మ్యూజిక్ ఛానల్ ను ప్రారంభించగా, మాజీ ఎమ్మెల్యే ప్రతాపరెడ్డి ఇదిగో తెల్ల చీర పాటను ఆవిష్కరించారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల, శ్రవణ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, బాలరాజు గౌడ్, చెంది తిరుపతిరెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఎల్ మోహన్ రెడ్డి, సంజీవ్ కుమార్, ఎల్. రమేష్ కుమార్, రాఘవేంద్ర గౌడ్, నరసింహారెడ్డి, సాయి, రాకేష్ తదితర జర్నలిస్టులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 50మాడిఫైడ్ సైలెన్సర్ల ధ్వంసం. శబ్ద కాలుష్యానికి పాల్పడితే చర్యలు తప్పవు...

### ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)సైలెన్సర్లు మార్పిడి చేసి ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ ఎఎస్పి చిత్తరంజన్ అన్నారు.అధిక శబ్దం కలిగించే 50ద్విచక్ర వాహనాల మాడిఫైడ్ సైలెన్సర్ లను శుక్రవారం ధ్వంసం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలు పాటించి జిల్లా పోలీసులకు సహకరించాలని,శబ్ద కాలుష్యాన్ని నిరోధించేందుకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా అధిక శబ్దం కలిగించే మాడిఫైడ్ సైలెన్సర్లను వినియోగిస్తున్న ద్విచక్ర వాహనాలపై జిల్లా పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటున్నారని,గత కొన్ని రోజులుగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తు ద్విచక వాహనదారులు అధిక శబ్దం కలిగించే సైలెన్సర్ మాడిఫై చేసి అధిక శబ్దాలతో శబ్ద పొల్యూషన్ చేస్తు,సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురిచేస్తున్న 50వాహనాల సైలెన్సర్లను వాంకిడి టోల్ ప్లాజా వద్ద జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు రోడ్డు రోలర్ తో ధ్వంసం చేసినట్లు తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పు చేయడం చట్టరిత్యా నేరమని,శబ్ద కాలుష్య నియంత్రణతో పాటు ప్రజాఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకోని అధికంగా శబ్దం చేసే ద్విచక్రవాహనలపై ప్రత్యేక దృష్టి సారించి ఆసిఫాబాద్ డివిజన్ వ్యాప్తంగా తనిఖీలు చేపట్టాం అని తెలిపారు.మాడిఫైడ్ సైలెన్సర్లను వాడితే ఆ వాహనాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి,వాహనాన్ని సీజ్ చేస్తామని,డ్రైవింగ్ లైసెన్సు కూడా రద్దు చేయొచ్చని,ప్రజల ఆరోగ్యం,శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ స్పెషల్ డ్రైవ్ లను కొనసాగిస్తూనే ఉంటుందని తెలిపారు.రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని,అధిక శబ్దాలు గల డీజేలకు అనుమతి లేదని,రాత్రి10గంటల తర్వాత ధ్వని కాలుష్యం ఏర్పరిచే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ టౌన్ వాంకిడి, జైనూర్,రెబ్బెన సిఐలు బాలాజి వర ప్రసాద్,సత్యనారాయణ,రమేష్,సంజయ్,కెరమేరి,రెబ్బెన,ఆసిఫాబాద్ ఎస్ఐలు మధుకర్,చంద్రశేఖర్,ఉదయ్ కిరణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

### మహిళా పోలీస్ సిఫారసుల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది

### రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

లోకల్ గైడ్, గండిపేట్ : మహిళా పోలీస్ సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది, మూడు రోజుల సదస్సు ద్వారా మహిళా సిబ్బంది సంక్షేమానికి చేసే సిఫారసులను అమలు






చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు భరోసా ఇచ్చారు. శుక్రవారం తెలంగాణ పోలీస్ అకాడమీ మహిళా పోలీసుల మూడు రోజుల సదస్సు ముగింపు సందర్భంగా పోలీస్ అకాడమీలో ఏర్పాటుచేసిన వీడ్కోలు సమావేశంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ...నియామక సమయంలో లేని లింగ వివక్ష విధుల్లో చూపడం సరైనది కాదని, మహిళ పోలీసులో మహిళా అనే పదాన్ని తొలగించాలన్న సిఫారసు మంచి ఆలోచనని , రాష్ట్ర ప్రభుత్వం పక్షాన ఈ సిఫారసు తో తాను ఏకీభవిస్తున్నానని డిప్యూటీ సీఎం తెలిపారు. నియామక సమయంలో లింగ వివక్ష లేకుండా ఎంపిక చేస్తున్న నేపథ్యంలో విధుల్లో కూడా సమానంగా చూడాలన్న ప్రతిపాదన సరైందేనని డిప్యూటీ సీఎం అభిప్రాయపడ్డారు. మహిళా సిబ్బంది వ్యక్తిగత అవసరాలు, యూనిఫామ్ అవసరాలు అన్ని అమలు చేయదగినవే అవేమి గొంతెమ్మ కోరికలు కాదని అన్నారు. మహిళా పోలీస్ సిబ్బంది సమస్యలపై త్వరితగతిన కమిటీ వేసి సైంటిఫిక్ గా రాష్ట్ర ప్రభుత్వానికి అందిస్తే అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను తీర్చడమే మా ప్రభుత్వ లక్ష్యం, ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే సిబ్బంది అవసరాల గురించి ఆలోచన చేయాల్సిన అవసరం ప్రభుత్వాలకు ఉంటుందని తెలిపారు. రాష్ట్ర సిబ్బంది అవసరాలు తీర్చి ప్రజల జీవనస్థితిగతులను ఏరకంగా మార్చగలం అన్న భావనతో మానవీయ కోణంలో పరిపాలించే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ తెలంగాణ రాష్ట్రంలో ఉందన్నారు. ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందాలి అంటే, పెట్టుబడులు రావాలి అంటే శాంతి భద్రతలు బాగుండాలి, అప్పుడే పెట్టుబడులు వస్తాయని తెలిపారు. అంకిత భావంతో పనిచేసే పోలీసు సిబ్బంది ఉన్నప్పుడే అది సాకారం అవుతుంది అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్రంలో అనేక కార్యక్రమాలు, ఉత్సవాలు జరిగాయి పోలీసులు జీవితాలను పనంగా పెట్టి చిన్న దుర్ఘటన జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్ గా ఉందన్నారు. పోలీసు సిబ్బంది శ్రమ రాష్ట్ర అభివృద్ధికి మూలం అన్నారు. పోలీసు సిబ్బంది వ్యక్తిగత సమస్యలతో పాటు శాఖపరమైన అవసరాలు కార్యాలయాల భవనాలు, పోలీస్ స్టేషన్ లు, సిబ్బంది క్వార్టర్స్ వంటి సమస్యలకు సంబంధించి ప్రతిపాదనలు తీసుకురావాలని పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం సూచించారు. రాష్ట్రంలో విద్యా విధానంలో కొత్త ఒరవడిని ప్రజా ప్రభుత్వం సృష్టిస్తుందని తెలిపారు. 25 ఎకరాల విస్తీర్ణంలో, 200 కోట్ల రూపాయల పెట్టుబడితో ఒక్కో స్కూల్ ను ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఒకేసారి 104 పాఠశాలలు నిర్మిస్తున్నాం అన్నారు. పోలీస్ సిబ్బంది పిల్లలు చదువుకునేందుకు ఒక యంగ్ ఇండియా ఇప్పటికే ప్రారంభించామని అది బాగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాం తెలిపారు. సామాజిక ఒత్తిడి, ఉన్నతాధికారుల ఒత్తిడి, రాజకీయ ఒత్తిళ్ళ నేపథ్యంలో పోలీస్ సిబ్బంది వారి పిల్లల చదువులపై దృష్టి పెట్టే పరిస్థితి ఉండదు, ఈ విషయంలో తల్లిదండ్రులుగా వారు ఆందోళనలో ఉంటారని గమనించి మంచి విద్యను అందించాలని, పోలీసు పిల్లల భవిష్యత్తు బాధ్యతను తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ రాష్ట్రం మనది దీన్ని రక్షించుకునే వాతావరణం ఏర్పాటు చేసేందుకు భవిష్యత్తులోనూ మరిన్ని వర్క్ షాప్ లు నిర్వహించాలని డిప్యూటీ సీఎం పోలీసు ఉన్నతాధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రావిగుప్త,చీఫ్ కన్సర్వేటర్ సువర్ణ, డిజిపి లు జితేందర్, అకాడమీ డైరెక్టర్ అభిలాష బిస్త్ ,శికాగోయల్, సౌమ్యా మిశ్రా, అడిషనల్ డీజీలు స్వాతి లక్రా,బాలనాగదేవి,తదితరులు పాల్గొన్నారు.



# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థ మురుకు నీటి సమస్య చెత్త వెదారం పరిశుభ్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న తరుణంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్రావు తెలంగాణ సెక్రటేరియట్ భవన్ ముట్టడికి పిలుపునివ్వగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని బిజెపి నాయకులను మహదేవపూర్ పోలీసులు తెల్లవారు జామున 5 గంటలకు ముందస్తు అక్రమ అరెస్టు చేయడం చేసారు ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రాంరెడ్డి మనోజ్ మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ఒక నియంత పాలన చేస్తుందని నిజంగా మీరు అభివృద్ధి చేసి ఉంటే ఈ అక్రమ అరెస్టులతో పనేందని ఆయన ప్రశ్నించారు ఈ రోజుల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మరియు మంత్రులు ఏ ఊరికి వెళ్ళినా జనం తిరగబడుతున్నారని 6 గ్యారంటీలు ఏమయ్యాయని అని నిలదీస్తున్నారని ఈ ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆయన అన్నారు ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తికావస్తున్న స్థానిక ఎన్నికలు నిర్వహించలేదని ప్రభుత్వం ఎంత చిత్తశుద్ధితో పని చేస్తుందో జనానికి అర్థం అవుతుందన్నారు కేవలం స్థానిక ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే ఈ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని స్థానిక ఎన్నికలు ఎప్పుడు పెట్టిన ప్రజలు ఈ ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెబుతారని ఆయన చెప్పుకొచ్చారు. అరెస్టు చేయబడిన వారిలోమహదేవపూర్ మండల అధ్యక్షుడు రాంరెడ్డి మనోజ్ మండల ప్రధాన కార్యదర్శులు బల్ల శ్రావణ్ కుమార్ లింగంపల్లి వంశీ ఉపాధ్యక్షులు సూరం మహేష్ రెడ్డి కోశాధికారి ఉదరి పూర్ణచందర్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు లింగంపల్లి జోగేశ్వర్ మండల నాయకులు కన్నెబోయిన జలయ్య పాల్గొన్నారు.

# పల్లెలు మురిసేలా పనుల జాతర కార్యక్రమం ఎమ్మెల్యే సత్యనారాయణరావు

## ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ మరియు నూతన గ్రామపంచాయతీ శంకుస్థాపన



భూపాలపల్లి (లోకల్ గైడ్ ప్రతినిధి)గ్రామాలు అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025ను చేపట్టినట్లుభూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు తెలిపారు పల్లెలు మురిసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పనుల జాతర 2025 కార్యక్రమాన్ని చేపట్టినట్లు భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు శుక్రవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి చిట్యాల మండలంలో 40 లక్షలతో మానసంగా నిర్మించనున్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ నిర్మాణ పనులకు 3 లక్షలతో నిర్మించనున్న కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన టేకుమట్ల మండలం మందరావుపల్లిలో 20 లక్షల ఉపాధిహామీ పథకం నిధులతోనిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఉపాధిహామీ పథకం స్వచ్ఛ భారత్ మిషన్ పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల ద్వారా చేపట్టబోయే కొత్త పనులను ఏకకాలంలో ప్రారంభించటానికి పనుల జాతర-2025 కార్యక్రమానికి శుక్రవారం శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గతంలో పూర్తయిన పనులను ప్రారంభిస్తున్నామని తెలిపారు. కొత్త పనులకు భూమిపూజతో చేపట్టిన అన్ని పనులు రానున్న సంవత్సరం మార్చి చివరి నాటికి పూర్తిచేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు అవసరమైన గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాలు అంగన్వాడీ కేంద్రాలు ప్లాస్టిక్ మేనేజ్మెంట్ యూనిట్లు సెగ్రిగేషన్ షెడ్లు కమ్యూనిటీ శాని టరీ కాంప్లెక్స్ లు గ్రామీణ రహదారుల నిర్మాణానికి ప్రజాప్రతినిధులు శంకుస్థాపనలు చేసినట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే పూర్తయిన పంచాయతీ భవనాలు అంగన్వాడీ కేంద్రాలు ఇతర అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు స్పష్టం చేశారు. ఇందిరా మహిళాశక్తి ఉపాధి భరోసా కింద చేపట్టే జీవనోపాధి కార్యక్రమాలు, మహిళా సంఘాలకు కోళ్లు పశువుల గొర్రెల షెడ్లు వ్యవసాయ బావుల నిర్మాణంతో పాటు పండ్ల తోటల పెంపకం ఇంకుడు గుంతలు, మరుగుదొడ్ల వంటి పనుల మంజూరు పత్రాలు అందచేశారు. ఫల వనం వనమహోత్సవం కింద ఈత తాటి పండ్లతోటల పెంపకం చేపట్టే లబ్ధిదారులను గుర్తిస్తామని తెలిపారు. ప్రభుత్వ తాజా నిర్ణయంతో పల్లెల్లో నూతన పనులు ప్రారంభించేందుకు వాటిని పూర్తిచేసేందుకు అధికారులు ప్రణాళికలు తయారు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల్లో వివిధ రకాల అభివృద్ధి పనులకు బాటలు పడనున్నాయని ఉపాధి హామీ కూలీలు స్వయం ఉపాధి పొందేవారికి ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరమైనదని అన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జిల్లాలో 1075 పనులను పనుల జాతర కార్యక్రమం ద్వారా చేపట్టినట్లు తెలిపారు ఇందుకోసం 3.93 కోట్లు అంచనా తయారు చేసినట్లు తెలిపారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ లో 375 పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్థిక సంవత్సరంలో ఎక్కువ ఉపాధి పనిదినాలు చేసిన దివ్యాంగుల కుటుంబాలు పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్న పంచాయతీ సిబ్బందిని, భూగర్భజలాలు, చెట్ల పెంపకంలో భాగస్వాములయిన వారిని సన్మానించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం, స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ పనులు, పల్లె ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డిఓ బాలకృష్ణ, డిపిఓ శ్రీలత పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు ఎంపిడివోలు అనిత, జయశ్రీ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులు చూసి బిఆర్ఎస్ బిజెపి పార్టీలు ఓర్వలేకపోతున్నాయి

## జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి



మిడ్జిల్ ఆగస్టు 22(లోకల్ గైడ్): కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్?ఎస్?, బిజెపి పార్టీలు ఓర్వలేకపోతున్నాయని జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి అన్నారు శుక్రవారం మేడ్చల్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో పనుల జాతర కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయా ఆవరణలో మూత్రశాలల నిర్మాణానికి భూమి పూజ చేశారు అనంతరం ఆమె మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పాలనతో ప్రజలు విసిగిపోయి ఆ పార్టీని ఓడించారని, అలాగే బీజేపీని కూడా ఇంటికి పంపిస్తారని ఆమె అన్నారు నియంత పాలనకు బీజేపీ నిదర్శనం అని ప్రశ్నించే గొంతును అణిచివేస్తూ నియంతృత్వ పాలన కొనసాగించడమే ఆ పార్టీ లక్ష్యమని ఆమె ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులను చూసి బీజేపీ, బీఆర్?ఎస్?లు తట్టుకోలేకపోతున్నాయని విమర్శించారు. గ్రామాల్లోని ప్రజలందరూ అవసరాలకు నిమిత్తం ప్రతినిత్యం మండల పరిషత్ కార్యాలయం తాసిల్దార్ కార్యాలయం వ్యవసాయ ఉపాధి హామీ కార్యాలయం మహిళా సమాఖ్య కార్యాలయాలకు వస్తుంటారని మూత్రశాలలు నిర్మించడం వల్ల ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందని ముఖ్యంగా మహిళలకు ఇబ్బందులు తీరుతాయని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ యూపీ రాజు, ఎంపీడీవో గీతాంజలి,అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్ అగ్రికల్చర్ ఏడి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి సాయన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అల్వాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గౌస్, సాయిలు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లి తిరుపతి,ఎండి జహీర్, ఉస్మాన్, కోట్ల పర్వతాలు, అశోక్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించాలి

### విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు : లోకల్ గైడ్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ మణుగూరులో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాల, తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ బాలుర పాఠశాల, వసతి గృహం శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. కలెక్టర్ తరగతి గదులు, భోజనశాల, వసతి గృహాలు, పాఠశాల పరిసరాలను సమగ్రంగా పరిశీలించి, హాస్టల్ తనిఖీ సమయంలో విద్యార్థులతో ప్రత్యక్షంగా ముచ్చటించి, వసతి సౌకర్యాలు, పరిశుభ్రత, త్రాగునీరు, మంచం, దుప్పట్లు, స్నానాల గదులు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. తరగతి గదులను సందర్శించి, విద్యార్థుల చదువుపై ఆసక్తి, ఉపాధ్యాయుల బోధన నాణ్యత, అభ్యాస స్థాయి పై సమగ్ర సమీక్ష నిర్వహించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని, ఉపాధ్యాయులు పాఠ్యబోధనతో పాటు పోటీ పరీక్షల శిక్షణను కూడా అందించాలని గైడ్ చేశారు. భోజనశాల పరిశీలనలో, ఆహార పదార్థాల నిల్వ, వంటశాల శుభ్రత, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యతను కలెక్టర్ ప్రత్యక్షంగా తనిఖీ చేశారు. తాజా పదార్థాలతోనే వంట చేయాలని, ఆహారం పోషక ఆహారంతో రుచికరంగానూ ఉండేలా జాగ్రత్త పడాలని సిబ్బందికి ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం నాణ్యమైన విద్యను అందించడంలో ఎలాంటి రాజీ పడకూడదని, వసతి, భోజనం, శుభ్రత, భద్రతపై అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థులు పుస్తకాలతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలలో కూడా ప్రతిభ కనబరచేలా అవకాశాలు కల్పించాలన్నారు. పాఠశాలలు నెలకొన్న సమస్యలపై నివేదికలు అందించాలని, తక్షణమే పరిష్కారం చూద్దామని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

# పనుల జాతర కార్యక్రమాన్ని ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### అన్నారం పనుల జాతర కార్యక్రమంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన అంగన్వాడి, మహిళా సంక్షేమ భవనాల నిర్మాణాలకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన



( లోకల్ గైడ్ షాద్ నగర్ )గ్రామాల్లో పనుల జాతర కార్యక్రమాల ద్వారా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రగతి పథంలో పరుగులు పెట్టనున్నాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వం గల సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. జాతీయ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం గ్రామీణ అభివృద్ధి శాఖల ద్వారా ఫరూక్ నగర్ మండల పరిధిలోని అన్నారం గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పనుల జాతర కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. శుక్రవారం ఎంపీడీవో బన్సీలాల్ ఆధ్వర్యంలో చేపట్టిన పనుల జాతర కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామంలో అంగన్వాడి, మహిళా సంక్షేమ భవనాల నిర్మాణాలకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా సామూహిక ఇంకుడు గుంతను ప్రారంభించారు. అనంతరం మల్టీపర్పస్ వర్కర్లను, వందరోజుల ఉపాధి హామీ పనులు పూర్తి చేసుకున్న లబ్ధిదారులను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ప్రజా పాలనలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని, నిధుల ఆటంకాలు ఎన్ని ఎదురైన వాటన్నింటిని అధిగమిస్తూ ప్రజా పాలనను కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గత పాలకులు ఆర్థిక విధ్వంసాన్ని సృష్టించారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మండిపడ్డారు. బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నారని విమర్శించారు. కమిషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యత ప్రమాణాలను పట్టించుకోలేదని, అందువల్లే అనిత కాలంలోనే ప్రాజెక్టు కుంగిందని, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని ఎవరిని కాంగ్రెస్ ప్రభుత్వం విడిచిపెట్టదని, చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

# ఏసీబీ వలలో సబ్ రిజిస్ట్రార్



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): స్థలం రిజిస్ట్రేషన్ కోసం ఓ బాధితుడి వద్ద రూ, 70 వేలు లంచం తీసుకుంటూ వనస్థలిపురం సబ్ రిజిస్టర్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. ఈ సంఘటన శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం వనస్థలిపురంలోని సబ్ రిజిస్టర్ ఆఫీసులో వెలుగు చూసింది. వనస్థలిపురం సబ్ రిజిస్టర్ రాజేష్ పై ఇప్పటికే అవినీతి ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తుర్కయంజాల్ లోని 200 గజాల ప్లాట్ ను రిజిస్ట్రేషన్ చేయడానికి సబ్ రిజిస్టర్ రాజేష్ బాధ్యతుణ్ణి డిమాండ్ చేశాడు . దీంతో బాధితుడు అంత పెద్ద మొత్తంలో డబ్బులు ఇచ్చుకోలేనని, ఎంతో కొంత ఇస్తాను ప్లాట్ రిజిస్ట్రేషన్ చేయమని బ్రతిమిలాడాడు. చివరికి 70000 ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకొన్న బాధితుడు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ నేతృత్వంలో వనస్థలిపురం సబ్ రిజిస్టర్ ఆఫీసు లో బాధితుడి నుంచి సబ్ రిజిస్టర్ రాజేష్ 70 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు. గతంలోనూ కూడా ఇతనిపై అవినీతి ఆరోపణలు ఉన్నందున ఏసీబీ అధికారులు సబ్ రిజిస్టార్ కార్యాలయంలో సోదాలు నిర్వహించారు. వనస్థలిపురం సబ్ రిజిస్ట్రార్ రాజేశ్ ను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు. తుర్కయంజాల్ లోని ఒక 200గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేయడానికి సబ్ రిజిస్ట్రార్ రాజేశ్ రూ, లక్ష డిమాండ్ చేసినట్లు అధికారులు గుర్తించారు. మరింత సమాచారం కోసం అధికారులు సబ్ రిజిస్టర్ రాజేష్ పై విచారణ జరుపుతున్నారు. మీ అవినీతిలో భాగస్వామిగా ఉన్న మరో వ్యక్తిని కూడా అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# దుగ్నేపల్లిలో పనుల జాతర పనులు ప్రారంభం.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కారుకురి రామచందర్ ల ఆదేశాల మేరకుదుగ్నేపల్లి గ్రామ పంచాయితీలో పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు.పంచాయతీరాజ్ గ్రామణాభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో గ్రామాల్లో మట్టిరోడ్లు,ఇంకుడు గుంతలు,పశువులపాకలు,పాఠశాల మరమ్మత్తులు,కోళ్ల షెడ్లు,సిసి రోడ్లు,సిసి డ్రైన్లు,ఫిష్ పాండ్,చెక్ డ్యాం,అవెన్యూ ప్లాంటేషన్,నీటి కట్టలు,కిచెన్ షెడ్ వర్మి కంపోస్టు మామిడి తోటల పెంపకం పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు.ఈ సంధ్బంగా పశువుల పాక ప్రారంభం చేసి ఇంకుడుతకు ముగ్గు వేసారు.ఈ కార్యక్రమంలో దుగ్నేపల్లి మాజీ సర్పంచ్ డోలే సురేష్,మల్టి పర్పస్ వర్కర్ రాజం,ప్రకాష్,నాగ దేవత,పీరయ్య లను సన్మానించారు.

# అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలో అత్యవసరమైన సమస్యలను ముందుగా పరిష్కరించాలి

## సమీక్ష సమావేశంలో అధికారులకు, జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాలు



మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, ప్రతినిధి, ఆగస్ట్ 22, ( లోకల్ గైడ్ ): అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీలలో అత్యవసరమైన సమస్యలను ముందుగా పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్ విసి హాల్ లో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కీసర మండలం దమ్మాయిగూడ లోని అహ్మద్ గూడ 2 బిహెచ్ కె కాలనీ సమస్యల పై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2 బిహెచ్ కె ఇళ్లలో నివసిస్తున్న ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ప్రాధాన్యత క్రమంలో వారి సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. స్థానికులు కోరిన విధంగా అక్కడ ప్రైమరీ స్కూలు ఏర్పాటు చేయాలన్నారు. అందుకు జిల్లాలో జీరో ఎన్ రోల్ మెంట్ పాఠశాలను అక్కడ ఏర్పాటు చేయడానికి అవసరమైన ప్రతిపాదనలను పంపాలని కలెక్టర్, జిల్లా విద్యాశాఖాధికారికి సూచించారు. 2 బిహెచ్ కె సముదాయంలో బస్తీ దవాఖాన ఏర్పాటుకు అవసరమైన గదులు అందుబాటులో ఉన్నాయని, తక్కువ ఒపి ఎన్రోల్ మెంట్ ఉన్న బస్తీ దవఖానాలోని సిబ్బందిని ప్రత్యామ్నాయంగా ఇక్కడ ఏర్పాటు చేయాలన్నారు. అందుకు అవసరమైన పరిపాలన మంజూరుకై నివేదికలు పంపాలని



డిఎంహెచ్ ఓ కు సూచించారు. అంగన్ వాడీ సెంటర్ కావాలని స్థానికులు తనను కోరారని, అందుకు శిథిలావస్థలో ఉన్న తక్కువ మంది చిన్నారులు ఉన్న సెంటర్ ను ఇక్కడికి మార్పించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారికి సూచించారు. సుమారు 41 బ్లాకులున్న 2 బిహెచ్ కె కాలనీలో, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఏర్పాటు చేసి ఎలక్షన్ నిర్వహించి అధ్యక్షులను, సభ్యులను ఎన్నుకొని వారి ద్వారా చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు తీర్చుకునే విధంగా, సామాజిక బాధ్యతగా వ్యవహారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతే కాకుండా అసోసియేషన్ కు ఒక బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయించాలని జిల్లా కోఆపరేటివ్ అధికారి కలెక్టర్ ఆదేశించారు. 2 బిహెచ్ కె కాలనీకి సమీపంలో ఒక రేషన్ షాపును ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా సివిల్ సప్లై అధికారిని ఆదేశించారు. జిహెచ్ఎంసి హౌజింగ్ ఈఈ తో కలెక్టర్ మాట్లాడుతూ.. 2 బిహెచ్ కె కాలనీని క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించారు. డ్రైనేజీ, వర్షం నీరు నిలవకుండా పైప్ లైన్ ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని బ్లాకులకు రూఫ్ డ్యామేజీని చిప్పింగ్ చేయించాలని, ట్యాంక్ వాటర్ లీకేజీ, ప్రహరీ నిర్మాణం, ఆట స్థలం వద్ద ఉన్న సంపుకు ఫెన్సింగ్, పిల్లలకు ఆట వస్తువుల ఏర్పాటు, లిఫ్ట్ సమస్యలను పరిష్కరించాలన్నారు.అందుకు అవసరమైన ప్రతిపాదనలను తనకు పంపాలని కలెక్టర్ కోరారు. ఎలక్ట్రిసిటి పోల్స్, ట్రాన్స్ ఫార్మర్లు ఇళ్లకు దగ్గరగా ఉన్నాయని, వాటి వల్ల ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నందున పోల్స్, ట్రాన్స్ ఫార్మర్లకు కేసింగ్ (లేదా) ఫెనిసింగ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్, విద్యుత్తు శాఖ అధికారులకు సూచించారు. 2 బిహెచ్ కె కాలనీ వాసులకు గృహజ్యోతి పథకం అమలు కావడం లేదని అందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇక్కడ రోడ్డు మలుపు దగ్గర ఫ్లాష్ లైట్లు, అవసరమైన మేరకు స్పీడ్ బ్రెకర్లు, అదే విధంగా భద్రత మేరకు సిసి టివిల ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు, కలెక్టర్ సూచించారు. పారిశు ద్య కార్మికులు రోజు వచ్చి చెత్త సేకరించేలా, స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్, సంబంధిత మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. 2 బిహెచ్ కె కాలనీ వాసులకు ఏదైనా ఉపాధికై చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేందుకు బ్యాంకు ద్వారా లోన్ ఇచ్చేలా ఒక మేళా ఏర్పాటు చేసి, వారి నుండి దరఖాస్తులు తీసుకోవాలని ఎల్డిఎంను కోరారు. ఈ సమస్యలను తీర్చేందుకు సంబంధిత శాఖల అధికారులు జాప్యం చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను, జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా,డిఈఓ విజయ కుమారి, డిఎంహెచ్ఓ ఉమాగౌరి, డిఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, డిడబ్ల్యుఓ శారద, జిల్లా హౌజింగ్ అధికారి రమణ మూర్తి, జిహెచ్ఎంసి ఈఈ, ఆర్ అండ్ బి అధికారి, దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ వెంకట్ రెడ్డి, డిసిఓ తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499